ఆంధ్రసచిత్రవార
పత్రిక

కొత్త సీరియల్ ప్రారంభం



27-4-62

25 నయాపైసె



'మంచిమనసులు'లో జానకి

ఆంధ్రసచిత్ర వారపత్రికలో ప్రకటనలు
మీ వ్యాపారాభివృద్ధికి తోడ్పడుతాయి

ఉత్తరాలు

క థ లు

"రాగమాలిక" ఒక కళా హృదయస్పందన. అకలంకమైన కళా తపస్వి, అమూల్య కానుక అధునా తనమనుకొనే వికృత ప్రతిబింబాలకొక అమూల్య మైన వెలుగు

టి. నారాయణస్వామి (హిందూపురం)

* * *

"తెల్లవారింది" అనే కథలో రామచంద్ర మూర్తిగారు "మీ అతిథేయుడు అవురుమంటు న్నాడు" (33) పేజీ అని వ్రాశారు అతిథి అనే అర్థంలో అతిథేయుడు అని వాడారనుకుంటాను కాని, ఆ పదానికి ఆతిథ్యం ఇచ్చేవాడు అని అర్థం "ప్రత్యుజ్జగామ తిథి మాతిథేయః" అని కాళిదాస ప్రయోగం

వి. విజయలక్ష్మి (విజయవాడ)

* * *

కత్తిపీట దెబ్బని, కత్తిపోటు దెబ్బగా భావించి, చిదంబరం చేసిన గల్లంతు అద్భుతంగాఉంది చిదం బరం చేష్టలకు తగ్గట్టు, బొమ్మ కూడ చక్కగా చిత్రీకరించబడింది

"భమిడి కృష్ణారావు" (ముంగండ)

* * *

చిదంబర రహస్యం కథ చాల బాగుంది రచ యితకు నా అభినందనములు

గొడవర్తి సంజీవరావు (సర్పాపురం)

* * *

పింగళి రామచంద్రమూర్తిగారి రచన 'తెల్ల వారింది' బాగుంది ఊటబావుల నీటిని వదిలి, ఎండమావుల నన్వేషించి, విఫలమైన జీవి సుందరం పాత్రను చాలా చక్కగా చిత్రించారు రచయితకు నా అభివందనలు

కె. నరసింహాలు (మంచాళ)

* * *

స రా గ మా ల

వి. ఎ. కె. రంగారావుగారు వ్రాస్తున్న సరాగ మాల చాలా బాగుంది రికార్డింగు విధానంపైన కూడా అందరికి తెలిసేలాగా వ్రాస్తే ఇంకా బాగుం టుందేమో?

\- వి. కాశయ్య (తెనాలి)

* * *

వి. ఎ. కె. రంగారావుగారి "సరాగమాల" చాల బాగుంది ఈ క్రొత్త శీర్షిక ఎంతో బాగుంది సంగీతప్రియులకు ఈశీర్షిక బాగా నచ్చుతుందనడంలో సందేహంలేదు

వి. లక్ష్మి (శ్రీకాకుళం)

* * *

హ మే షా త మా షా

గతవారం హమేషా తమాషా శీర్షికలో వ్రాసిన 'చిరఖుష్తుదారు' చాలా బాగుంది

నాగలింగం (దర్శి)

క్రొ త్త ప ద్ధ తి

ఈవారం పత్రిక కవరు పేజీలోపలివైపు సినిమా బొమ్మలు ప్రచురించేపద్ధతి చూచాను చాలా కొత్తగా, బాగా వుంది ఈవిధానాన్నే ఇంకా అనుస రిస్తారనుకుంటున్నాను

నాగేంద్ర (నున్నూరుపాడు)

* * *

వ్యా స ం

6—4—62 వ తేదీ వారపత్రికకు డా అర్ పి ముజుందార్‌గారి "జీవితం నేర్పిన పాఠాలు" అనే వ్యాసం వన్నె తెచ్చింది ఈ వ్యాసం హృదయానికి హత్తుకునేట్లుగావుంది ఇలాంటి రచనలు చదవడం అందరికీ చాల ఉపయోగిస్తుంది ఇటువంటి ప్రసి ద్ధ చరిత్రకారుని వ్యాసం తెనిగించి, పత్రిక పాఠకు లకు ప్రయోజనం కలుగచేసిన సంపాదకులకు హృదయపూర్వక అభివందనాలు

మానవునికి జీవితనడవడికలో ఉపయోగపడే యిటువంటి వ్యాసాలు ముందు ముందు యింకా అందిస్తారని ఆశిస్తున్నాను

కాజ సత్యనారాయణమూర్తి (కాకినాడ)

* * *

చ దు వు ల్రా వు

ఇదేమిటండోయ్ చదువులరావుగారికోసమని ఆది వారం పరీక్ష పెట్టారా ఏమిటి?

సరళ, హేమలత (రాజమండ్రి)

* * *

క థ కా ని క థ లు

గుంటూర్లో దినపత్రిక, ఇడ్లీ ఖరీదు ఒకటే! 0 07 నయాపైసలు మరి బెన్నాలో ఇడ్లీ ఖరీదు ఎంతో?

సి కల్పనకుమారి (విజయపురి నార్తు)

* * *

స మా ధా నా లు

పాఠకులు అప్పుడప్పుడు వెలిబుచ్చే సందేహా లకు మీరు ముక్తసరిగా రెండు అక్షరములతో సమా ధానం తేల్చిపారేస్తున్నారు కొద్దిగా రెండు వాక్య అయినా విడమర్చిచెప్పమని నా మనవి ఇందువల్ల మీకేమైనా నష్టమా?

బాబు (ఖర్గపూర్)

లేదు

* * *

ఊకొమెన్ కార్టూన్

కార్టూనిస్టు ఊకొమెన్‌గారి ఆంధ్రప్రదేశ్ మంత్రిమండలియొక్క కార్టూన్ చిత్రము చాలా బాగున్నది

ఎ వెంకట నరసప్ప (ప్రొద్దుటూరు)

చి త్ర స మీ క్ష

అంతా బాగానే ఉంది గాని చిత్రసమీక్షలు మాత్రం అంత బాగాలేవు ఆ రాసే ఆయన అందర్నీ తిట్టడమే పనిగా పెట్టుకున్నాడా ఏం ?

గోవిందన్ నాయర్ (గుంటూరు)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు

విషయానుక్రమణిక

శుక్రవారం : 27-4-62

శుభ॥ సం॥ చైత్రమా॥ ఐ॥ సప్తమి

సంపుటము : 54 సంచిక : 34

స్థాపితము:
1908

*

ముఖ్య సంపాదకుడు:
శివలెంక శంభుప్రసాద్

*

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

విడిప్రతి : 25 న. పై
సంవత్సర చందా : 13-0-0 రు.

*

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టివీధి, మద్రాసు-1

★

లోకంపోకడ



"రండి! రండి! మీకోసమే చూస్తున్నాం."



ముఖచిత్రం :
శక్తి స్టి.

'కుంభమేళా'ను తలపింపజేసే మంత్రివర్గం: హేతువాదం మీద స్తోత్రపాఠాల విజయం

శ్రీ కృష్ణ

నూతన మంత్రివర్గం ఇటీవల ప్రమాణస్వీకారం చేసింది. తనకాలం తీరిపోయిందనే భావంలో ఉన్న వ్యాధిగ్రస్తుని మంత్రివర్గం ఇది. 'కుంభమేళా' వంటి ఈ మంత్రివర్గాన్నిగూర్చి మరొకవిధంగా



గనులశాఖ సహాయమంత్రి
శ్రీ కొత్త రఘురామయ్య.

వ్యాఖ్యానించే అవకాశం లేదు. ఒక్కందుకుమాత్రం శ్రీ నెహ్రూ వట్టుదలను ప్రశంసించక తప్పదు అదే శ్రీ జగ్జీవన్‌రామ్ విషయంలో ఆయన ప్రదర్శించిన వైఖరి. ఏమైతేనేమికనుక శ్రీ జగ్జీవన్‌రామ్ ఇంతవరకు షెడ్యూల్డు కులాలవారికి ఏకైక ప్రతినిధిగా చెలామణి అవుతున్నారు. వెనుక ఇలాంటి సందర్భంలో బ్రిటిష్‌వారు ఇంతకంటె ఎక్కువ దూరదృష్టి, రాజనీతిజ్ఞత ప్రదర్శించారు డా. అంబేద్కర్ తమకు పక్కలోబల్లెంగా బలపడుతున్నాడని గ్రహించి వారు శ్రీ జగ్జీవన్‌రామ్‌ను రంగంలోకి తీసుకువచ్చారు. నిజానికి శ్రీ జగ్జీవన్‌రామ్ అంద లేనివారు. డా. అంబేద్కర్‌ను నాశనంచేయగలిగారు.

శ్రీ శ్రీ. గోపాలస్వామి అయ్యంగార్, పండిత గోవింద వల్లభపంత్‌గారల రాజనీతిజ్ఞత, దూరదృష్టి కారణంగా ఇదివరలో పరిపాలనాయంత్రాంగం సువ్యవస్థితమై, కేంద్రమంత్రివర్గం తగు మాత్రమైన సంఖ్యకు పరిమితమై ఉండేది

ఉదాహరణకు, అప్పుడు ఆహారవ్యవసాయశాఖలు తప్ప, రాష్ట్రవిషయాలలో వ్యాపారం సాగించే మిగతా అన్నిశాఖల హోదా తగ్గించి, వాటిని సహాయ మంత్రుల అధీనంలో ఉంచటం జరిగింది. ఆ శాఖ లుంచినవారికి ఇప్పుడు తిలోదకాలు ఇచ్చారు. ఇక్కడ కొంత వివరణ అవసరం

శ్రీ హుమయూన్ కబీర్ రెండు ఘనకార్యాలు చేశారు. శ్రీ శ్రీ. మౌలానా ఆజాద్ జీవిత చరిత్ర వ్రాసి, దానిద్వారా కాంగ్రెసు నాయకత్వాన్ని దుమ్మెత్తిపోశారు సజీవులుగాఉన్న కాంగ్రెసు నాయకులను విమర్శించే ధైర్యం చాలకనే కావచ్చు, ఎల్లాగో తంటాలుపడి ఆ గ్రంథంలో కొంతభాగం రహస్యంగా ఉంచారు భారతీయులకు, సాంస్కృతిక దృష్టి అలవాటుచేసేనిమిత్తం ఆయన ప్రధానంగా కమ్యూనిస్టుదేశాలతో సాంస్కృతిక ఒప్పందాలు కుదుర్చుకున్నారు. ఇది వారి రెండవ ఘనకార్యం. ఆయనకు ఇప్పుడు కాబినెట్ మంత్రి హోదా లభించినదంటే, దేశశ్రేయస్సుమాట దేవుడెరుగు— అది హేతువాదంమీద పొగడ్తకు సమకూరిన విజయమని భావించవచ్చు. ఆయన సమర్థత ఏపాటిదంటే కలకత్తా విశ్వవిద్యాలయంలో ఆచార్యపదవి ఆయనకు గగనకుసుమం అయిపోయింది .

శ్రీ కబీర్ మంత్రి అయ్యారు. శ్రీ శ్రీ మౌలానా ఆజాద్ వారసునకు అవకాశం కల్పించేందుకే ఈ శాఖ ఏర్పడింది. మౌలానా సాహెబ్ హయాంలో ఇది విద్యాశాఖలో భాగంగా ఉండేది. వెనుకటి విద్యాశాఖలోని ఒకభాగానికి మంత్రిగా వ్యవహరించిన పెద్దమనిషి హోదా పెంచినప్పుడు, డా. శ్రీమాలి హోదాను కూడా ప్రధానమంత్రి తప్పనిసరిగా పెంచవలసివచ్చింది. విద్యకు సంబంధించినంతవరకు డా. శ్రీమాలి తన అసమర్థతను సంపూర్ణంగా నిరూపించుకున్నారు. మంత్రిగా ఆయన సృష్టించుకున్న చరిత్ర శ్రీ జగ్జీవన్‌రామ్ చరిత్రకు దీటైనది ఐదేళ్ళలో ఆయన విద్యావిధానాన్ని అల్లకల్లోలంచేసి పారేశారు. ఆయన ఆధ్వర్యంక్రింద ఉన్నశాఖ రాష్ట్ర ప్రభుత్వాలకుకూడా పట్టని విషయాలలో వ్యాపారం సాగించింది. ప్రాథమికవిద్యావ్యవహారాలు చూడవలసిన బాధ్యత పురపాలకసంఘాలదేనని తెలియని దెవరికి!


మంత్రివర్గ నియామకాలన్నిటిలోనూ అత్యంత దకరమైనది సచేతక్ నియామకం. ఈ నియామకంవల్ల 'కాబినెట్ ప్రభుత్వానికీ, పార్లమెంటరీ సిద్ధాంతానికీ, ఆచరణకు తీరని అపచారం జరిగింది దారిద్ర్యనిర్మూలనకు, సామ్యవాద వ్యవస్థ ఏర్పాటుకు సాగిస్తున్న సమరంలో ప్రధానమంత్రికి శ్రీ సత్యనారాయణసిన్హా అండ అవసరమై ఉండవచ్చు. శ్రీ సిన్హా మూర్తీభవించిన సామ్యవాదం

* * *

మంత్రిమండలుల పరిమితిని గురించి హెర్బర్ట్ మారిసన్ "గవర్నమెంట్ అండ్ పార్లమెంట్" అనే పుస్తకంలో కొంత చర్చ చేశాడు. దాని సారాంశం ఇది: మంత్రిమండలిలో ఆయాశాఖలతో సన్నిహితసంబంధం లేక అజమాయిషీ చేసే పెద్దలే కాబినెట్‌లో ఉండాలి. వివిధ శాఖల మంత్రులకు కాబినెట్ హోదా కల్పించినట్లయితే అప్పుడు దేశం అంతకూ సంబంధించిన విధానాలు దెబ్బతిని ఆయా శాఖల యోగక్షేమాలకోసం లుకలుకలు ఎక్కువై పని సవ్యంగా జరగని స్థితి ఏర్పడుతుంది. వివిధ శాఖలకు వేరువేరు మంత్రులను ఏర్పాటుచేసి, ఆయా శాఖలమీద అజమాయిషీ జరిపే కార్యాన్ని కాబినెట్ మంత్రులు విభజించుకొని ప్రధాన మంత్రి అదుపులో పనిచేస్తూ ఉండాలి. ఈ కాబినెట్ పని, వివిధ శాఖల పనులను సంయోజితం చేస్తూ ఆయాశాఖలకు సంఘర్షణలతో నిమిత్తం లేకుండా నిష్పక్షపాతమైన నిర్ణయాలు చేస్తూ ఉండటం, ఇందువల్ల కాబినెట్‌లో దక్షులైన ఉత్తమ వివేకవంతులు మాత్రమే ఉండటం సజావని బ్రిటన్‌లో ప్రచారంలో ఉన్న వాదాన్ని మారిసన్ పైవిధంగా అనువదించాడు

తక్కువమంది ఉండే కాబినెట్‌లు ఏర్పాటు చేయాలనేవాదంలో ఎల్. ఎస్ అమరీ చాలా ఘటికుడు. అంతేకాక కాబినెట్ హోదా మంత్రులకు ఏశాఖలూ ఉండకూడదనే వాదాన్ని ఈయన ఒక కొసదాకా లాగేశాడు. ఇతడి దృష్టిలో కాబినెట్‌లో ఐదారుగురుకంటె ఎక్కువమంది సభ్యులు ఉండటం అనవసరం. విధాన నిర్ణయానికి, పరిపాలనా నిర్వహణకు అనుబంధంగా ఇతడు చెప్పిన కాబినెట్ పనిచేస్తుంటుంది. యుద్ధకాలంలో మంత్రివర్గాలలాగ ఇది పని చేస్తూ, అవసరమైనప్పుడే ఆయా శాఖల మంత్రులను పిలిచి వారితో ప్రత్యక్షంగా వ్యవహారం నడిపిస్తూ ప్రభుత్వ కామాటాన్ని కొనసాగిస్తూ ఉండాలని అమరీ ప్రతిపాదన. కాబినెట్ తన ఈ కార్యక్రమాన్నంతా నిర్వహించడానికి (1) సంయోజన స్థాయీ సంఘం (2) విధాన నిర్ణాయక స్థాయీసంఘం ఉండాలనీ, ఈ స్థాయీ సంఘాలకు అధ్యక్షులుగా కాబినెట్ మంత్రులు ఉండాలనీ, వారిని ప్రధానమంత్రి నియమించాలనీ కూడా ఆయన అభిప్రాయపడ్డారు. అయితే ఇందులో ఒక చిక్కు ఉంది. పరిపాలన నిర్వహించడానికి పట్టే విధానాలను గూర్చి చర్చిస్తే చాలదు. కాబినెట్, అధికారంలో ఉన్న పార్టీకి, పార్లమెంటుకూ, ప్రజలకూ, దేశం మొత్తానికి నాయకత్వం సమకూరుస్తూ ఉండాలి.

62-వ పేజీ చూడండి



మంత్రి పదవికి ఒప్పుకో!
నీ షరతులు అమలు కాక పోతే ఒప్పుకోకు!
ఈయనచూడండి! స్నేహపూర్వక ఒప్పందం మీద సంతకం చెయ్య నంటాడేమిటి?
చైనా నేపాల్ ఒప్పందం
భారత నేపాల్ ఒప్పందం
ఏ దారి శ్రేయస్కరమో వీరికి మరొకరు చెప్పాలా?
దీన్నిలొంగతీయటమే సమస్య
క్రమశిక్షణలేని కాంగ్రెస్ పార్టీ

పడమటికొండల వెనుకకు సూర్యుడు క్రుంగి పోతున్నవేళ శంకరంగారు ఆఫీసుమెట్లు ఒక్కొక్కటి లెక్కపెడుతున్నట్లు దిగుతున్నారు. అతని వయసు నలభై మీద ఐదు, అంటే చటుక్కున నమ్మడం కష్టం ఆ కొద్దిపాటి ముదిమి అతని మొహంమీద అవసరంకంటే యెక్కువ ముడుతలనూ, తలమీద యెక్కువ వెండి వెంట్రుకలనూ పొదిగింది

మెట్లు తాపీగా దిగుతూనే శంకరంగారు ఎడంచెయ్యి జేబులో దోపి, బీడీ తడుముకుని తీశారు. 'వెధవబీడీముక్క' అని ఆయన ఎప్పుడా [illegible] దరప్రపంచంనుంచి కాసేపు తప్పించుకుని దూరంగా పారిపోడాని కది ఆయనకు దగ్గర మార్గం అందుకనే ప్రాణపదిలమైన వస్తువును తీసినట్లు దానిని తీసి, అత్యంత జాగ్రత్తగా పెదవులమధ్య పెట్టుకుని అగ్గిపెట్టెకోసరం నూకాలుకొట్టుకేసి చూశారు. కాని అంతలో "ఇదిగో సార్ !" అని సూర్యం అగ్గిపెట్టె అందించాడు

ఆయన బీడీ ముట్టించుకుని అగ్గిపెట్టె నటూ ఇటూ తిప్పి చూసి, అతని కందిస్తూ "అర్ధణాఅగ్గిపెట్టె కొనక అణాఅగ్గిపెట్టె

—55వ పేజీచూడండి




విడీ విడని చిక్కులు
వీరాజ్

స్వధర్మ స్వారాజ్య సంఘ

శుభకృదుగాది బహుమతి

రూ॥ 5/- లకే 6 రూపాయల విలువగల పుస్తకములు

మీ కుటుంబములో ప్రతిఒక్కరికి ఉత్సాహమును, ఆనందమును కలుగజేయునట్టి, దక్షిణ భాషా పుస్తకసంస్థ అధ్వర్యమున ప్రచురింపబడిన 53 పుస్తకములను స్వధర్మ స్వారాజ్య సంఘ నూతన సంవత్సర శుభాకాంక్షలతో ఉగాది కానుకగా మీ స్నేహితులకు మీరు బహూకరించుటకు, మీ కందజేయుచున్నది. ఇవి మీకు చాలచౌకగా లభించును.

మీరు రూ॥ 6/-లు విలువగల పుస్తకాలకు ఆర్డరివ్వండి రూ॥ 5/-లుమాత్రమే చెల్లించి మీరు వాటిని పొందవచ్చును. ఈవిధముగనే రూ॥ 12/-లు విలువగల పుస్తకములు పది రూపాయలకే పొందవచ్చును. విలువ హెచ్చినకొలది మరింత లాభము.

పన్నెండు రూపాయలకుపైన ఆర్డర్లకు పోస్టేజి ఉచితము!

పన్నెండు రూపాయలకు పైబడిన ఆర్డర్లన్నిటికి పోస్టేజి, బ్యాంకు ఛార్జీలు మేము భరించెదము. దానికి తగ్గిన మాత్రము ఈ ఛార్జీలు మీవే!

ముందు డబ్బు పంపనవసరములేదు

ఈ క్రింద అమర్చబడిన బహుమతి కూపనును పూర్తిచేసి పంపండి. మీకు పుస్తకములు వి. పి. పి. ద్వారా వచ్చును.

బహుమతి కాలపరిమితి

ఈ ఉగాది బహుమతి లాభమును పొందుటకు పాఠకులు 15-5-62 లోపల మాకు కూపనులు చేరునట్లు పోస్టు చేయవలెను.

> 62 రూపాయల విలువగల పుస్తకములకు మీరు ఆర్డరుపంపితే రూ॥ 50లు మాత్రమే చెల్లించి మీరు వాటిని పొందవచ్చును. ఇటులనే 62 రూపాయలకు మించిన విలువగల ఆర్డర్లకు తదనుగుణ్యా బహుమతి పంపబడును.

నవలలు

1. సంసార సాగరము — అనువాదం : శ్రీవాత్సవ ...	రూ. 2-50
2. దేశం ఏమైంది ? — అలన్ పేటన్	,, 4-50
3. ప్రకృతి పిలుపు — జాక్ లండన్	,, 1-75
4. స్వామి — స్నేహితులు — ఆర్. కే. నారాయణ్	,, 2-00
5. చిత్రలేఖ — భగవతీచరణ శర్మ	,, 2-40
6. ఇదా నాగరికత — రాంగేయ రాఘవన్	,, 1-25
7. భగ్నమందిరం — జి. టి. మాడ్‌ఖోల్‌కర్	,, 1-00

చిన్నకథలు

8. ఆర్యకథామాల — అనువాదం : రెంటాల గోపాలకృష్ణ	,, 2-25
9. చైనా—జపాను ప్రసిద్ధకథలు — అనువాదం : విద్వాన్ విశారద ఎస్. సుబ్రహ్మణ్యం	,, 1-50
10. నవకథామంజరి—దక్షిణాభాషాపుస్తక సంస్థ	,, 1-25
11. నవకథావళి — దక్షిణాభాషా పుస్తకసంస్థ	,, 1-40

కవిత్వము

12. ప్రాచీన కావ్యమంజరి — సంకలనం : గంటి జోగి సోమయాజి	,, 1-50
13. నవీన కావ్యమంజరి : సంకలనం : ముద్దుకృష్ణ	,, 1-25

నాటికలు

14. నాలుగు నాటికలు — నలుగురు ప్రముఖాంగ్ల రచయితలు	రూ. 1-25
15. తీరని బాకీ — అనువాదం : పుట్టపర్తి నారాయణాచార్య	,, 2-25
16. చెప్పుడుమాటలు — అనువాదం : టి. రామచంద్ర	,, 1-25
17. నవనాటికలు — అనువాదం : శ్రీవాత్సవ	,, 1-65
18. హాస్యనందిని — "విశ్వకవి" హాస్యనాటికలు	,, 0-95

జీవితచరిత్రలు

19. చైనాలో నా బాల్యము—చియాంగ్ యీ	,, 2-00
20. మహాత్మాగాంధి—విన్సెంట్ షీన్	,, 2-75
21. ఐన్‌స్టయిన్ జీవితచరిత్ర — కేతరీన్ ఓవెన్స్ పియర్	,, 2-00
22. సిద్ధ పురుషులు — అనువాదం : విద్వాన్ విశారద ఎస్. సుబ్రహ్మణ్యం	,, 1-60
23. ప్రసిద్ధ విజ్ఞానులు—సారా కే. బోల్టన్	,, 1-00
24. ఆల్బర్ట్ ష్వయిట్జర్ ఆత్మకథ— అనువాదం : శ్రీనివాస చక్రవర్తి	,, 2-50
25. రవీంద్ర ప్రతిభ—అనువాదం : విద్వాన్ విశారద ఎస్. సుబ్రహ్మణ్యం	,, 1-65

శాస్త్ర విజ్ఞానం

26 తొలిమానవులు — ఇర్వింగ్ &.
హన్నా గోల్డ్‌మన్ ,, 2-00

27. శిశు సంరక్షణ — అనువాదం :
శ్రీమతి ఎ. సి. కృష్ణరావ్ ,, 1-80

28 భారత జనాభా — కుటుంబ నియంత్రణ—
డాక్టర్ ఎస్. చంద్రశేఖర్ ,, 1-50

29. మన శరీరనిర్మాణము — బెర్తా మారిస్
పార్కర్ & ఎలిజబెత్ డౌనింగ్ ,, 0-85

30. ఆరోగ్య రక్ష — ఎల్. కే. గోవిందరాజులు ,, 1-50

31 వైద్యవివేకము — డా॥ సంజీవి ,, 1-25

32. న్యాయశాస్త్ర పరిచయము —
ప్రొఫెసర్ జి. సి వెంకటసుబ్బారావు ,, 2-00

33 మీరు—మీ మోటార్లు — ప్రచురణ :
ఓరియంట్ లాంగ్మన్స్ ,, 3-00

34. మీ సైకిల్ — అనువాదం :
విద్వాన్ విశారద యస్. సుబ్రహ్మణ్యము ,, 0-70

35. మీ రేడియో — వి. వి. లక్ష్మణరావు ,, 1-25

మతము - తత్త్వశాస్త్రము

36. జీవితము—మతము — టాల్‌స్టాయ్ ,, 1-10

37 విశ్వమానవ మతము —
"విశ్వకవి" రవీంద్రనాథ ఠాగూర్ ,, 1-00

38. ధర్మోద్ధరణ—సర్వేపల్లి రాధాకృష్ణన్ ,, 1-45

రాజకీయములు - చరిత్ర

39 చైనా సంక్షిప్త చరిత్ర — సి. గుడ్రిచ్ ,, 1-00

40. దక్షిణ భారత చరిత్ర — అనువాదం :
డి. చిన్నికృష్ణశర్మ ,, 2-50

41. ఆంధ్రదేశ చరిత్ర —
డాక్టర్ మారేమండ రామారావు ,, 1-00

42. తెలుగు వాఙ్మయము — సంకలనం :
మూర్తి వేణుగోపాలస్వామి ,, 3-25

కళలు

43. భారతీయ జానపదనృత్యాలు
కపిలా & సచ్చిదానంద వాత్స్యాయన్ ,, 2-40

44. భరతనాట్యం— అనువాదం : సారజ్ దేవ్ ,, 2-25

శాఖలు

45. నెహ్రూ లేఖలు I —
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ,, 2-50

46. నెహ్రూ లేఖలు II —
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ,, 3-00

47. నెహ్రూ లేఖలు III —
పండిట్ జవాహర్‌లాల్ నెహ్రూ ,, 2-75

ఇతర గ్రంథాలు

48. కడలిమీద, కోన్‌టికి — అనువాదం :
డి చిన్నికృష్ణ శర్మ ,, 2-50

49. కుంజరయానం—జె. హెచ్. విలియమ్స్ ,, 1-50

50, సాటి సామెతలు — సంకలనం :
నిడదవోలు వేంకటరావు ,, 1-35

పిల్లల పుస్తకాలు

51. కడుపులో గారడి — అనువాదం :
చల్లా రాధాకృష్ణశర్మ ,, 1-25

52. ఆకాశములో అద్భుతాలు — అనువాదం :
శ్రీమతి ఎ. సి. కృష్ణారావు ,, 1-40

53. అల్లరిగోపి అద్భుతయాత్ర—వా. స. మూర్తి ,, 1-75

ఈ సదవకాశమును వదులుకొనకండి ! వెంటనే తొందరపడండి

ఈ దిగువ అడ్రసుకు యీ కూపనును పూర్తిచేసి పోస్టుచేయండి :

స్వధర్మ స్వారాజ్య సంఘ
కొత్తా స్వారాజ్య విహార్,
10, పద్మానగర్ - హిమ్మత్‌నగర్ పోస్టు, సికిందరాబాదు-25

—కత్తిరించుము—

అయ్యా, **బహుమతి కూపను**

మీరు ప్రచురించిన ఉగాది బహుమతి పథకముక్రింద ఈ దిగువను గుర్తించిన పుస్తకములను వి. పి. పి. ద్వారా పంపగోరెదను పార్సిల్ రాగానే పైకం చెల్లించి తీసికొనగలను


1	2	3	4	5	6	7	8	9	10	11	12	13	14	15
16	17	18	19	20	21	22	23	24	25	26	27	28	29	30
31	32	33	34	35	36	37	38	39	40	41	42	43	44	45
46	47	48	49	50	51	52	53.							

పేరు.............................. ....

చిరునామా.............................. చందతకము . తేదీ.........

SSS/C1

—కత్తిరించుము—



శ్రీమతి సావిత్రి 'నవయుగ' వారు బహూకరించిన సువర్ణపతకాన్ని శ్రీ నాగేశ్వరరావు జాబ్బాకు తగిలిస్తున్నారు.

సినిమా వార్తలు

ఇద్దరు మిత్రులు శతదినోత్సవం

శతదినోత్సవ చిత్రసంస్థ" అన్నపూర్ణా పిక్చర్స్‌వారి "ఇద్దరు మిత్రులు" సుమారు ఏడు కేంద్రాల్లో శతదినంపూర్తి చేసుకుంది ఈ చిత్ర విజయ సూచకంగా హైదరాబాద్ దీపక్ మహల్లో శతదినోత్సవం జరిగింది. చిత్రంలో పాల్గొన్న శ్రీయుతులు నాగేశ్వరరావు, గుమ్మడి, రేలంగి, పద్మనాభం, రమణారెడ్డి శ్రీమతులు జి.వరలక్ష్మి, సూర్యకాంతం శారద, ఇ. వి. సరోజ, తదితర కళాకారులు, ఆ చిత్ర దర్శక, నిర్మాతలు శ్రీయుతులు ఆదుర్తి, మధుసూదనరావులు పాల్గొన్న ఈ సభకు ఆంధ్రప్రదేశ్ మంత్రి శ్రీ చెన్నారెడ్డి అధ్యక్షత వహించారు. ప్రసిద్ధ నటి శ్రీమతి సావిత్రీ గణేశ్, దర్శక నిర్మాత, కళాకారులకు, ప్రదర్శనశాలల యజమానులకు షీల్డులువంచారు.

నాయకపాత్రధారి శ్రీ అక్కినేని నాగేశ్వరరావు "ఉత్తమచిత్రాలకు వినోదపువన్నులో భాగం బహుమతిగా ఇస్తే, చిత్రాలస్థాయి పెరుగుతుందనీ, మన చిత్రాలు అంతర్జాతీయంగా ప్రదర్శితాలయ్యేందుకు ప్రభుత్వం చేయూతనివ్వాలనీ అన్నారు. ఇతరరాష్ట్రాలలోవి తెలుగువిర్మాతలకు, తగిన సదుపాయాలు లేనందున ఆ పరిశ్రమను త్వరలో రాజధానికి తరలించవచ్చని కూడా అన్నారు.

నటులు శ్రీయుతులు గుమ్మడి, పద్మనాభం, ఆదుర్తి (దర్శకుడు), మధుసూదనరావు, ఆరుద్ర నాటకరచయిత భమిడిపాటి రాధాకృష్ణ ప్రభృతులు ప్రసంగించారు. దీపక్‌మహల్ అధిపతి శ్రీమనామ్మ దాలి వందన సమర్పణ అనంతరం, ఘంటసాల సుశీల, రాజేశ్వరరావుల 'అనురాగము'తో సభ సమాప్తమైంది

అతిథులకు అన్నపూర్ణాసంస్థ కళాకారులకు రిట్జ్ బృందావన్ హోటళ్ళలో నవయుగావారు విందు ఏర్పాటు చేశారు

'మంచి మనసు'ల ఆదుర్తికి సన్మానం

బాబూ మూవీస్ పక్షాన 'మంచి మనసులు' చిత్రానికి దర్శకత్వం వహించిన శ్రీ ఆదుర్తి సుబ్బారావు ఇటీవల విజయవాడ వచ్చిన సందర్భంలో ఆంధ్ర చలనచిత్ర వాణిజ్యమండలివారు తేనీటి విందు చేశారు పూర్ణాపిక్చర్స్ మేనేజింగ్ డైరక్టర శ్రీ జి కామరాజు అధ్యక్షత వహించిన ఈ సభలో యువదర్శకుడు శ్రీ ఆదుర్తిని ప్రశంసిస్తూ శ్రీయుతులు వార్ల వెంకటేశ్వరరావు, సినీ నటుడు నాగభూషణం ప్రభృతులు ప్రసంగించారు శ్రీఆదుర్తి, ఉచితరీతిన సమాధాన మిచ్చారు.

ఉత్తమ నటీనటులుగా దేవానంద్, నందా

ఆంధ్రప్రదేశ్ సినీ పత్రికారచయితల సంఘం (హైదరాబాద్) వారు 1961 సం చిత్రాల్లో నటీ నటుల్లో దేవానంద్(హండోనాం),నందా(చార్‌దివారీ) లను ఉత్తమనటీనటులుగా ఎన్నికచేశారు విలన్,వాంప్ పాత్రలతో సహా 24 ఉత్తమ బహుమతుల్లో ఉత్తమ చిత్రంగా కానూన్, విలన్‌గా ప్రాణ్ (జిస్ దేశ్ మే గంగా బహతీహై), దర్శకుడుగా బి ఆర్ చోప్రా(కానూన్), సహాయ నటీ, నటులుగా దేవికా (ఘరానా),అశోక్‌కుమార్ (కానూన్),హాస్యనటునకు

49—వ పేజీ చూడండి



శ్రీమతి సావిత్రి, బహుమతిని శ్రీ మధుసూదనరావుకు అందజేస్తున్న దృశ్యం

మనమూ - మన దేహస్థితీ

డా॥ గాలి బాలసుందరరావు

జీవకణ కార్యక్రమము

గతవారం జీవకణములోవుండే ముఖ్యభాగములను గురించి తెలుసుకున్నాము ఒక్కొక్క ప్రదేశములో ఒక్కొక్క ప్రత్యేక విధిని నిర్వర్తించడానికై ఒక్కొక్క ఉపాంగము ఏర్పడుతుంది ఆ ఉపాంగము విధినిబట్టి అందుకు అనుకూలముగా, అందులోవుండే గుజ్జుయొక్క రసాయనికస్వరూపము ఏర్పడి వుంటుంది.

రక్తంలోవుండే ఎర్రని కణములు, ఊపిరితిత్తులలోనుంచి ప్రాణవాయువును ఆహరించుకుని ధాతువులకు సరఫరాచేయడానికై ఏర్పడ్డవి ఇందుకు తగినట్లుగా ఆ జీవకణములలో ప్రాణవాయువును గుంజుకుని తమలో ఉంచుకోగల హెమోగ్లోబిన్ (Haemoglobin) అనే వస్తువు ఏర్పడింది. కండరములు తమ సంకోచ వ్యాకోచములవల్ల, కీళ్లను అంటివున్న కాలు, చెయ్యి, వ్రేలివంటి ఉపాంగములను, కదలిస్తూ వుంటవి, ప్రేగులు, మొదలయినవాటిలో తరంగచలనాన్ని యేర్పరిస్తూవుంటవి ఇందుకు అనుకూలంగా, వాటిలోవుండే జీవకణములలో ఏక్టిన్, మయోసిన్ అనే ప్రోటీనువిశేషములు దండిగా వుంటవి దేహములోవుండే కొవ్వుకణముల శరీరములో, నూటికి 90 పాళ్ళు ఒకరకమయిన కొవ్వు వుంటుంది.

ఈ విభేదములు ఉన్నా, ప్రధానంగా జీవకణముల నిర్మితి అంతా ఒకేరకంగా వుంటుంది దాని నిర్మితిని మామిడిపండువంటి పండుతో పోల్చవచ్చును. పండులో పైన తోలు, మధ్యలో గుజ్జు వున్నవి. గుజ్జు మధ్యలో గింజ వున్నది. అయితే మామిడిపండునుండి మామిడిపండు రాదు గింజనుంచి చెట్టు పుట్టి, చెట్టునుండి మళ్లీ ఫలం ఏర్పడాలి. కాని జీవకణమునుండి మరొక జీవకణము పుడుతుంది. ఈ విషయం తరవాత చర్చిస్తాను. జీవకణంలో పైపొరను మామిడిపండు తోలుతో, రసభాగమును జీవకణం గుజ్జుతో, లోపలి గింజను న్యూక్లియస్‌తో పోల్చవచ్చును.

జీవకణములు, టిష్యూఫ్లూయిడ్‌లో, పరమాన్నంలో సగ్గుబియ్యంగింజలు తేలుతున్నట్లుగా వుంటవని ఇదివరకే తెలుసుకున్నాము. కొన్ని జీవకణములను సజీవస్థితిలో సేకరించి, వాటివృద్ధికి అనుగుణమైన ఆహారపదార్థమున్న వస్తువులో ఉంచితే అవి వృద్ధిచెంది శరీరంలో తాము ఏ విధులు నిర్వహించడానికి తర్ఫీదు అయినవో ఆ విధులు నిర్వహించడానికి ప్రయత్నిస్తవి. ఆ విషయం తరవాత చర్చిస్తాను. ప్రస్తుతం జీవకణంలో జరిగే కార్యకలాపమునూ, అందులో వివరములనూ చర్చిస్తాను

జీవకణం ప్రధానవిధులు, దాని జీవితానికి కృషిచేయడం. దానినుండి ఇతర జీవకణములను ఉత్పత్తిచేయడం. ఈ విధినిర్వహణకే, జీవకణం గుజ్జులోనూ, న్యూక్లియస్‌లోనూ, నిరంతరాయంగా కొన్ని రసాయనికవికృతులు జరుగుతూనే వుంటవి మనం నిద్రాసమయంలో విశ్రాంతి తీసుకొంటాము కాని జీవకణములకు విశ్రాంతి అనేది లేదు అందులో ధాతుదహనము, ధాతునిర్మాణమూ జరుగుతూనే వుంటవి. ఈ కార్యక్రమమునే మెటబాలిజం' అంటారు

ఈ మెటబాలిజానికి కావలసిన వస్తువులన్నీ జీవకణమును చుట్టివున్న ద్రవపదార్థంలో ఉంటవి. జీర్ణకోశంలో జీర్ణమయినపదార్థములు చిన్నప్రేగులోనుంచి పోర్టల్‌వెయినుద్వారా లివరులో ప్రవేశించి, అక్కడ కొన్నిమార్పులుచెంది ఆర్టెరీలద్వారా ధాతువులను చుట్టివుండే టిష్యూఫ్లూయిడ్‌లోకి చేరుతవి ఇవి జీవకణం పైపొరలోవుండే రంధ్రములద్వారా జీవకణంలోకి పోయి, అక్కడ తయారయ్యే ఎంజయిముల ప్రభావంచేత జీవకణానికీ, దాని వృద్ధికీ, దాని పునరుత్పత్తికీ అది ఏ ఉపాంగంలో భాగమో, ఆ ఉపాంగం నిర్వహించవలసిన విధికీ అవసరమైన వస్తువులను సృష్టిస్తుంది. ఇందులో పునరుత్పత్తికి కావలసిన వస్తువులు తప్ప, మిగతా వస్తువులలో అధికభాగం జీవకణం గుజ్జులోనే తయారవుతవి ఈ కార్యక్రమాన్నంతటినీ నడిపించేది ప్రాణశక్తి. ఆ ప్రాణశక్తి న్యూక్లియస్‌లోవున్న జెనీలను ప్రధానంగా ఆశ్రయించి వుంటుంది ఆ జెనీలు, వైరసులు అనే క్రిములలాగా ఏక ప్రోటీనుకణశరీరులు అంటే ఒకరకమయిన ప్రోటీను కణములు, కొన్నివస్తువులను, ఒక క్రమంలో అనేక ఆవరణలుగా ఏర్పరచుకుని, ఆ ఆవరణలలో కొన్ని మార్పులు చేసుకోగా, జీవకణము ఏర్పడుతున్నదన్నమాట. జెనీనుండి జీవకణము ఏర్పడ్డదా ? జీవకణము ఆవరణలు పాముకుబుసము ఊడిపోయినట్లు ఊడిపోగా, జెనీ మిగిలిందా అన్న విషయంలో శాస్త్రజ్ఞులలోనే భేదాభిప్రాయములున్నవి. వైరసులే, ఆవరణలను కోలుపోయిన, ఏకకణ శరీరులని కొందరు జీవశాస్త్రజ్ఞులు భావిస్తున్నారు. కాని సృష్టిక్రమంలో పురోగతి కనుపిస్తుందేగాని, తిరోగతి కనుపించదు. అందుచేత జెనీలు ఏర్పడి, ఇతర వస్తువుల ఆవరణలచేత వాటికి పైనవున్న జీవకోటి ఏర్పడివుంటుందనే మనం భావించవలసి వుంటుంది.

జీవకణం కార్యక్రమానికి ఉష్ణశక్తి కావాలి. కిళ్లీకొట్లో సిగరెట్లు వెలిగించుకోటానికి ఒక చిన్న దీపమో, కాలుతుండే నారతాడో ఉంచుతారు, జీవకణంలోనూ అటువంటి ఏర్పాటే వుంటుంది. జ్యోతికి అవసరం అగ్నీ, తైలమూ. జీవకణంలోవుండే ఫాస్ఫొలైపిడ్లలో, తైలమూ, ఆక్సిజన్ సంపర్కం జరగగానే అగ్నిని ఉత్పత్తిచేసే భాస్వరమూ ఉన్నది. అగ్ని పుట్టినతరవాత, కాలి, అగ్నిని యివ్వడానికి గ్లూకోజు వున్నది. ఆక్సిజన్ ఆహారపదార్థములూ రక్తంద్వారా వస్తున్నది. రక్తం అనేకకోట్ల జీవకణముల కార్యక్రమంవల్ల ఏర్పడి హృదయస్పందనంవల్ల ధాతువులకు చేరుతున్నది. హృదయస్పందనం మెదడు ఆదేశముల ననుసరించి జరుగుతున్నది. మెదడు, ప్రాణశక్తి ప్రభావములవల్ల ఆ ఆదేశములను ఇస్తున్నది ఆ ప్రాణశక్తి ఎక్కడనుంచి వస్తున్నది? మరణానంతరం ఎక్కడకు పోతున్నది? సాధారణ విజ్ఞానం సరిహద్దు మరణంతో అంతమైపోతుంది. ఆ తర్వాత ప్రారంభమయ్యే ప్రహరణమును గురించి విజ్ఞానం మనకు ఇంకా తెలియజేయలేదు. కాని, ఏదో ఒక మూలశక్తినుండి అది వచ్చి, శిశువు తల్లి గర్భంనుండి బయటపడి, బొడ్డు కోసినతరవాత ప్రవేశిస్తున్నది. మరణకాలంలో శరీరాన్ని విడిచిపెట్టి పోతున్నది. శరీరమరణం వేరు, జీవకణ మరణం వేరు. శరీరం మరణించగానే జీవకణములన్నీ మరణించవు. అందుకు కొంతకాలం పడుతుంది. అల్లా కాకపోతే, కంటి గుడ్డు ముందున్న కార్నియాను కొన్ని పదార్థములలోవుంచి, పదిరోజులలోగా ఇతరుల కంటిగుడ్డులో పెడితే, అది అతుక్కోటం జరగదు. ఒకరినుంచి తీసినరక్తమును అయిదారు రోజులదాకా ఇతరులకు ఇవ్వడమూ జరగదు. ప్రాణశక్తి, జీవకణంలో ప్రారంభించిన కార్యకలాపం వల్ల అక్కడ ప్రాణశక్తి ఏర్పడుతుంది. అది అంతరించిన తరవాతగాని, జీవకణము మరణించదు. జీవకణం మరణించి, కుళ్లి, దుర్గంధమైపోయినప్పుడు అందులోవుండే జెనీలూ జీర్ణించిపోతవా? లేక వైరసులలాగా పైకి ఎగిరిపోయి, ఇతర ప్రదేశములలో, ఇతర ఆవరణలు ఏర్పరచుకుని మళ్లీ జీవులవుతవా? తెలియదు. కారు బేటరీలలో కొన్ని రసాయనికవికృతులకు ఫలితంగా విద్యుచ్ఛక్తి పుడుతుంది. అందులో పాజిటివ్‌తీగ కానా నెగిటివ్‌తీగెకానా దగ్గరకు తెస్తే అగ్నీ కాంతికూడా పుడతవి. అయితే ఆ బేటరీలోవుండే భాగములకు విద్యుచ్ఛక్తిని ఉత్పత్తిచేసే శక్తీ, విద్యుచ్ఛక్తిని పీల్చుకునే శక్తీ కొంతకాలానికి పోతుంది. అందులోవుండే వస్తువుల రసాయనికస్వరూపం మారడమే అందుకు కారణం. జీవకణంలోవుండే రసాయనిక ద్రవ్యముల

63—వ పేజీ చూడండి

'విశాఖ'

పిల్లల మనస్సులు

బావకి ఈ ఊరు బదిలీ అయింది అక్కకి ముగ్గురుకొడుకులు, ఇద్దరు కూతుళ్ళు. అందరూ ఇళ్ళు దొరకేవరకూ ఇక్కడే ఉంటామని బావ అంటే "ఇల్లు కేం తొందరలేవోయి" అని నాన్న వాన్పేశారు వచ్చినప్పటినుంచీ చూస్తున్నాను. అక్కయ్య రెండోకొడుకు గోపీని కసరని నిముషం లేదు. గోపీని దగ్గరకి పిలిచి నా గదిలోకి తీసు కెళ్లాను కొంచెం అలవాటయ్యాక గోపీ నాతో "పిన్నీ మరేమొ, అమ్మ, అన్నయ్యా, తమ్ముడు ఏంచేసినా కోప్పడదు. నన్నుమాత్రం తిడు తుంది నాకు అమ్మ అంటేనే భయం బాబూ" లన్నాడు

నేను అప్పటికి మాట మార్చాను.

ఆరోజు క్రింద ఏదో చప్పుడయితే వెళ్లాను అక్కయ్య, పెద్దకొడుకు ఫ్లాస్కు కింద పడే శాడు. అది విరిగి ముక్కలయింది. అక్కయ్య "అది ఎందుకు తీశావురా. పోన్లే, ఏంచేస్తాం విరిగాక" అంది. గోపీ ఏమయిందో అన్న ఆత్రుతతో ఫ్లాస్కుదగ్గరికి వెళ్లాడు కాలులో గాజు ముక్క గ్రుచ్చుకు రక్తం కారింది నేను గోపీని తీసుకురావడానికి వెళ్లే లోగానే అక్క "గోపీ ఏం మునిగిందనీ అక్కడకి వెళ్లావు అన్నీ పాడు పనులే" అని ఒక్క దెబ్బ వేసింది

గోపీ కాలుకి కట్టుకట్టుతూ అక్కని గురించే ఆలోచించాను. అసలే ఫ్లాస్కు విరిగిందన్న విసుగు వల్ల గోపీని ఒక్కదెబ్బ వేసిందేమో అను కుందాం. కానీ ప్రతీ విషయంలోనూ అంతే మిగతావాళ్లిద్దర్నీ అంటే తండ్రి రాగానే ఫిర్యాదు చేస్తారు గోపివే మాట్లాడడు. అలాంటిదే వాణ్ణే ఎందుకు కేకలేస్తుంది గోపీ అంటే ద్వేషమా. ఏవిటీ మనస్తత్వం. అక్క ఎందుకని ఇలా తేడా చూపుతోంది. అందరూ తనపిల్లలే గదా! ఎందుకు ఇలా ఒకరిని తక్కువగా చూస్తుంది భోజనాలప్పుడు ఉండబట్టనేరక అడిగేశాను.

"నీకు తెలియదు పాపా! వాడు నన్ను ఎంత విసిగిస్తాడోను. పెద్దవాడు చక్కగా చదువుకు స్కూల్లో ఫస్టు వస్తాడు. వీడికి ఎప్పుడూ ఫెయిలు మార్కులే. ఏవీ రాదు. మొద్దు మొద్దు!" అంది. నయం గోపి అక్కడ లేడు. ఉంటే ఎంత బాధ పడేవాడోగదా! ప్రస్తుతం గోపికి తల్లి అంటే భయంమాత్రమే. కానీ ఈ చిన్నతనపు జ్ఞాపకాలు పెద్దవాళ్లయినా మనసులోనుంచి చెరగి పోకుండా ఉండిపోతాయి అప్పుడు తల్లి అంటేనే ఏహ్యభావం వస్తే ఆశ్చర్యపో నక్కరలేదు

పెద్దసంసారా లన్నింటిలోను ఇలాంటివి ఉంటాయి. ఏదో ఒక పిల్లనో, పిల్లవాడినో ఇలా నిర్లక్ష్యం చేయడం జరుగుతుంది. తల్లికి ప్రేమ లేక కాదు. కానీ మిగతాపిల్లలంత అందంగా లేరనో, చదువు రాదనో, పాట రాదనో ఏదో కారణంవల్ల ఒక పిల్లనో, పిల్లవాడినో గూర్చి అభిప్రాయం ఏర్పడిపోతుంది అటువంటప్పుడు వాళ్ళు చేసినవన్నీ అవకతవకగానే కన్పడుతాయి. అటుపిమ్మట పక్షపాతబుద్ధితో మెలగుతారు.

పెద్దసంసారాల్లోనే కాదు ఇద్దరు ముగ్గురు పిల్లలున్నవారుకూడా ఇలా ఉండటం కద్దు పెద్ద వాడు తల్లికి ముద్దు చిన్నపిల్ల తండ్రికి ముద్దు. (మధ్యవాళ్ళు ఎవరికీ ఒద్దు!) వాళ్లని నిర్లక్ష్యం చేస్తారు. పక్షపాత బుద్ధి ఎక్కడా పనికిరాదు అందులో స్వంత పిల్లలవిషయంలో అసలు పనికిరాదు పెద్దవాడికి చదువు బాగా వస్తే గర్వించాల్సిందే మెచ్చుకోవాల్సిందే అందుకని రెండోవాణ్ణి నిరసనగా చూడ్డం పనికిరాదు అలా ఒక్కపిల్లని నిరసనగా ఏ తల్లీ చూడదు అనుకోకండి. కానీ నేను ప్రత్యక్షంగా చూసే చెప్పుతాను. ప్రేమ లేక కాదు. కానీ ఎందుకలా చేస్తున్నారో వారికే తెలియదు. నిర్లక్ష్యమే కాదు. అతి ప్రేమ కూడా అనర్థాలకి దారితీస్తుంది మా బాబాయినీ, పిన్నినీ చూడటానికి ఈ మధ్య వెళ్లాను అక్కడ మా బాబాయి తన పదేళ్లకూతుర్ని పక్కనే కూర్చో బెట్టుకున్నాడు పిన్నేమో అన్నంముద్దలు కలిపి ఇస్తోంది. ఆ పిల్ల నోరు తెరచి ముద్ద నోట్లో వేశాక నమిలి తింటోంది పదేళ్లపిల్ల తిననేరదా. కానీ, అదో ముద్దు. పెద్ద వాళ్లయాక వాళ్లని వాళ్ల మానాన వదిలివేయాలి మరీ విచ్చలవిడిగా తిరగనీయకూడదుగానీ కొంచెం స్వతంత్రం ఇస్తే మంచిది.

మా స్నేహితురాలి కొడుకుని స్కూల్లో మాస్టరు తిట్టారని స్కూలుకి వెళ్లి ఇంకమీదట తిట్టేమాటయితే మా అబ్బాయి మీదగ్గర చదువుకు రాడని చెప్పింది. ఆ అబ్బాయి మర్నాటి నుంచి బడి మానుకుని కూర్చున్నాడు. చదువు కోకపోతే ఈ కాలంతో ఎలా చెప్పండి? ఆస్తులు ఉన్నవాళ్లకే కష్టం. రెక్కాడితే గానీ డొక్కాడని వాళ్లసంగతి చెప్పాలా! ఆ పిల్లవాడు పెద్దవాడయి ఏ ఉద్యోగం చేస్తాడు? ఎలా బతుకు తాడు? మూడోక్లాసుతో మానేశాడుకదా!

మా మావయ్యకూతురు సరోజ నా యీడుదే. ఎప్పుడో గ్రామానికి వెళ్లినప్పుడు అయిదారేళ్ల పిల్లగా చూసిఉంటాను. అప్పుడు నవ్వుతూ ఛలాకీగా ఉండేది కానీ అమ్మ చెప్పడం మేము ఆ ఊరు వెళ్లివచ్చాక సరోజకి టైఫాయిడ్ వచ్చిందని, జుట్టంతా ఊడిపోయిందని, అప్పటినుంచీ సీలగా ఉంటోందనీ చెప్పింది. అత్తయ్య ఎప్పుడూ సరోజనిగురించే దిగులుగా ఉందని రాసేది అందుకని ఆమధ్య అమ్మ ఈ ఊరికి పంపుతే మంచి వైద్యులకి చూపిస్తానని రాసింది. ఇది రెండేళ్ల క్రిందటి మాట. సరేనని అత్తయ్య సరోజతో వచ్చింది వచ్చినప్పటినుంచీ అత్తయ్య "ఎవ్వరితోటీ మాట్లాడదు. నవ్వదు. మిగతావాళ్లంతా ఛలాకీగా ఉంటారు అందుకే మీ మావదగ్గర వదలి రాగలిగాను ఇది ఎప్పుడు బాగుపడుతుందోను" అని ఏకరువుపెట్టింది.

ఒంటరిగా నేను సరోజ ఉన్నప్పుడు "సరోజా నువ్వు అందంగా లేవని ఎవరంటారు?" అన్నాను. "వేళాకోళమా!" అంది "ఊహూ, నిజంగానే" అన్నాను "మరి అమ్మావాళ్ళు వంకరమూతీ అంటారు అన్నయ్య అస్తమానం మూతి వంకరగా పెట్టుకొని నవ్వుతా వంటాడు అందుకే నాకు నవ్వాలంటే అతి భయం" అంది ఎవరేం వేళాకోళం చేస్తారో అని ఆ పిచ్చిపిల్ల నవ్వటం కూడా మానుకుంది కళ్లలో నీళ్లతో "ఇంతకు ముందర ఎవరేనా ఇలా చెప్పివుంటే ఎంత బాగుండేది అన్నయ్య అలా వెక్కిరిస్తాడేగాని నేనంటే తగని ఆపేక్ష. కానీ వెక్కిరించినప్పుడల్లా నాకు కష్టంగా ఉండేది. అమ్మ ఏమో టైఫాయిడ్ వచ్చింది మొదలు నీరసమనీ, అదనీ, ఇదనీ ఎక్కడికీ పంపేది కాదు. ఇంట్లోనే కూర్చుని కూర్చుని ఇలాగయింది. నాకు ఎవరితో మాట్లాడ్డం చేత కాదు" అంది "కాదు సరోజా! నువ్వు అందంగా నవ్వుతావు చక్కగా మాట్లాడుతావు" అన్నాను నేను. ఆరోజునుంచి సరోజ మళ్లీ నవ్వటం ప్రారంభించింది ఇప్పుడు పెళ్లయి ఒక పిల్లవాడు. అత్తారింటిలో అందరికీ ప్రాణం

ప్రతీ చిన్నవిషయం పిల్లల్లో హత్తుకు పోతుంది అందుకే వారిదగ్గర అతి జాగ్రత్తగా మసులుకోవాలి ఒకసారి ఒక అభిప్రాయం వారి లేతమనస్సుల్లో నాటుకుపోయిందో ఇక తిరిగి దాన్ని మార్చడం చాలా కష్టమవుతుంది అందుకే పిల్లల మనస్సుల్ని కనుక్కొని మనం మాట్లా

—45 వ పేజీ చూడండి




"...ఇది మూడునెల్లముందే జరిగిందిరా! టౌన్ మహాల్లో మేం ఇద్దరం పరస్పరం హృదయాలు చూపులద్వారా మార్చుకున్నాం. ప్రతిరోజూ నేనెక్కే బస్సులోనే వస్తుం దామె. సాయంత్రంపూట సామాన్యంగా ఒకేబస్సులోనే వస్తాం. నన్నామెకు బాగా తెలుసు ప్రతిరోజూ చూస్తుంటాను. మాటల్లో ఓసారి ఆమె ఎస్! ఎస్. ఎల్. సి. పాసయిందనీ ఎక్కడో చదువుతూందనీ విన్నాను. మొన్న ఒక రోజు ముందు సీట్లోనే వచ్చి కూర్చుందిరా!" అన్నాడు మల్లిబాబు. రావు, ప్రాణమిత్రుడూ సలహాదారూ, మెడికో, తలూపాడు.

"కూర్చునేముందు ఆచిక్కటి జడను ఒక్కసారి వెనక్కు తోసింది. ఒక్కక్షణం ఆజడ నాచెంపల్ని తాకి, లాలించి క్షణంలో తిరిగి ఆమెను చేరుకుంది. ఒరేయ్.... ఆమె ఎవరయినాసరే ఆమే నీకాబోయే వదిన...తర్వాత నీ ఇష్టం.."

రావు సీరియస్‌గా ఆలోచించసాగాడు. ఇద్దరూ చిన్నప్పట్నించి క్లాస్‌మేట్సు....ప్రస్తుతం రూం మేట్సుకూడా. మల్లిబాబు కాలేజీలో లెక్చరర్ కావటంవల్ల అందరిలోనూ ప్రీగా తిరగలేక పోవటం వల్ల అతని పరిస్థితి—ఈ విషయంలో—కొంచెం చిక్కు....ఎ. విద్యార్థిగావుంటే అదోమాదిరి.

—45వ పేజీ చూడండి



అద్దె కొంపలు

ఆద్దెకొంపలలో అగచాట్లు పడేవాళ్ళకు తెలుస్తాయిగాని ఇతరుల కెలాతెలుస్తాయి? నెలనెలా అద్దె తీసుకోవటంలోఉన్న శ్రద్ధ అద్దెకున్నవారి ఇబ్బందులు విచారించటంలో ఉండదు ఇంటవాళ్లకు మూడేళ్ళం కొకసారైనా ఇంటికి సున్నం కొట్టించమంటే వినిపించుకోని ఇంటి యజమానులు మరమ్మతులు చేయించమంటే ఎమి చేయిస్తారు? ఎలెక్ట్రిసిటీఉన్న ఇళ్ళల్లో బల్బులు మాడిపోతే అద్దెకున్నవాళ్లే కొత్తవి వేయించుకోవాలట నాలుగు కాపరాలు ఉన్న ఇంట్లో కలిగే ఇబ్బందులను గూర్చి చెప్పవలసిన పనేలేదు

వి శాంత (ఏలూరు)

* * *

అద్దెకున్నవాళ్లందరూ మంచివారూకారు, ఇళ్ల యజమానులందరూ కసాయివాళ్లూకారు మంచివాళ్ళు వాళ్లలోనూ వీళ్లలోనూ కూడా ఉంటారు మంచితనమనేది కొంతవరకూ వారి వారి స్వభావాల మీద ఆధారపడి ఉంటుంది అద్దె ఇస్తున్నాంకదా అని మిడిసపాటుతో వెర్రివేషాలువేస్తే ఎవరు మాత్రం సహించి వూరుకుంటారు? అలాగే ఇంటి యజమానులైనా మర్యాదగా ఉంటేనే మర్యాద దక్కుతుంది అట్లా జరగనినాడు వారూ వీరూ వీధిన పడటమే జరుగుతుంది

బి ఎస్ వరలక్ష్మి (విజయవాడ)

పెళ్లయితే . . .

పెళ్లిజరిగేవరకే ముచ్చట అనే భావం అందరిలోనూ ఉన్నట్లు తోస్తుంది ఇది చాలావరకూ నిజం! ఎంత స్వతంత్ర భావాలుకల యువతి అయినా పెళ్ళయిన తర్వాత పూర్తిగా అణిగి మణిగి ఉండవలసిందేకదా! నేటి మన సమాజపరిస్థితి ఇలా ఉంటే ఈ విషయం తల్చుకుని సాధించి వూరికే వ్యాసాలు రాసేసేబదులు పరిస్థితి మార్చే ప్రయత్నాలుచేస్తే బాగుంటుందేమో?

కె కల్యాణి (బరంపురం)

విశ్రాంతి

వారాని కొకరోజైనా విశ్రాంతి లేకపోతే ఇల్లాలి జీవితం నరకంగా ఉంటుంది పొద్దస్తమానం చాకిరీ చేసి అలసిపోయిఉన్న స్త్రీ సాయంత్రంఅయినా కాస్త గాలి పీల్చుకోటం అవసరం మగవారు ఈ విషయం గుర్తించి వారిని ఏ పార్కుకో, షికారుకో తీసుకు వెడుతూ ఉండాలి

డి సీత (గుంటూరు)

* * *

విశ్రాంతి కావాలని అనటం తేలికేగాని మధ్య తరగతి స్త్రీలకు, అందులోనూ పట్టణాలలోఉండే వారికి అదీ సాధ్యమవుతుందా? అసలే ప్రశ్న రోజు రోజుకూ ఆకాశాన్ని అంటుతున్న ధరలతో అసలు సంసారాలు గడవటమే కష్టం అవుతోంది అటువంటప్పుడు పనివాళ్లను పెట్టుకోవటం తేలికైన పనికాద కాదు ఇంటిపనులు ఎవరో ఒకరు చెయ్యనిదే ఇల్లాలికి విశ్రాంతి ఎట్లా దొరుకుతుంది ?

ఎస్ రాజలక్ష్మి(నెల్లూరు)

* * *

విశ్రాంతి అవసరం గుర్తించనివారు అరుదు ఎంతశక్తి కలవ్యక్తికైనా, విశ్రాంతి అవసరం విశ్రాంతి సమయంలోనే మన దేహానికి బలం చేకూరుతుంది విశ్రాంతి దేహానికేకాదు మనస్సుకు కూడా అవసరం అందులో ఎల్లకాలం ఒకే రకం పనిచేసే వారికి విశ్రాంతి మరీ అవసరం

కనీసం వారానికి ఒక పూటైనా విశ్రాంతి ప్రతి స్త్రీకీ ఉండాలి ఇది గుర్తించటం చాలా అవసరం

వై రాజామణి (చిత్తూరు)

వనితలూ-వస్త్రాలూ

వస్త్రధారణ గురించి ఎంత రాస్తేమటుకు ఏం లాభం? మనదేశంలో—కనీసం దక్షిణదేశంలో స్త్రీలకు ధరించేందుకు చీరతప్ప వేరే ఏముంది? ఎంత చూసినా రంగులు మార్చాలితప్ప వద్దని మాటదే! పంజాబీ డ్రెస్ చిన్న వయస్సులో వారుమాత్రం వేసుకుంటున్నారు కొద్దిగా వయస్సు నిండినవారు ధరించరు పాశ్చాత్య దేశాలలో ఇక్కడకన్నా ఎక్కువ రకాల దుస్తులు ఉన్నాయి మన దేశంలోనూ కొంత మార్పు రావాలని నా అభిప్రాయం

వి రమణి (మద్రాసు)

* * *

వస్త్రధారణ గురించి వ్రాసినవారు వస్త్రధారణకు సంబంధించిన అలంకరణ వివరాలు మరికొన్ని వ్రాసఉంటే బావుండేది హేండ్‌బాగ్' వగైరా అసలు ఫాషన్‌లు గురించి విపులంగా వ్రాస్తే చదవాలని నాకు చాలా కుతూహలంగాఉంది వనితాలోకం రచయిత్రు లెవరైనా ఈ విషయంమీద వ్యాసాలు వ్రాయాలని కోరుతున్నాను

ఎస్ సుశీల (కడప)

* * *

నైలాన్ మనదేశపు శీతోష్ణస్థితికి పనికిరాదు విపరీతంగా చెమట పోస్తుంది చర్మానికీ మంచిది కాదని వింటాము ఇక రంగులమాట సరేసరి! అసహ్యమయిన గులాబీ వూదా మొదలైనవే ఎక్కువగా వస్తూ ఉంటయి తెల్లని నైలాన్ కొంత ఫరవాలేదు

జి నాగరత్నం (గుంటూరు)

* * *

మగ పిల్లల ఆక్షేపణనుండి తప్పించుకొనడానికి కాలేజి అమ్మాయి సిల్కులు కట్టుకుంటే బాగుండదని వ్రాశారు కాని, ఇది కేవలము భ్రమ ఉదాహరణకి ఈ వూరి కాలేజీ తీసుకోండి మా కాలేజీలో కొంద రమ్మాయిలు ఎప్పుడు తెల్లని చీరలే కట్టుకుంటారు అయినప్పటికి వారిపేర్లు ఏ గుట్టమీద చూచినా మెట్లమీద చూచినా కనుబడుతాయి కొందరు సిల్కులుకట్టినా వారిని ఎవ్వరూ ఏమి అనరు కాబట్టి మగపిల్లల ఆక్షేపణలకి చీరలే కారణముకాదు ఇది కొంతమటుకు మనస్తత్వాలమీద ఆధారపడిఉంటుంది

కుమారి దుర్గ (బరంపురం)

* * *

వనితలూ, వస్త్రాలు వ్యాసం బాగానేవుందిగాని కామేశ్వరిగారు కోడిగ్రుడ్డంత బంగారంలేని వాళ్లుంటారా?' అన్నట్లు వ్రాశారు ప్రతీ వనిత కంచి పట్టు చీరలూ వెంకటగిరి జరీ చీరలూ కట్టుకోగలదా? నైలాన్ బట్టల గురించి వ్రాయలేదు మా ఉద్దేశ్యంలో నైలాన్‌వంటి అసహ్యమైనబట్ట మరొకటి లేదు

టి శైలజ, గిరిజ (రాజమండ్రి)

* * *

వయసు వచ్చినవాళ్ళు ఇంకా చిన్నవాళ్లలాగఉండే వాళ్ళు లేకపోలేదు మాకు తెలిసినావిడ ఇప్పటికి (ఆ

జకే 45 ఏళ్ళు) వాయిజడ శువ్వుల వాయిలు కడితేనే గాని బయట వెళ్లదు

కె వి రమణ (విశాఖపట్నము)

*　　*　　*

మీరు ప్రచురించే కథలలో స్త్రీల కష్టాలు యదార్థంగా చిత్రీకరింపబడటంలేదు నిజంగా మన దేశంలో స్త్రీల దుస్థితి వర్ణింపరానిది ఎంత ప్రచారం చేసినా, ఎన్ని పథకాలు వేసినా ఇది మాత్రం మారటంలేదు వనితాలోకం వ్యాసాలురాసేవారూ చదివే వారూ సైతం విసిగిపోయారు ఇకనుంచి కథలలో చర్చ ప్రారంభించాలి అప్పుడుగాని పాఠకుల హృదయాలు మారగొనలేము

ఎ సుభద్ర (ఏలూరు)

వంటలు


అరటికాయ చట్నీ

కావలసిన వస్తువులు

అరటికాయలు	-	16
ఖర్జూరకాయలు గింజలు తీసినవి	-	20 తులాలు
నిమ్మకాయ	-	1
వినెగార్	-	9 ఔన్సులు
శొంఠిపొడి	-	4 ఔన్సులు
ఉప్పు	-	2 చెంచాలు
కూరపొడి	-	4 చెంచాలు
ఎండుద్రాక్షపళ్ళు	-	20 తులాలు
చక్కెర	-	20 తులాలు
పళ్ళసిరప్	-	6 ఔన్సులు

పలకమారుతున్న అరటికాయలు ఏరుకుని, వాటితోలుతీసి, ముక్కలుగా తరగాలి ఖర్జూరకాయలు ముక్కలుగా నలుగకొట్టి, కళాయిఉన్న గిన్నెలో అరటి ముక్కలులో కలుపుకొవాలి నిమ్మకాయతోలు వలిచి, రసంతియ్యాలి ఈరసం, ద్రాక్షసారాయం ఆ గిన్నెలోనే పోసి, మూతపెట్టి పొయ్యి మీద పెట్టాలి బాగా గంటన్నర సేపు ఉడకనిచ్చి, శొంఠి, ఉప్పు, కూరపొడి, ఎండుద్రాక్ష, చక్కెర, పళ్ళసిరప్ అందులోవేసి కలియబెట్టి మరో అరగంటపాటు మూతతీసి ఉడకనివ్వాలి సిరప్ రకరకాల పళ్ళతో తయారైనదీ వాడుకోవచ్చు, ఒకేజాతి పళ్లతో తయారైనదీ వాడుకోవచ్చు ★

ఎప్పుడూ ఇంతే—121　　శంకర్



తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!



సరిపోల్చండి!

కొఠారి మల్లు

శ్రేష్ఠమని మీకే తెలుస్తుంది

నేతలో పనితనంలో మన్నికలో శ్రేష్ఠమైనది. ఔను విశిష్టమైన కొఠారి నూలుతో వాటికవే తిరిగే లూములమీద ఈ మల్లు నేయబడుతూంది కాబట్టి లాల్చీలకు లంగాలకు, బాడీలకు, దిండు గలీబులకు అండర్‌వేరులకు, ధోవతులకు ఇంకా ఇట్టి అనేక ఉపయోగాలకు చాలా ఆదర్శమైనది.

మీకు లాంగ్‌క్లాత్‌లు కావాలంటే మంచిరకపు కొఠారి నూలుతో నేయబడ్డ కొఠారి లాంగ్‌క్లాత్‌లు మీకు నచ్చుతాయి చాలాకాలం మన్నుతుంది.

అడగండి **కొఠారి మల్లు M-7** మరియు లాంగ్‌క్లాత్‌కూడా!

తయారీ: కొఠారి టెక్స్‌టైల్స్ లిమిటెడ్
రిజిష్టర్డు ఆఫీసు: ఓరియంటల్ బిల్డింగ్స్ అర్మీనియన్ స్ట్రీటు, మద్రాసు-1,
మ్యానేజింగ్ ఏజెంట్లు: కొఠారి & సన్స్

JWT/KT/1779

డాక్టర్ రాజు

బొమ్మల కథ

దేవిక

22




మెక్లీన్స్

పళ్లను అతితెల్లగాజేయును అని ఋజువు చూచుకోండి


1 దానిని తడమండి

జిగటగా అంటుచున్న పొర తగులు చున్నదా? సహజ తెలుపును అది దాచివేయుచున్నది ఇప్పుడు బ్రష్‌తో తోమండి మెక్లీన్స్ ఆపొరను ఎట్లు పూర్తిగా తొలిగించి వేయుచున్నదో చూడండి.




2 దానిని రుచి చూడండి

మీరు సరిగ్గా చవిచూచునట్టి జలదరించే పరిశుభ్రత గల రుచి, మెక్లీన్స్‌లో వున్న మూడు చురుకైన పదార్థములు పని చేయుచున్న వనుటకు నిదర్శనం మీ పళ్లను భద్రపరచు చున్నవి, కాపాడుచున్నవి, తెల్లగా జేయుచున్నవి.




3 దానిని చూడండి

మీ చిరునవ్వుం తెలుపును చూచుటలో మీ కళ్లే మిరిమిట్లు గొలుపును! మెక్లీన్స్ టూత్‌పేస్టు మీ పళ్లను ఇంతకు ముందుకంటె ఎక్కువ అతి తెల్లగా జేయును దీనిని మీరే ఋజువు చూచుకోండి!



తెల్లదైనా లేక క్లోరోఫిల్‌తో కూడినదైనా నేడే మెక్లీన్స్‌ను వాడనారంభించండి ఇప్పుడు ధారాళంగా లభించుచున్నది

HMTP 11/P/4/61 TEL





శరణం గచ్ఛామి

విద్యార్థి —
కాఫీ శరణం గచ్ఛామి
కాపీ శరణం గచ్ఛామి
టి సి శరణం గచ్ఛామి

ఉద్యోగి —
లంచం శరణం గచ్ఛామి
జీతం శరణం గచ్ఛామి
పెన్షన్ శరణం గచ్ఛామి

వర్తకుడు —
కల్తీ శరణం గచ్ఛామి
లాభం శరణం గచ్ఛామి
మోసం శరణం గచ్ఛామి

నాయకుడు —
వేదిక శరణం గచ్ఛామి
కోతల శరణం గచ్ఛామి
ఓటుల శరణం గచ్ఛామి

చిమ్మపూడి శ్రీరామమూర్తి (సిరికొండ)

* * *

కాదేదీ చర్చ కనర్హం

రంగనాథ రామాయణ కర్తృత్వాన్ని
రంగనాథకవి కోన బుద్ధారెడ్డికి
ధారవోశాడని
కన్యాశుల్కమను నాటకము
గురజాడ విరచితము గాదని,
ఎవరో వ్రాసిన రచనలను
షేక్స్పియర్ సొంతం చేసుకొన్నాడని
కొందరు ప్రతిపాదించగా
చర్చావేదిక కాగా
తాళ్ళ సత్తెయ్యే టాల్‌స్టాయ్ అని
క్రిష్ణలంక ప్రాంతపు కిట్టే
కీట్స్ మహాకవి యని
పాతగుంటూరు షేక్ పీరా
షేక్స్పియర్ అని
నర్సరావుపేట వడ్డి వరదయ్యే-
వర్డ్స్‌వర్త్ యని
నేను ప్రతిపాదించగా
చర్చావేదిక గాకపోతుందా?


యస్ యన్ క్రొదిగడ్డ (ఎట్టులవానిపాలెం)

* * *

రసపట్టు-సిగరెట్టు

వాస్తవమగు విషయ మొకటి
వచియింపగ వలెనంటే
'పెసరట్టు - మినపట్టు' ఎండివంట
లన్నిటికంటె,
'కమ్మర్ కట్టు-రవ్వలడ్డు' తియ్యని
తినుబండారాల కంటె,
కమ్మనైంది, ఘాటైనది-గరమ్ గరమ్
సిగరెట్టే!!
కవిబుఱ్ఱకు తగినంతగ కాకను పుట్టించునది,
విద్యార్థికి పాఠాలను మెదడుకుపట్టించునది,
కార్మికోద్యోగుల కుత్సాహము
సృష్టించున
యాక్టర్లు-డైరెక్టర్లకు 'ఐడియ'
తట్టించున
సైంటిస్టుకు-ఆర్టిస్టుకు శక్తినిరెట్టించున
*గాయకశ్రేష్ఠ కంఠాలకు
రక్తిని కట్టించున
అమృతోపమానమైన అర్ధణా సిగరెట్టే
'పొగత్రాగనివా డిలలో దున్నపోతు
పుట్టు'
అనేమాట ఆకేకులకు అసహ్యమా-
ఎబ్బెట్టు
స్త్రీలకు సిగలో పువ్వులు సింగారము
తెచ్చిపెట్టు
అదేవిధిగ మగవారికి నోటిలో
సిగరెట్టే రసపట్టు

"వజ్రపాణి" (తిరుపతి)



జూల్స్ వెర్న్

భూగర్భంలోనికి సాహసయాత్ర

జరిగినకథ

ప్రొఫెసర్ లిడిన్ బ్రోక్, ఆయన తమ్ముడు కొడుకు ఆక్సెల్, వారి గైడ్ హాన్స్ వీరు ముగ్గురూ భూగర్భంలో నుంచి బయటకు వచ్చి పడ్డారు కాని భూగోళం మీద ఎక్కడ ఉన్నారో తెలుసుకొనలేక పోతారు

44

కళ్ళ తెరిచి చూసేసరికి మా గైడ్ నా బెల్టు గట్టిగా పట్టుకునిఉన్నాడు రెండవ చేతితో మా పెదనాన్నను పట్టుకునిఉన్నాడు నాకు దెబ్బలేమీ తగులలేదుకాని ఒళ్ళంతా నొప్పులుగా ఉన్నది అడుగు వెయ్యలేని స్థితిలో ఉన్నాను ఒక పర్వత చరియ మీద పడిఉన్నాను నాకు రెండు అంగ దూరంలో అగాధం ఈ అయిస్‌లాండర్ లేకపోయినట్లయితే క్రిందకుదొర్లి మరణించి ఉండేవాడిని

ఎక్కడున్నాం ? అని అడిగాడు మా పెద నాన్న తిరిగి భూమిమీదకు వచ్చినందుకు చిరాకుగా ఉన్నవాడివలె

అయిస్‌లాండర్ భుజాలు కదిలించి పూరుకున్నాడు

అయిస్‌లాండేనా? అని అడిగాడు

నై అని హాన్స్ సమాధానం ఇచ్చాడు

ఏమిటీ! కాదు అంటున్నావా? అని ప్రొఫెసర్‌గారు అరిచాడు

హాన్స్ పొరబడుతున్నాడు అని లేచి మంచున్నాను నేను

మా ప్రయాణంలో సంభవించిన అద్భుతాల తర్వాత మరొకటి మాకు ఎదురయినది ఏదో మంచు కప్పిన శిఖర చుట్టూ నిర్జీవప్రదేశాలు కనిపిస్తా యనుకున్నాను కాని నేనూ మా పెదనాన్న అయిస్‌లాండర్ ఒక కొండ చరియమీద ఉన్నాము తీక్షణమయిన సూర్యకిరణాలు మామీద పడుతున్నాయి

నా కళ్ళను నేనే నమ్మలేకపోయాను కాని నా దేహం వేడికి కాలిపోతున్నదనే విషయం కాదనలేక పోయాను పర్వత ముఖద్వారం నుంచి వచ్చేప్పటప్పటికి మా దుస్తులు సగం ఊడిపోయినాయి మామీద ఉగ్రంగా వెలుగుతున్న సూర్యుడు మాకు అనంతం రెండునెలలుగా కనిపించలేదు ఈకాంతిలో సూర్యమండలం నుంచి మేము కోరినది ఏదీ లేదు ఇప్పుడేమో సూర్యరశ్మిలో మునిగిపోతున్నాము

నా కళ్ళు ఈ వెలుగుకి అలవడ్డ తర్వాత నా భావనలో ఎద్దైనా పొరపాటు ఉండవచ్చునని జాగ్రత్తగా ఇటూ అటూ చూశాను స్పిట్‌జ్ బర్గెన్ దగ్గరకు ఉత్తర దిక్కుగా ప్రయాణం చేస్తూ ఉంటామను కున్నాను ఏది చెప్పినా వినిపించుకునే స్థితిలో లేను

—48వ పేజీ చూడండి

చదువుల్రావు


రైట్ ఇప్పుడే వెళ్ళి ఆహ్వానిద్దాం
ఆఁ కూర్చోండి ఇప్పుడే వస్తారు
ఈవిడ భర్తగారినికూడ మన ఫంక్షన్‌కి ఆహ్వానిద్దాం ఆయన ఏంచేస్తుంటాడో
ఇదిగో ఓయ్ నిన్నేనయ్యా ఈమె భర్తగారు ఏంచేస్తుంటారోయ్?
?!!!
భర్తా ఇంకెవడయ్యా నేనే ఆవిద భర్తగారిని
సత్యమూర్తి



నచ్చినభాగం

పులికంటి కృష్ణారెడ్డి

గతసంచిక తరువాత

ఆ రాత్రి ముకుందయ్య జీవితరంగంలో ఓ ముఖ్యమైన ఘట్టం. 'ఒక అవతార సమాప్తితో మరో అవతారం రూపురేఖలు దిద్దుకొనే వేళా విశేషం.' ఆవేళ సూర్యోదయంతోపాటు ఆరంభమయిన వేషమహిమ కాలక్రమేణ సాధనలో పరిణతిచెందిన రాగంలా రక్తిగట్టింది. ఆతని వ్యవహారదక్షత బాగా పెరిగిపోయింది. ఆస్తి పెంపకంపట్ల ఆసక్తి, ఖర్చుపట్ల ముభావం ముదిరిపోతున్నాయి. దినాలు గడిచిపోతున్నా పిల్లవాడి చదువుప్రసక్తి ఆమీదట రానేలేదు. ఒకరోజు నాగరత్నమ్మ ముకుందయ్యను పిలిపించి అడిగింది.

'ఏమన్నయ్యా ? మోహానుడి చదువుసంగతి ఏం చేశావు ? .... బడులన్నీకూడ తీస్తున్నట్లుంది !"

"అదే చెల్లెమ్మా ! నేనూ ఆలోచిస్తున్నాను. ఏంచేద్దామన్నా మనస్కరించలేదు."

"దీని కింతగా ఆలోచించే పనేముందన్నయ్యా ? తిరుపతిలో చేరుద్దా మనుకున్నదేగా ! అలా చేస్తే సరిపోదూ!"

"అక్కడేనమ్మా నేను సందేహిస్తూండేది. తూరుపు పడమట తెలియని పిల్లోడు. పట్నంలో గాలికి వదిలేస్తే ఏమైపోతాడో ! .... అదుపు ఆజ్ఞలు లేకుండా పట్నాల్లో కుర్రాళ్ళ చెడిపోవడం మనం చూస్తూనే ఉన్నాం !"

"అయితే చదువు మాన్పించేద్దా మంటావా ?

"రామ ! రామ !! ఎంతమా టన్నావమ్మా ! .... అలా చేస్తే ...."

ఆకాశంవైపు దృష్టిపెట్టి చేతులు జోడించాడు ముకుందయ్య. నాగరత్నమ్మ కేమీ అర్థంకాలేదు. ఒక్క లిప్తకాలం నిశ్శబ్దం !

"చూడు చెల్లెమ్మా ! నాలుగు బారల్లో మన కోటూ ఒక హైస్కూలు ఉండనే ఉంది. ఉదయం వెళ్లి సాయంత్రానికి వచ్చేయచ్చు కూడ!"

"ఏవిటేవిటి ? నాబిడ్డ దినమూ నాలుగు నాలుగు ఎనిమిది మైళ్ళ నడవాలీ ! అలాంటి కర్మ నాబిడ్డకేం పట్టిందయ్యా ! .... నువ్వు ముందు వాణ్ణి తిరపతికి పంపే ఏర్పాట్లు చూడు!"

కాస్త కటువుగానే మందలించింది నాగరత్నమ్మ.

"సరేనమ్మా ! మీ సొత్తు తింటూ మీ పంచన పడి ఉన్నవాణ్ణి. మీరు చెప్పినట్లు చేయడం నా ధర్మం. ఏదో ఉండబట్టలేక చెప్పవలసి వచ్చింది. వంశానికి ఒక్కగా నొక్కడు. కనుముం దుంటాడని...."

ఎడమచేతి మునివ్రేళ్ళ తల పుర్రెను తడిమి చూస్తూంటే సానుభూతిని వ్యంగ్యంతో రంగరించి ఒలకబోశాడు ముకుందయ్య. నాగరత్నమ్మ మెత్తబడిపోయింది. దాంతో మోహానరంగం మురిపాలమూట మూలబడింది. చదువుకోసం దినమూ ఎనిమిది మైళ్ళ నడుస్తున్నాడు. ఎప్పుడైనా ఆదివారంపూట కాస్త తీరుబడిగా కూర్చుని ఉంటే, 'ఏం నాయనా ?' అలా పొలంవైపు వెళ్లి రారాదూ !" అయ్యయ్యో ! ఆ గొడ్లు

చూడు ! ఎలా నిలువుగూటాన పడి వగరిస్తున్నాయో !' అని ముకుందయ్య మెత్తగా మందలిస్తూంటే, మోహానరంగం పొలంపనులు చూస్తున్నాడు. పశువుల మేపుతున్నాడు. అసలే అంత ధృడకాయుడు గాదు. ఎడతెఱిపిలేని శ్రమతో బాగా శుష్కించిపోయాడు. 'వూసురో' మని తిరుగుతూన్న బిడ్డను చూచి నాగరత్నమ్మ కడుపు తరుక్కుపోయేది. ఎప్పుడైనా అధవా ముకుందయ్యను అడిగితే 'చూడు చెల్లెమ్మా ! ఆ కసుగందును కష్టపెట్టాలని నాకు మాత్రం సంతోషమా ! పోనీ, ఆ తీరుగా నీ బిడ్డ చేస్తున్న పనులన్నా చెప్పమ్మా వింటాను. ఇంతకూ మంచికి రోజులు గావమ్మా ఇవి. నేనేదృష్టితో వాణ్ణి మందలిస్తున్నానో తెలుసుకోకుండా ఇలా మాట్లాడితే నేనేం చెప్పను ! .... రేపు ఈ ఇంటికి వాడే పెత్తందారు' అన్న సంగతి మరచిపోతున్నావు. కాలు కదపకుండా, కష్టం తెలియకుండా వాణ్ణి ఒక అసమర్థుణ్ణి చేయమంటే .... సరే ! నీ ఇష్టమమ్మా !!' అంటూ వెళ్లిపోతే నాగరత్నమ్మ మనస్సు 'చివుక్కు' మనేది. తనకుటుంబ శ్రేయస్సుకై, బిడ్డ ఉజ్జ్వలభవిష్యత్తుకై అన్నయ్య చూపుతున్న వ్యవహారదక్షత చూచి నాగరత్నమ్మ హృదయం కృతజ్ఞతతో తొణికిసలాడేది.

నాగరత్నమ్మ పరలోకచింతలతో, ముకుందయ్య ఇహలోక వాంఛలతో మోహానరంగం హైస్కూలుచదువులో మరో మూడు సంవత్సరాలు దొర్లిపోయాయి. ఈలోపుగ నాగరత్నమ్మ పరలోకాన్నిగురించి ఏమీ తెలుసుకోలేకపోయింది.

ముకుందయ్య ఆస్తిని కాస్త పెంచాడు. మోహానరంగం మంచి మార్కులతో స్కూలు ఫైనల్ పాసయ్యాడు. మరలా పై చదువుల ప్రసక్తి వచ్చింది.

ముకుందయ్య ఇక్కడ ఒక్క క్షణం నిలబడి ఆలోచించవలసి వచ్చింది. అతనికి ఈ కాలం కుర్రాళ్ళమీద అట్టే నమ్మకం లేదు. మోహానరంగాన్ని కాలేజి చదువులకు పంపిస్తే, కాలేజిలో [illegible] అతగా డక్కడ ఏదైనా ప్రేమ పెళ్లికి తల పడితే తాను అదే పనిగ కని సాకుతున్న తన కూతురు గతేం కావాలి ?— అన్నది అతని సందేహం ! పిట్ట బయటపడకుండా చూసుకుంటే సొత్తులో సొత్తు చేరిపోవడమే కాకుండా, కూతురి జీవితం పూలపాన్పుపై దొర్లి పోతుందన్నది— ఆతని ఆశ ! అందుకని ముకుందయ్య ఒకరోజు చెల్లెమ్మతో ప్రస్తావించాడు.

"చెల్లెమ్మా ! మోహానుడు ఒక్కగా నొక్క బిడ్డ నీకు ! కడుపు తీపి తెలియనివాణ్ణి కాను. వాణ్ణి పరాయి ఊళ్లకంపడం .... నా కంతగా నచ్చలేదమ్మా ! అందులో వాడు చదివి ఉద్యోగాలు చేసి ఊళ్లేలబోయేది మాత్ర మేముంది ? దేవుడిచ్చిన కాస్తో కూస్తో ఆస్తిని అనుభవిస్తూ కుటుంబ వ్యవహారాలు చూసుకోవడానికి అంతో యింతో చదువుకొన్నాడు. ఇంటిపట్టున ఉండి ..."

'నమస్కారమండీ ! ముకుందయ్యగారూ !' అన్న పిలుపుతో ఆతని వాగ్ధోరణి ఆగిపోయింది. ఇద్దరూ గుమ్మంవైపు చూసేసరికి ఆ ఊళ్లో హైయరు ఎలిమెంటరీ స్కూలు హెడ్మాస్టరు 'అప్పావు పిళ్ల' చిరునవ్వుతో లోనికి వస్తున్నాడు. తొట్రుపడుతూ లేచి నాగరత్నమ్మ నమస్కరించింది. ముకుందయ్య సాదరంగా ఆహ్వానించి అతన్ని కూర్చోబెట్టాడు.

"అప్పచెల్లె అన్నదమ్ముడు ఏదో దీర్ఘంగా ఆలోచిస్తున్నట్లుందే !"

కంటి అద్దాలు సవరించుకొంటూ ముందుగా హెడ్మాస్టరు గారే సంభాషణ కదిపారు.

"ఆ ! ఏముందిలెండి ? మోహానుడు పదవ తరగతి పాసయ్యాడు గదా! తరువాత ఏమి చేయడమా అని !" —ముకుందయ్య సమాధానం పలికాడు.


"ఓహో ! అలాగా !! అయితే రొట్టె విరిగి నేతిలో పడ్డట్టే !" మాట అంటూ నిండుగా నవ్వేశారు అయ్యవారు. ఆతని ప్రవర్తన అంతు పట్టక నాగరత్నమ్మ ముకుందయ్య ఆశ్చర్యములో పడి తేరుకొనేసరికి మరలా ఆరంభించారు.

ముకుందయ్యగారూ ! నేను వచ్చిన విషయాన్ని గురించే మీరూ మాట్లాడుతూండడం చాలా సంతోషించదగ్గ సంగతి. చూడండి ! పాఠశాలకంతటికీ మొదట వచ్చిన తన కుమారుణ్ణి చూచి నరసయ్య కాని ఈనాడు బ్రతికిఉంటే ఎంత సంతోషపడేవాడో మాటలతో చెప్పలేను. మోహానరంగం, చాలా బుద్ధిమంతుడు. సుగుణాలఖని. పుట్టింది ఒక్కడైనా ఈ వంశానికే వన్నె దెస్తాడు. ఏ పరిస్థితుల్లో గూడ వాడి చదువును ఆపుచేయవద్దండి !"

తన నిశ్చితాభిప్రాయాన్ని వెలిబుచ్చి బదులు కోసం నిరీక్షిస్తున్నాడు పంతులుగారు. నాగరత్నమ్మ 'ఏమి చెప్పడమా ?' అని అన్నయ్య వైపు చూస్తూంది. ముకుందయ్య ఆలోచనలో పడ్డాడు.

నారింజకాయ మీద ఒక చీమను వదిలితే అది ముక్కుకు సూటిగా పయనిస్తే బయలుదేరిన

39—వ పేజీ చూడండి



దైవజ్ఞపాతూరి శ్రీరామమూర్తి

27-4-1962 శుక్రవారము మొదలు

3-5-1962 గురువారము వరకు

మేషం :

(అశ్వని, భరణి, కృత్తిక 1 పా.)

మీరు నిర్వహించే పనులలో అనుకూల వాతావరణం కనుపిస్తుంది. కలహప్రసంగాలు రాగల అవకాశా లున్నవి. కాని, మీ ఆదాయానికి అభ్యంతరం ఏర్పడదు. ఇతరుల అధికారానికి మీ మనస్సు అంగీకరించక పోవటంవల్ల వృత్తిలో శ్రమను సహించవలసివస్తుంది. కుటుంబంలో శుభదాయకమైన సమయం. మీ బంధుమిత్రులను గురించిన ఆదుర్దా అధికమవుతుంది. తరచు సంచారము, దేహశ్రమతో కూడిన పనులు తటస్థపడుతవి. ఇంతకుముందు కన్నా మీ ఆరోగ్యం మేలుగా ఉంటుంది. ప్రస్తుతం ఎవ్వరినీ నమ్మలేక పోతారు. మీ ధనాన్ని లాభదాయకమైన కార్యములకు ఉపయోగించగలుగుతారు. వారం రెండవభాగంలో ధనయోగవృద్ధి, సంఘంలో గౌరవవృద్ధి. విలువగలవస్తువులు కొంటారు. పిల్లలకు అనారోగ్యం.

* * *

వృషభం :

(కృత్తిక 2, 3, 4 పా, రోహిణి, మృగశిర 1, 2 పా.)

సుఖం లేకపోయినా ఫలితం పొందగల సమయం అధికారులవల్ల మేలు పొందగలుగుతారు. వృత్తి వ్యాపారాలలో మీ ధర్మాన్ని నిర్వహించగల అవకాశాలు కూడివస్తవి. మొదటి నుంచి ఆఖరు వరకు ఒక మాటమీద నిలబడగలుగుతారు. ఖర్చులు, బంధు విరోధము ఇవి మాత్రము తప్పక పోవచ్చు. సాహసంతోకూడిన పనులకు సమయం కాదు. మాటలతో కాలక్షేపంచేయటానికి వచ్చే మనుష్యులను చల్లగా వదలించుకొనటం అవసరం. నూతన వస్త్రాలు, విలాస వస్తువులు కొంటారు. వారం చివరలో జీర్ణకోశాలలో బాధ కనిపి వస్తుంది. డబ్బుకు సంబంధించిన లెక్కలలో పొరపాట్లు రాగలవు. నౌకరుల వల్ల అనుకూలత ఉంటుంది. ప్రయాణాలు లాభదాయకంగా జరుగుతవి. 29, 30 తేదులలో సంతోషవార్తలు వృత్తిలో గౌరవ స్థానం. అధికారుల మైత్రి.

గ్రహస్థితి

మేషంలో సూర్యుడు, మేష వృషభాలలో బుధుడు. వృషభంలో శుక్రుడు, కర్కాటకంలో రాహువు, మకరంలో శని కేతువులు, కుంభంలో గురువు, మీనంలో అంగారకుడు, మకర, కుంభ, మీన, మేషాలలో చంద్రుడు.

* * *

మిథునం :

(మృగశిర 3, 4 పా, ఆరుద్ర, పునర్వసు 1, 2, 3 పా.)

ఏపనీ ముందుగా నిర్ణయించుకొనటానికి వీలు కాదు. వృత్తి ఉద్యోగాలలో కలహకారణాలు ఏర్పడుతవి. పెద్దమనుష్యులు మీకు అనుకూలంగా మాట్లాడుతారు. కాని, తగు విధంగా సహాయం చేయలేకపోతారు. చిన్న చిన్న పనులలో పొరపాట్లు చేసి క్రమంగా సర్దుబాటు చేసుకొంటారు. శుభ కార్యాలకై ఖర్చులు పెరుగుతవి. మీ పరిస్థితులను అర్థం చేసుకొనకుండా మిమ్ములను నిష్ఠురంగా మాట్లాడేవా రుంటారు. పిల్లల ఆరోగ్యం సరిగా యుండదు. మీ కార్యక్రమాలు జరుగుచున్నట్లు కనిపిస్తవి. కాని, ఒకదాని కొకటి సంబంధం కనుపించదు. అలసట, చిరాకు అధికమవుతవి. వారం రెండవభాగంలో ఆదాయం బాగుంటుంది. క్రొత్తవారిని నమ్మి మీ డబ్బు పోగొట్టుకోవద్దు. 27, 28 లలో అపవాదులు కష్టవార్తలు.

* * *

కర్కాటకం :

(పునర్వసు 4 పా, పుష్యమి, ఆశ్లేష)

అన్నివిధాలా శుభప్రదమైన కాలం వ్యవహారాలలో మీ మాటకు విలువ లభిస్తుంది. ఏ పని ప్రారంభించినా సక్రమమైన పద్ధతులలో కొనసాగి పదిమందిలో గౌరవం పొందగలుగుతారు. ఆస్తి వృద్ధి ప్రయత్నాలు సంపూర్తికావు. డబ్బు ధారాళంగా ఖర్చు చేయవలసి వస్తుంది. మీకు ఇష్టంలేని విషయాలలో బంధువుల వత్తిడివల్ల ప్రవేశించవలసి వస్తుంది. వారం ఆరంభంలో కన్నా రెండవభాగంలో మీ శక్తి సామర్థ్యాలకు తగిన అవకాశాలు లభిస్తవి. విద్యావంతులతో పరిచయం లభిస్తుంది. క్రొత్త వ్యాపారాలలో అనుభవం సంపాదించ గలుగుతారు. దక్షిణదిక్కు నుంచి శుభ లాభ వార్తలు తెలుస్తవి. దైవ కార్యాలలో పాల్గొంటారు. 1, 2 తేదులలో వస్తువులు పోగొట్టు కొనటము, ఇతరుల నిమిత్తం శ్రమ.

* * *

సింహం :

(మఖ, పుబ్బ, ఉత్తర 1 పా.)

మీరు ఎవరి క్షేమంకోరి శ్రమచేస్తూ ఉంటారో వారే మిమ్ములను వ్యతిరేకిస్తారు. ధనాదాయం బాగానే ఉంటుంది. కాని, ఇతర ఆలోచనలవల్ల సుఖం అంతగా లభించదు. బాహ్య ఆడంబరం బాగుంటుంది. ఇతరులవద్దనుంచి రావలసినడబ్బుకు పేచీలుపడవలసి రావచ్చు.

పిల్లల ఆరోగ్యం సరిగా చూచుకొనండి. ఇంతకు ముందు చాలాకాలంనుంచి శ్రమపడి ఎదురు చూస్తున్న ఫలితం అనుకూలిస్తుంది. అధికారులతో తగాదాలురాకుండా చూచుకొనండి. వృత్తిలో అభివృద్ధి నిమిత్తం చేసే ప్రయత్నాలు వాయిదాపడుతూ పోతవి. అన్నివిషయాలలోను మీ రహస్యాన్ని కాపాడుకొనండి. శుభ పుణ్య కార్యాలు జయప్రదంగా జరుగుతవి. ఎదురు చూస్తున్న వార్తలు ఆలస్యంగా అందుతవి. 30, 1, 2 తేదులలో వ్యవహారాలలో చిక్కులు, మనశ్శాంతి తక్కువ.

* * *

కన్య:

(ఉత్తర 2,3,4 పా, హస్త, చిత్త 1, 2 పా.)

ఈ సమయంలో ఇతరులతో కలిసి చేయు పనులు అంతగా రాణించవు. డబ్బు ఖర్చుచేసి కూడా మాట దక్కించుకోలేకపోతారు. ఎంత ఆలోచించినా ముందు పనులకు మార్గం తోచదు. పట్టుదలతో మీ కార్యక్రమాలను కొంతవరకు సాగించగలుగుతారు. సాధ్యమైనంతవరకు కలహాలకు, సాహసకార్యాలకు దూరంగా ఉండటం అవసరం. డబ్బురాబడి ప్రోత్సాహకరంగా తోచదు. వారాంతంలో శుభకార్య ప్రయత్నాలు అనుకూలిస్తవి. పెద్ద పెద్ద వ్యాపారాలకు సంబంధించిన ఆలోచనలు మిమ్మలను ఉత్సాహ పరచినా పూర్తిగా ఫలించేవరకు నమ్మటానికి వీలు కాదు. అత్యుష్ణంవల్ల దేహబాధలు కలుగగల అవకాశా లున్నవి. సంఘంలో గౌరవం లభిస్తుంది.

* * *

తుల:

(చిత్త 3, 4 పాదాలు, స్వాతి, విశాఖ 1, 2, 3 పాదాలు)

ఒకప్రక్క గౌరవం లభిస్తున్నట్లే కనుపిస్తుంది. శ్రమ మాత్రంఅధికం, ధనరూపంలో ఫలితం సాధారణం. మీచేత ఖర్చు చేయిస్తూ మీకు సహాయం చేస్తున్నట్లు నటించేవారుంటారు. భగవంతుని అనుగ్రహంవల్ల మీ కార్యక్రమాలలో పోటీ, ఆటంకాలు తొలగిపోయి ఒక స్తిమితానికి రాగలుగుతారు. ప్రయాణాలు సుఖంగా జరుగుతవి. వెనుకా ముందు చూడకుండా ధైర్యంతో మీ సమర్థతను వినియోగించుకొని జయం పొందగలుగుతారు. బంధుమిత్రుల హాస్యప్రసంగాలను అంతగా పట్టించుకొనతగిన సమయం కాదు. పిల్లల మూలంగా ఆనందం లభిస్తుంది. వారం చివరలో మంచివారి సలహా, సహాయము లభిస్తవి. సంఘకార్యాలలో పాల్గొంటారు. 29, 30 తేదులలో కార్యసిద్ధి, వృత్తిలో ఉత్తమస్థితి.

* * *

వృశ్చికం:

(విశాఖ 4 పాదం, అనూరాధ, జ్యేష్ఠ.)

గ్రహబలం బాగున్నది. మీ విరోధులు ఎన్ని ఆటంకాలు కలిగించినా చివరకు కార్యం సాధించగలుగుతారు. ఎదురు చూస్తున్న వార్తలు సకాలంలో చేరకపోవటంవల్ల ఆందోళన కలుగుతుంది. అందువల్ల ఏవిధంగాను ఇబ్బంది ఉండదు. మామూలు క్రియాకలాపాలు మాత్రమే కాకుండా క్రొత్త మార్గాలలో మీ కీర్తి ప్రతిష్ఠలను వృద్ధి చేసుకొన గలుగుతారు. కుటుంబంలో జరిగే కార్యకలాపాలలో ఇంతకుముందున్నటువంటి ఆందోళన చాలవరకు తగ్గిపోతుంది. మీకు కావలసిన పద్ధతిలో ఆహారాదిసౌకర్యాలు అమరకపోవచ్చు. అందువల్ల ఆరోగ్యం లోపించే అవకాశా లున్నవి. సాటివారిలో ఉన్నతస్థితిని పొందగలుగుతారు. సమర్థులయినవారి సహాయం లభిస్తుంది.

* * *

ధనుస్సు:

(మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1 పా.)

ఈవారం అనేక సందర్భాలలో అధికారము, అవకాశము ఉన్నా మనకెందుకులే అనే నిస్పృహ తోచటంవల్ల ఏపనీ సాగదు. అలాగని విశ్రాంతిగా యున్నట్లు కనుపించదు. జీర్ణకోశాలలో బాధ తోస్తుంది. ధర్మకార్యాలను వాయిదా వేసుకొంటారు. సంఘంలో పేరు ప్రతిష్ఠలు, ఆడంబరము పెరుగుతవి. కాని, అందువల్ల ఎదటివారికి గాని, మీకు గాని, ఏవిధంగానూ ప్రయోజనం కనుపించదు. డబ్బును చాలాభాగం ముందు ముందు లాభించే వ్యాపారములవంటి వాటి మీదను, వస్తువులమీదను వినియోగించగలుగుతారు. మీరు ముందు యోచించకపోయినా ఏ సమయానికి తగిన సమాధానం ఆ సమయానికి చక్కగా చెప్పగలుగుతారు. మీకు ఆశను కలిగించేవారేగాని, ఆదుకొనేవారు దొరుకరు. 2, 3 లలో కలహాలు, భయసూచన.

* * *

మకరం:

(ఉత్తరాషాఢ 2, 3, 4 పా, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పా)

"చూచీ చూడనట్లు, వినీ విననట్లు" అనే సామెతను ఆచరణలోపెట్టటం అవసరం. ధనసంబంధమైన చిక్కులు తొలగిపోతవి. వ్యవహారరంగంలో మీమాట నెగ్గుతుంది. కొన్ని సమయాలలో దండగపడుతున్నామని తెలిసినా నమ్మి పని జరుపుకోవలసిన అవసరం కలుగుతుంది. కుటుంబ సమస్యలు సులభంగా తీరే మార్గం తెలుసుకోగలుగుతారు. మీ ఆరోగ్యం, కుటుంబంలోనివారి ఆరోగ్యం కూడా సంతృప్తికరంగా ఉంటుంది. ఇండ్లు, భూములు మొదలైనవి మరమ్మతు చేయటం పనులకు అనుకూలమైన సమయం. ఇతరులకు వ్రాసే ఉత్తరాలలో నిష్కర్షగా వ్యవహరించవలసివస్తుంది. వారం రెండవభాగంలో మీ ఆలోచనలు ఆకస్మాత్తుగా ఫలిస్తవి.

* * *

ఈ వారము ధరలు

బంగారు ధర, వారం రెండవ భాగంలో పెరిగే అవకాశా లున్నవి. వెండిధర తేజీలో నిలకడగా ఉంటుంది. ప్రత్తిధర తగ్గుతుంది. నూలు ధర వారం ఆరంభంలో మందీ వచ్చి 1, 2 తేదులలో పెరిగే అవకాశా లున్నవి. నూవులనూనె ధర మందీలో నిలుస్తుంది. వేరుశనగ నూనెధర వారం ఆరంభంతో తేజీ, చివరలో మందీ, వేరుశనగపప్పు ధర తేజీలోనే ఉంటూ అకస్మాత్తుగా తగ్గే సూచన లున్నవి.

కుంభం:

(ధనిష్ఠ 3, 4 పా, శతభిషం, పూ. భాద్ర 1, 2, 3 పా.)

అప్పుడప్పుడు కొంచెం నిరుత్సాహం తోస్తున్నా ధైర్యంతో పనులను సాగించగలుగుతారు. మీ ముఖ్య స్నేహితులకు మీకు మధ్య కలహాలను లేవతీయ గలవా రుంటారు. "కరవమంటే కప్పకు కోపం, విడవమంటే పాముకు కోపం" అన్నట్లు మీ స్థితి ఏర్పడుతుంది. ఎటు తప్పించుకోవటానికి అవకాశం లభించదు. రుణభారంనుండి బయట పడగలుగుతారు. మీ వృత్తి ఉద్యోగాలలో తోటివారి సహాయసంపదలు లభిస్తవి. ఈ సమయంలో ఎదటివారి మాటను సరిగా అర్థం చేసుకొనకుండా తొందరపడి మాట్లాడవద్దు. ఏపని తలపెట్టినా అందుకు కావలసిన సన్నాహాలు సరిగా అమరకపోవటంవల్ల ఏదోవిధంగా పూర్తిచేయవలసివస్తుంది. 29, 30 లలో అనారోగ్యభయం, దైవకార్యాలు.

* * *

మీనం:

(పూ. భాద్ర 4 పా, ఉ. భాద్ర, రేవతి.)

ధనం ధారాళంగా రాగల సమయం. తలచిన పని నిరాటంకంగా పూర్తి అవుతుంది. పై అధికారులతో నయము, భయము రెండు ఉపయోగించి మాట్లాడవలసివస్తుంది. వృత్తి వ్యాపారాలలో భయం తొలగిపోతుంది. అయితే మిమ్మలను వినియోగించుకున్నవారు మీ విలువకు తగినట్లు ప్రతిఫలం ఈయలేకపోతారు. కుటుంబంలో ఎవరికో ఒకరికి అనారోగ్యం చేస్తూ ఉంటుంది. వాహనాలు, భూములు మొదలైనవి లాభించే అవకాశా లున్నవి. ఒకరిని నమ్ముకుని ఆరంభించిన పని ఏదీ జరుగదు. నోటితో మాట్లాడుతూ నొసలుతో వెక్కిరించేరకం మనుష్యులు తటస్థపడతారు. జాగ్రత్తగా యుండటం అవసరం. ★

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక
సర్క్యులేషన్ అత్యధికమైనది!

మీ బిడ్డ
ఆ 9* మందిలో ఒక్కతా
— ఆమె వలె?



✽ అఖిలభారత దంత వైద్యసంఘముచేత జరుపబడిన పరిశోధన
10 మంది బడిపిల్లలలో 9 మంది పనుచిగుళ్ల వ్యాధులవల్ల బాధ
పడుచున్నారు. దానిని వారెరుగరు అని బుజువుపరచినది!
ఎరుగకపోవుట కొన్ని సమయాలందు ప్రమాదమే
కాని పనుచిగుళ్ల బాధల సందర్భంలో మాత్రం కాదు. వాటివల్ల పళ్లు
పోవుట, కడుపు బాధలు అనారోగ్యం సంభవించవచ్చును.
మీ పిల్లల పనుచిగుళ్లను కాపాడండి!
వారి పళ్లను శుభ్రపరచుట మాత్రమే కాదు
గిబ్స్ ఎస్ ఆర్ టూత్‌పేస్టు
మీ పళ్లను మెరిసే తెల్లగా మందువల్లు శుభ్రపరచుచూ
మీ పనుచిగుళ్లను గట్టిగాను ఆరోగ్యముగాను
వుంచుతుంది గిబ్స్ ఎస్ ఆర్ లోనే సోడియమ్
రిసినోలియేట్ వున్నది ఇది పనుచిగుళ్ల బాధలను
పోగొట్టుటకు, వాటిని నిరోధించుటకు, దంతవైద్యులు
వాడే ఔషధపదార్థము అది నోట్లోవుండే క్రిముల
హానికరమైన చర్యను తొలగించి పనుచిగుళ్లను
గట్టిగావుంచి నెత్తురుకారకుండా నిరోధించుతుంది

ఎస్ ఆర్ లోగల ప్రత్యేకరుచియే మీకు నిదర్శనం!
సోడియమ్ రిసినోలియేట్ మీ పళ్లను పనుచిగుళ్లను
గుణవంతంగా కాపాడుచున్నదని మీకు తెలుపుచున్నది.

GSR.3-X52 TL

లండన్ యందలి ది అండ్ డబ్లియు గిబ్స్ లిమిటెడ్ తరపున భారతదేశంలో తయారుచేయబడినది.

కథ కాని కథ

వోయ్ రామారావు

(...ందటి బహుమతి)

...క్కంటి వాటాలో ఒక... అద్దెకు దిగారు. వారికి ...బ్బాయి ఒకడున్నాడు. ...రామారావు. నేను ...ాట్లాడాలని, "ఎస్‌వోయ్ ...వూ! ఇటురా" అని పిలి... వాడు నా పేరు వోయ్ ...వు కాదండి, ఎస్ రామా... అమాయకంగా అనగానే ...ఇది విని ఘొల్లుమన్నారు.

...ప్రకాశరెడ్డి, (జమ్‌షెడ్‌పూర్)

*   *

తికమక

(...ండవ బహుమతి)

...జు కాలేజి తెరిచారు. ...ందరూ క్లాసులో ప్రవే... మా క్లాసులో లెక్చరర్ ... అటెండెన్స్ మొదలు ... విద్యార్థులు అటెండెన్స్ ...రు. తర్వాత మధ్యలో ... అని, వెనువెంటనే అవ...కె. అన్నాడు క్లాసంతా ...ంది. లెక్చరర్ తికమక ...అర్థము చేసుకుని, నెంబర్లు ...రంభించాడు.

"జలంశ్రీ" (పాకాల)

నా దగ్గర లేదు!

(రెండవ బహుమతి)

అవి మా బాబాయి తాలూకా ఆఫీసులో పనిచేసే రోజులు. తాలూకాఫీసులో గందరగోళం మనకందరికీ తెలిసిన విషయమే. ఆఫీసు నిండా ఎక్కడ చూచినా కాగితాలుంటాయి కాని మనక్కావలసిన ఫైలు దొరికాలంటే బ్రహ్మప్రళయం. ఏదైన ఫైలు కావాలంటే మా బాబాయి ఆఫీసరు ఒక కాగితం మీద ఆ ఫైలు పేరు వ్రాసి బంట్రోత్తుకిచ్చేవాడు వాడు ఆఫీసులో ఉండే ఉద్యోగస్థులందరికి చూపించి ఆ ఫైలు ఎవరి దగ్గరైన ఉందో లేదో కనుక్కునేవాడు. కాని గుమాస్తాలందరు ఆ ఫైలును వెతక్కుండానే ఆఫీసరు పంపిన కాగితం మీద నా దగ్గర లేదు, అని వ్రాసి పంపేవారు. ఇలా ఉండగా మరల ఒకనాడు ఆఫీసరు వద్దనుం ఒక కాగితం వచ్చింది. సరే మామూలుగా వ్రాసినట్లే దానిమీద కూడ అందరు 'నా దగ్గర లేదు' అని వ్రాశారు. తిరిగి ఆ కాగితం ఆఫీసరు దగ్గరకు పోయింది అప్పుడు అర్థమైంది ఆఫీసరు గారికి తన ఆఫీసులో అందరు సోమరులైనట్లు. అందరి దుమ్ము దులిపేశారా రోజు తీరా చూస్తే టీ పార్టీకి రమ్మని ఆఫీసరు వ్రాసపంపిన కాగితం మీద ఇందరూ నా దగ్గర లేదు అని వ్రాశారట

భూపతి రామాంజనేయులు, (కర్నూలు)

*   *   *

తాతా - పోలీసు


(రెండవ బహుమతి)

కొన్ని నెలల క్రితం నేను సినిమాకు వెళ్ళాను అప్పుడొక చిన్న సంఘటన జరిగింది.

లైట్లన్నీ ఆర్పేశారు ఆచీకటిలో నాముందు ఒక 'ముసలాయన' చుట్ట వెలిగించాడు "సినిమా హాలులో పొగత్రాగరాదని తెలియదా కాబోలు పాపం?" అనుకున్నాను ఇంతలో ఒకపోలీసు ఆ తాతకు ముగ్గురు మనుష్యుల అవతలకువచ్చి అక్కడనుండి 'యేమయ్యో తాతా?' అని పిలిచాడు. తాతకు ఆ చీకట్లో ఆ కేక పోలీసుదని తెలియలేదు. 'చుట్ట కాల్చుకోవటానికి 'నిప్పు' యవరో అడుగుతున్నా' రనుకుని తాత చుట్ట వున్న చెయ్యిచాపుతూ. "ఇదిగో నయ్యా త్వరగా అంటించుకొని ఇవ్వు" అన్నాడు. పోలీసు అలాగె నిలబడిపోయాడు ఇక మా చుట్టప్రక్కల వున్నవాళ్ళంతా గొల్లుమనవ్వేశారు ఆ పోలీసు తేరుకొని తాతను గబగబ అవతలకు తీసుకుపోయాడు.

అల్లూరి వరప్రసాదరావు (బి. కొండేపాడు)

బుజ్జిరాజు



ఆనంద్ మేడమెట్లమీద ఆగిపోయి, అక్కవంక చూశాడు.

"ఔను—తప్పదు" అందామె.

"హ్హా—తప్పదు" అని గొణిగాడు అతను.

"అవును-తప్పడానికి వీల్లేదు—ఎందుకు తప్పాలి? ఏవిటాభయం నీకు?" అందామె దగ్గరగావున్న బల్ల గుద్దుతూ.

ఆనంద్ బుర్రగోక్కుని, మేడదిగి వచ్చాడు. అతనిముఖంలో కరుణరసం ఉట్టిపడింది.

"అక్కా, ప్లీజ్ —నాకు బొత్తిగా భయం. పైగా—వచ్చేవాళ్ళందరూ కొత్త. నాకు నాలిక దురుసు ఎక్కువ. ఎందుకిలా ఏడిపిస్తావ్—ఏదో—నాలుగురోజులుండి, పోదావనివస్తే—అందుకనే — నాలుగేళ్ళనుంచీ, రాలేదు నేను—" అన్నాడు.

ఆమెలో, కరుణరసం ఉప్పొంగలేదు. చప్పగా నవ్వేసింది. "ఆహా! భయంట. దురుసుట. బొత్తిగాట ఏవిటేవిటో మాట్లాడుతున్నాడయ్యా—ఒరేయ్! నీ చేష్టలన్నీ నాకు తెలీవనుకోక, కాలేజీలో చదివేరోజుల్లో నీ అల్లరులూ, గోలా, ఆడపిల్లల......

"......చార్జీలు" అన్నా డతను అడ్డొస్తూ.

"చాలా, అయితే—పైకెళ్ళి—బుద్ధిగా ముస్తాబయి మరీరా" అందామె.

"మరదే వద్దన్నది—మీరు చక్కగా పార్టీ చేసుకోండి, నే నల్లాల్లా తిరిగొస్తాను—ఏం?"

"వీల్లేదురా— నీ కీ పార్టీ యిష్టంలేదనీ, మీ బావగారు ప్రొఫెసరు అవ్వడం నీ కిష్టంలేదని చెప్పు. మళ్ళీ అడగను" అందామె ఆఖరి అస్త్రాన్ని ప్రయోగిస్తూ.

ఆనంద్ చప్పబడ్డాడు.

"హా—హద్దీ-పైకెళ్ళి, ముస్తాబయి గమ్మునరా! అన్నట్టు ఆ పార్టీకి చాలామంది ఆడవాళ్ళు కూడా వస్తారు. వూ—వూ-తెమ్పలు—"అందామె తొందర చేస్తూ.

"మరే—మరే!" అంటూ ఆనంద్ మేడమీది





వెళ్ళి, మరో పావుగంటలో తిరిగివచ్చాడు.

అందామె అదిరిపడింది.

"ఏవయ్యింది" అన్నా డతను మిగిలిన రెండు మెట్లూ దూకేస్తూ.

"నా ముఖవయ్యింది—ఆ చొక్కా ఎక్కడిదిరా బాబూ" అంది నుదురుమీద తేలిగ్గా కొట్టు కుంటూ.

"వాట్—ఈ చొక్కావా—నాదే, మనసొంతం—మొన్ననే కొన్నాను—యింకా, రంగెన్నా వెలవలేదు—కావలసొస్తే చూడు" అంటూ చొక్కా ఘనత చాటాడు.

"సర్సరెలే—ఆ చొక్కా, మీ పూరెళ్ళక తొడుక్కుని పూరేగుదుగాని గాని "స్టైకిరా" అంటూ ఆమె గబగబా మేడెక్కింది. ఆనంద్ అక్కను అనుస రించాడు. ఆమె తమ్ముని బట్టలు పెట్టంతా వెతికి, "ష్" అంది—గమ్ముసలేచి, అలమరా తెరిచి, లోపల తగిలించుకున్న ఓ షర్టు తీసి యిస్తూ, "వూ—ఆలాగూ బావుంది—ఈ చొక్కా వేసుకో గమ్మున రా! నాకు బోలెడు పనుంది" అంటూ చొక్కా తమ్ముడి చేతులో పెట్టి వెళ్ళిపోయింది.

"చిత్తం—ఉత్తరువు" అంటూ ఆనంద్ పాత చొక్కా విప్పి, కొత్త చొక్కాలో చేతులూ, తలా దూర్చాడు. ఇంతలో శేఖర్ వచ్చాడు. వస్తూనే గమ్మున సిద్ధం అయిపోవాలనే ఉద్దేశ్యంతో చొక్కా విప్పి బోయే ప్రయత్నంలో సగంవరకూ వచ్చి, ఆనంద్ని చూసి, "ఏవోయ్! ఏప్టి—అనుకున్నట్టే వచ్చావు—అందరూ కులాసావేనా" అన్నాడు చొక్కాలోంచి.

"ఆహా! మీ దయ" అంది అవతలి చొక్కా కిందకి దిగుతూ.

"కానియ్, కానియ్! ఆలస్యం మీ అక్కయ్య ఒప్పదు" అంది అవతలి చొక్కా సొంతంపైకిలేస్తూ.

"ఆ—అన్నట్టు—బావగారూ— మీ అనుమతి లేకుండా, మీ చొక్కా తొడుక్కున్నాను. ఏం చేస్తాం! మీ భార్యగారైన మా అక్కగారి ఆజ్ఞ—నా మేటిడు బట్టలూ నచ్చలేదు" అన్నాడానంద్. చొక్కా సొంతం తొడిగేసుకుని, తన తప్పేంలేదన్నట్టుగా.

శేఖర్ చిన్నగా నవ్వి, ఆనక ఫక్కున నవ్వాడు.

"బాగా చెప్పావ్—మగాడు గుట్టుగా వుండా లంటే, ఆ యింట్లో ఆడమాట చెల్లాల్సిందే—నా మటుకు నేను—మీ అక్కలా చెప్తే అలా విం టాను—అందాకా ఎందుకు—మొన్న నోరోజు—పొద్దున్న తొమ్మిదింపావుకి వో గీతగీసి, యిది దాట ద్దండీ అంది—అంతే—ఆవేళ కాలేజీకి శలవుపెట్టి గీతవతల కూర్చున్నా" అన్నాడాయన తల దువ్వు కుంటూ.

"అవును—మంచిదే" అన్నాడు ఆనంద్.

"అన్నట్టు—ఏవేయ్! ఆనంద్ నీ పెళ్ళి గురించి మీ అక్కకి అట్టే శ్రద్ధ లేకపోడం ఏవిటి? విన్నలా వదిలేసింది" అన్నాడు శేఖర్.

ఆనంద్ పగలబడి నవ్వేశాడు.

"ఏవండోయ్! బావగారూ! ఏ అమ్మాయినన్నా సిఫార్సుచెయ్యబోతున్నారేవిటి? మా అక్క వప్పు కోవాలి—ఆమాటకొస్తే—అందుకేనా కింకా పెళ్ళి కాలేదు" అన్నాడు.

"బాగా చెప్పావు" అంటూ శేఖర్ డ్రస్సింగ్, పూర్తి చేసుకున్నాడు. ఇద్దరూ కలిసి మేడ దిగి

హృదయాంతరంగంలో

కిందికి వచ్చేసరికి సుశీల—ఫలహారాలు, పానీయాలూ, పళ్ళు—తోటలోకి పట్టించుకు వెళుతోంది.

"ఎరుపుచొక్కా తొడుక్కున్న—నీ అసలు తమ్ముడెలా వున్నాడు?" అన్నాడు ఆనంద్ టంచనుగా నిలబడుతూ. సుశీల అతనికేసి నిశితంగా చూసి, "బ్రహ్మాండం—ఎటొచ్చీ—ఆ బెల్టు కొంచెం పక్కకి జరుపు—ఆ వాగుడు మానేస్తే—మరీ బ్రహ్మాండం" అంది.

"హా సుశీలా— అన్నీ రెడీయేనా—" అన్నాడు శేఖర్ దగ్గర్లోఉన్న ప్లేటులో పదార్థం కొంత స్వాధీనపరుచుకుంటూ. సుశీల ప్లేటునూ, అతని చేతుల్లో పదార్థాన్నీ లాక్కుని, "ఆ—చెప్పేదేవిటి—చేసేదేవిటి—అవతలవాళ్ళొచ్చే టయిమయ్యింది—పదండి—గార్డెను మీకు తోచినట్టుందో లేదో తూద్దురుగాని" అంది.

"పదండి" అనుకుని, ముగ్గురూ గార్డెనులోకి వచ్చారు. చక్కనితోటలో క్రోటను మొక్కల మిధ్య మధ్య—కుర్చీలూ—టేబుళ్ళూ వేశారు. పార్టీ సరంజామంతా ఒక చోట పెట్టారు. ప్రతి టేబులు మీదా తెల్లని యిస్త్రీ బట్టలువేశారు. తతంగం పూర్తయిన తర్వాత—నర్వర్లు వెళ్ళిపోయారు.

అది నవీనపద్ధతికన్నా, నవీనమైన పార్టీ—అతిథులకు మర్యాదకోసం ఒడ్డించేవారిని, ఇంటివారూ, అయినవారే, అందరి చుట్టూ తిరిగి, అన్నీ అందిచ్చాలని సుశీల సంకల్పం. ఆమె సంకల్పానికి, అతను బలం—తమ్ముడు చేదోడు.

శేఖర్—కుర్చీలనీ, టేబుళ్ళనీ, నిశితంగా చూసి, డిగ్రీలు సరిచేశాడు. కోణాలు సరిచూశాడు. మరో కోణంలో ఆనంద్‌ని చూశాడు. చప్పున ఓ అయిడియా వచ్చింది.

"ఏవోయ్ ఆనంద్—చక్కా—ఎంచక్కా పెళ్ళికొడుకులాగ ముస్తాబయ్యావు—ఇక్కడికి చాలామంది అందమైన ఆడపిల్లలు వస్తారుస్మీ—కొంపదీసి, ఎవరినన్నా ప్రేమించినా, లేక— ప్రేమింపజేసుకున్నా ప్రమాదం—మీ అక్క ప్లాను పాడైపోతుంది" అంటూ రివ్వున వచ్చి, ఆనంద్ భుజం తట్టాడు. వెనువెంట ఫక్కున నవ్వేశాడు.ఆనంద్ కూడా నవ్వేడు.

"ఛ—నేను పెళ్ళాడబోయే అమ్మాయిని ముందు మా అక్క ప్రేమించాలి—ట. వెనక—ఆవిడగారు—నాకు చూపించి—ప్రేమించ్చై—అని సలహాయిస్తుంది—నా అంతట నేను ప్రేమిస్తే—ప్చ్—లాభంలేదు" అన్నాడు అక్కవైపు చూస్తూ.

"అవునవును—మావాడి పెళ్ళాం ముందర నాకు నచ్చాలి—అవును" అందామె తృప్తిగా.

"ఆ—నచ్చుతుందిగానీ—ఏర్పాట్లన్నీ అయినట్టేగా—ఐస్‌క్రీం—బాదంఫీర్—రెడియేనా — పనివాళ్ళుండకూడదన్నావ్—నాకేం అన్నీ నువ్వే చూసుకోవాలి' అన్నాడు శేఖర్—తనదేం లేనదన్నట్టు.

ఇంతలో బయట కారాగింది. ముగ్గురూ కలిసి గేటు దగ్గరకు వెళ్ళారు. కారులోపలకు వచ్చింది. కారులోంచి, వృద్ధదంపతులు దిగారు. "రండి—రండి" అంటూ భార్యాభర్తలు వారిని ఏక కంఠంతో ఆహ్వానించారు.

"మేమే (మొదలనుకుంటాను" అంటూ ఆయన సందడిగా నవ్వేశాడు. శేఖర్ ఆనంద్‌ని ఆయనకూ, ఆయన్ని ఆనంద్‌కూ పరిచయం చేశాడు.

"హలాగో—బాగా పెద్దవాడివయ్యావోయ్" అన్నాడాయన—అతన్ని చిన్నప్పుడు చూడకపోయినా—పెద్దయిన విషయం తప్పుకాదనేభావంతో. అనేసి గొల్లున నవ్వేసి, "మేమిలా కూర్చుంటాం—మీ పనులు కానివ్వండి—అబ్బాయి—మీతో మాట్లాడుతూ వుంటాడు-" అన్నాడు. అబ్బాయి ఆనంద్ అదిరిపోయాడు. శేఖర్, సుశీలా నవ్వుకుంటూ వెళ్ళిపోయారు. ఆనంద్, "ఇప్పుడే వస్తా" అంటూ వాళ్ళని వెంబడించి, "ఏం మాట్లాడను, నా ముఖం—అంతా కొత్త" అంటూ కణిగాడు. శేఖర్ నవ్వి, "ఆయనకి—లైబ్రరీలంటే తగని ప్రేమ—వాటిని గురించి మాట్లాడు" అన్నాడు.

"నయమే! యింకా—నేను లైబ్రరీనికాదు. లేపోతే నన్నూ ప్రేమించి పారేసివాడనవూట" అనుకుంటూ, ఆనంద్—తన కర్తవ్యాన్ని నెరవేర్చడానికి ప్రొఫెసరు రామనాథంగారి పక్కన కూర్చుంటూ, "నాకు—నామటుకు—నాక్కు లైబ్రరీలంటే పిచ్చి అభిమానంస్మండి"అనేశాడు. రామనాథంగారు బన్నులా ఉబ్బిపోయాడు.

"ఇసీ! అయినా—యిప్పుడా స్థితి ఏవుందోయ్. -ఆనాటి లైబ్రరీలు వేరు—యిప్పుడుప్రతిదానికీ, డబ్బు చెల్లించాలి—డబ్బు కడితేగాని—తావు లేదు. పాతికలో యిరవైలూను. వచ్చే జీతం నూరు దాటరు.......ఉదాహరణకి చూడు.....అసలు మన హిందూదేశం ఆర్థికంగా......యింకా యిప్పుడిప్పుడు నయం ...ఉదాహరణకి చూడు.....

ఆనంద్ వినడం మానేసి, చాలా సేపయ్యింది. పొడిగా అక్కడక్కడమాత్రం వినబడుతూ వచ్చాయి. చివరి మాట విని, "చూశాను" అన్నాడు లయగా—అనేసి, చూశాడు—చూసి ఉలిక్కిపడ్డాడు. ఆనంద్ గాక, శేఖర్, సుశీలలు కూడా చూసి, ఎదురెళ్ళి—"యింతాలస్యమా—చూడు ఎంతసేపయ్యిందో — యింకా ముందొచ్చి—పనిలో సహాయం చేస్తావనుకున్నాను. రా—రా" అంటూ ఏక కంఠంతో 'ఆమెను' ఆహ్వానించారు.

"ఎవరీ మోహనాంగి" అనుకున్నాడు ఆనంద్.

మోహనాంగి, ఆకుపచ్చ అంచుకల, తెల్లక్రేప్ చీరా, పచ్చ వెల్‌వెట్ రవికా ధరించింది. చక్కని, నల్లని, తాచుపామువంటి జడ వయ్యారంగా వూగిసాడుతోంది.

"ఏం చెయ్యను—మా నాన్నగారు-యిప్పుడే వస్తానని—ఇప్పుడొచ్చారు—" అంటూ ఆమె తన పక్కనున్న తండ్రిగారిమీద నెపంతోసేసింది.

"అవును" అన్నారు తండ్రిగారు.

"ఆ—ఆ—రా అమ్మాయ్—నువ్వు లేక—ఈ గార్డెనంతా వెలవెలపోతోంది—" అంటూ రామనాథం గారు హాస్యం చేశారు.

"ఆమెను పరిచయంచేస్తే బావుణ్ను" అంది ఆనంద్ మనస్సు—తాడెత్తున—ఎగురుతూ.

"ప్చ్" అని నిస్పృహ చెందాడు.

శేఖర్ ఆనంద్ దగ్గిరకొచ్చి—"ఏవోయ్—ఈవిడ పేరు ఉష—మొన్ననే ఎమ్మెస్సీ పేసయి, డెమాన్

(స్నే)టరుగా చేరింది. నా శిష్యురాలు, మీ అక్కకి అప్పురాలూ—'' అంటూ పరిచయంచేసి ఆనంద్‌ని కూడా ఆమెకు పరిచయం చేశాడు.

''నమస్తే! మీపేరు మీ అక్కగారిద్వారా విన్నాను కానీ, చూడ్డం యివాళదాకా పడలేదు'' అందామె చేతులు రెండూ కలిపి.

''నమస్తే'' అన్నాడు ఆనంద్—మూర్ఛపోయి లేచి—

పార్టీకి రావలసినవాళ్ళు వచ్చేలాగా— కబుర్లలోకి దిగారు. సుశీల, ఉష పక్కన కూర్చుని ''మీ తమ్ముడు'' అంటూ ప్రారంభించింది. ఆనంద్ ఓరగా ఆమెవేపు చూశాడు. అక్క చెపుతున్న ప్రతీ మాటనూ శ్రద్ధగా వింటూ, కిలకిలా, ఆరోగ్యంగా నవ్వుతూ ఊ కొడుతోంది.

''ఉష—ఆహా—ఎంచక్కని పేరు—బహుశా ఉషఃకాలం—యింత నిర్మలంగా వుంటుందేమో'' అనుకొని సూర్యోదయాన్ని—యిటీవల చూడనందుకు ఆనంద్ నొచ్చుకున్నాడు.

ఇంతలో—అయిన ఆలస్యానికి—క్షమార్పణలు చెప్పుకుంటూ, ఓ లారీడుమంది వచ్చారు. బిలబిలమంటూ, కిలకిలమంటూ, 'పదపద'మంటూ— సందడి చేస్తూ—రెడీగావున్న కుర్చీల్లో కూర్చున్నారు. పార్టీ ప్రారంభమయ్యింది. చక్కని (రేడియో!) సంగీతం-తగుస్థాయిలో వినిపిస్తోంది. ఉష కూడా లేచి, అయినవారి తరపున వచ్చిన వారికి మర్యాదలు చెయ్యడానికి పూనుకుంది. ఆనంద్ ఉవ్వెత్తు ఉత్సాహంతో ప్లేట్లూ, కప్పులూ, గ్లాసులతో సంబరపడుతూ-వీరహారం చేశాడు. తింటూ, తింటూ, పార్టీ గొప్పదనాన్ని—ఆపేక్షనీ, పద్ధతినీ, శేఖర్-అదృష్టాన్నీ సుశీల నెమ్మదితనాన్నీ, ఆనంద్‌నీ—కలిపి మెచ్చుకున్నారు - వచ్చినవారు, ''ఇంకా యిలాటి పార్టీలు కావాలన్నారు'' తినమరిగినవారు.

సుశీలా, శేఖర్‌ల బలవంతంమీద, శ్రోతల, ఉత్సాహంతోసిపారెయ్యలేక, ఉష కమ్మని గొంతెత్తి (తల దించుకునే!) వో తియ్యని పాట పాడింది.

''హద్భుతం'' అన్నారు చప్పట్లతో—శ్రోతలు.

''పావనం బాయె నా జన్మ'' అనుకున్నాడు ఆనంద్, పాటతో కరిగి, తిరిగి, ఘనీభవిస్తూ. అంతలో గమ్మునలేచి, పరుగునవెళ్ళి, వో బాదంఫీర్ గ్లాసుతో—తిరిగొచ్చి — ''పుచ్చుకోండి'' అంటూ టేబులుమీద పెట్టాడు.

''థాంక్స్'' అంటూ ఆమె పక్కనున్న తండ్రిగారు దాన్ని స్వాధీనపరుచుకుని, తాగడంలో నిమగ్నులైపోయాడు.

ఆనంద్ నీళ్ళు కారిపోయాడు.

ఉష—నవ్వాపుకోలేక, ఫక్కుమంది

పార్టీ ముగిసింది. బ్రేవుమంటూ అందరూ తమ తమ అభినందనలు శేఖర్ దంపతులకు చెప్పి, ''వస్తాం'' అంటూ వెళ్ళిపోయారు.

''వస్తానండీ'' అంది ఉష నమస్కారం పెడుతూ.

''రండి'' అన్నాడు ఆనంద్—వెళ్ళడం యిష్టం లేక

''రావాలంటే వెళ్ళాలిగా'' అందామె నవ్వుతూ.

''పాయింట్'' అనుకున్నాడు ఆనంద్.

''రేపు రావాలిస్మీ''—అంది సుశీల.

''ఆహా'' అంది ఉష. అనేసి, తండ్రితో వెళ్ళిపోయింది

* * *

పక్కమీద-ఆనంద్-తిరగా బోర్లా-పడ్డాడు. పడలేక-లేచాడు. లైటువేసి, ''పక్కమీద ముళ్ళేవైనా వున్నాయో!'' అని చూశాడు—లేవు......మరి......

''ఉష'' అందతని మనస్సు.

''ఆహా—ఆ పిల్లను ప్రేమించేశావు కదటే ఓమనసా'' అనుకున్నాడు ఆనంద్.

''ఉష'' అందతని మనస్సు.

''ఆహా—ఎంత మంచిపేరు! ఎంత యిది!.... రేపు తెల్లారుతూనే లేచి, సూర్యోదయాన్ని ఉషఃకాలాన్నీ—కలిపి చూడాలి. అని నిశ్చయించుకున్నాడు. త్వరగా నిద్రపోవాలి—అనుకుని—మంచంమీద పడుకుని, కళ్ళు మూసుకున్నాడు-ఉష రూపం అతని కళ్ళ ఎదురుగా నాట్యం చేసింది. కిలకిల నవ్వింది—

.....ఆనంద్ ఉలిక్కిపడ్డాడు—మళ్ళీ ఆమె రూపం నవ్వింది—పక్కమీంచి లేచాడు. ''ఔనా? నిజమా!''

జ్యోతిష్కుడు! ''మీకు నల భయ్యేళ్లు వచ్చేవరకు సుఖం అనేది ఉండదు.''

అతడు (ఆదుర్దాగా) : ''ఆ తరువాత?''

జ్యోతిష్కుడు : ''ఆతరువాత కష్టాలకు అలవాటు పడిపోతారు.''

వి. రామమోహన్ (గుంటూరు)

అనుకున్నాడు—అవునో, కాదో తేలలేదు—ఆలోచిస్తూ నిద్రాదేవత వడిలోకి—బాధగా—జారిపోయాడు.

* * *

అనుకున్నట్టుగా—ఆనంద్ ఉషఃకాలం చూడనూలేదు, చూడనందుకు విచారించనూలేదు. నీరసంగా వెళ్ళి, కాఫీ-టేబుల్‌ముందు కూర్చున్నాడు

''ఏరా, అలా వున్నావ్'' అంది సుశీల తమ్ముని వాలకం చూసి.

''ఏంలేదు'' అన్నాడు ఆనంద్ కాఫీకప్పు తనవైపు లాక్కుంటూ.

''ఏం లేకపోవడం ఏమ్‌—ఆపిల్లను చూస్తూనే, మీవాడు లుంగ చుట్టుకుపోయాడు—నే నప్పుడే అనుమానించాను'' అంటూ శేఖర్‌వచ్చిఉఆనంద్ భుజం తట్టి, ''ఏవోయ్!అవునా అన్నాడునవ్వుతూ. సుశీలకూడా నవ్వి, ''ఏరా —ఔనా'' అంది. ఆనంద్ నవ్వలేదు—కుర్చీలోంచి లేచి, మౌనంగా మేడఎక్కి వెళ్ళిపోయాడు. శేఖర్ నొచ్చుకున్నాడు.

''సుశీ—ఏం? నే నన్నమాట లతనికి—కష్టం కలిగించాయంటావా?—ఏదో ఉషారుకోసం అన్నాను. తప్పుపట్టుకున్నాడేమోనంటావా''అన్నాడు బిక్కచచ్చి. సుశీల తల గోక్కుంది ఆమె కేమీ, తట్టలేదు.

''ఎబ్బెబ్బే—అదేంకాదండి!—రాత్రి దాకా బాగానే వున్నాడుకదా— ఏమయ్యిందో! నే వెళ్ళి కనుక్కొస్తానాగండి'' అంటూ మేడమీదికి వెళ్ళి తిరిగొచ్చేసింది.

''ఏమన్నాడు?'' అన్నాడు శేఖర్ ఆత్రంగా

''తనమనస్సు బాగులేదట—'' అంది సుశీల. తమ్ముని ప్రవర్తన ఆమెలోకూడా నిరుత్సాహాన్ని నింపింది.

శేఖర్ నిరుత్సాహంగా స్నానపానాదులు గావించుకుని, భోజనంచేసి కాలేజికి వెళ్ళిపోయాడు.

* * *

శ్రవణానందంగా — చిలుకవచ్చి—''కిక్—కిక్'' అని నాలుగుసార్లు కూసి, టైము నాలుగయ్యిందనిచెప్పి గూట్లోకి వెళ్ళిపోయింది. గడియారం ముళ్ళు మరో పావుగంటతేడా చూపేసరికల్లా ఆనంద్ మేడదిగ వచ్చాడు. సుశీల అతనిరాక గుర్తించి, తన గదిలోంచి యివతలకొస్తూ, ''ఎక్కడికిరా'' అంది

''అలా పార్కుకి—'' అన్నాడు తను క్లుప్తంగా.

''పార్కు కెందుకు? మీబావ ఒచ్చాక—బీచ్‌కి వెళదాం—ఆయనొచ్చే టైమవనే అయ్యిందిగా'' అందామె భయపడుతూ.

''లేదు—నేను వెళ్తున్నాను—వీలుంటే—అటునుంచి బీచికి వస్తాను'' అని అతను వెళ్ళిపోయాడు సుశీల అతనిప్రవర్తనలో ఆంతర్యం గ్రహించలేకపోయింది. ఇంతలో శేఖర్‌వచ్చాడు. నవ్వుతూనే ఆనంద్ విషయం అడిగాడు. చెప్పగా విన్నాడు.

''సరెలే—మనస్సులో వున్నది—బయటికి రాకెక్కడికిపోతుంది?'' అన్నాడు సాలోచనగా.

''అవును—మనం బీచికి వెళ్తాం—అటునుంచి వీలుంటే వస్తానన్నాడు'' అందామె.

* * *

బీచ్‌లో నానాజాతి — సమితిని చూసుకుంటూ నడుస్తున్న ఆనంద్‌కి—శేఖర్ గొంతు వినపడింది. తలతిప్పి చుట్టూ చూశాడు.

''ఆనంద్—ఇక్కడ'' అని అరుస్తూ శేఖర్ పరుగునవచ్చాడు. ఆనంద్ అతను వస్తున్నవైపు చూశాడు. చూసి ఉలిక్కిపడ్డాడు. ఈలోగా— శేఖర్‌వచ్చి రావోయ్! నీకోసమే చూస్తున్నాం — అన్నట్టు నీతో వోవిషయం చెప్పాలని పొద్దున్నించీ అనుకున్నాను—పొద్దున్న కాఫీలదగ్గర ఎదోతమాషాకి అన్నాను—నువ్వంత బాధపడతావనుకోలేదు— నాదితప్పేలే — మీఅక్కయ్యకూడా నన్ను కేకవేసింది'' అన్నాడు నొచ్చుకుంటూ.

ఆనంద్ తలఎత్తి బావగారి ముఖంవంక చూశాడు శేఖర్ కళ్ళల్లో బాధ స్పష్టంగా కనుపించింది. ''ఎబ్బె — మీరన్నది తప్పేంలేదు — నాకు ఏదో వేరే విషయాలమీద మనస్సుబావులేదు—అంతే— పదండి'' అంటూ—బావగారిని అనుసరించాడు

''ఏరా, యింత ఆలస్యం చేశావు'' అంది సుశీల

''ఏంలేదు'' అన్నాడు తను ఏవనాలోతెలీక.

ఒక్కక్షణం నిశబ్దం రాజ్యంచేసింది. నిశబ్దాన్ని భరించలేక, భంగంచెయ్యలేక, శేఖర్ తలగోక్కున్నాడు. సుశీలకూడా అదేపనిచేసి, ''ఏం ఉషా, యిందాక ఏదో చెపుతున్నావు, అంతలోనే మానేశావు'' అంది.

హృదయాంతరంగంలో

ఇసకలో ముగ్గులు వేస్తున్న ఉష ఉలిక్కి పడింది కులాసాకా కబుర్లు చెపుతున్న ఆమెకు ఆనంద్ రాక అంతరాయం కలిగించింది. కాని సమాధానం ఏమనిచెప్పాలో తెలీక, తలచిన్నగావూపి, వూరుకుంది

ఉషకన్నా ఎక్కువగా—ఆనంద్ కి అక్కడ కూర్చోడం అవస్తయ్యింది లేకపోయినా బాగుణ్ణు అనుకున్నాడు. కొంచెం అసింటాజరిగి, చేతులురెండూ వెనక్కు ఆనించి, తలఎత్తి నీలాకాశంవంక చూడడం ప్రారంభించాడు.

ఇసకలో గీసిన గీతలన్ని చెరిపి, మళ్ళీగీయటం ప్రారంభించిన ఆమెకు—ఆనంద్ చేతులు కనబడ్డాయి ఎడంచేతికి — రిష్టువాచీ—వాచీపైన చేతికి.. ...

గాయం!!!!

"ఔను—గాయం"—అనుకుందామె మనస్సులో.

ఆనంద్ చేతులు దులుపుకుని లేచి, "మీరు మాట్లాడుకుంటూ వుండండి—నేనాలా వెళ్ళి—బటాణీలూ, గ్రటూ కొనుక్కొస్తాను" అంటూ వెళ్ళిపోయాడు. శేఖర్ భార్యకేసి చూశాడు. ఆమె తలవూపింది అతను లేచినుంచుని, "సుశీల అలా కెరటాలదాకా వెళదాం—వస్తావా—" అన్నాడు. సుశీలలేచి నించుంటూ — "నీకు భయంకధా, యిక్కడేకూర్చో—వాడొచ్చేలోగా — మేంవచ్చేస్తాం ఏం?" అని ఉషతోచెప్పి, భర్తతో వెళ్ళిపోయింది.

ఉషభారంగా నిట్టూర్చింది. ఆమె మనస్సు గతాగతాల మధ్య ఉగిసలాడింది. ఇంతలో ఆనంద్ వచ్చి—" ఏరీ, వీళ్ళు" అని మనస్సును ప్రశ్నించుకున్నట్టు అడిగాడు.

"అలా కెరటాలవైపు వెళ్ళారు" అందామె ముక్తసరిగా.

ఆనంద్ కి ఎంచెయ్యాలో తోచక, అలాగే నిలబడిపోయాడు. ఉష పక్కన యిసుక గుప్పెట్లోకి తీసుకుని, కుప్పగా పోయసాగింది. ఆనంద్ అలా బొమ్మలా నిలబడేవున్నాడు.

"కూర్చోండి—నించోమని ఎవరూ అనలేదు" అందామె

ఆనంద్ ఉలిక్కి పడ్డాడు.

"కూర్చోండి" అందామె. జనాంతికంగా.

ఆనంద్ కూర్చున్నాడు. ఆమె గొంతు సవరించుకుంది

"సుశీలతమ్ముడు, శేఖర్ బావమరిదీ అంటే ఎవరో అనుకున్నాను—మీరన్నమాట! బాగా మారిపోయారు—" అందామె ఆనంద్ సిళ్ళు నమిళాడు. చేతిలో పొట్నంజారి, నేలమీద పడింది.

"అవును" అన్నాడు చిన్నగా

దూరాన్నుంచి, చూస్తున్నశేఖర్, భార్యకేసి చూసి, "చూశావా, వాళ్ళిద్దరికీ ఏదో యిదివరకే పరిచయం వుందన్నమాట"—అన్నాడు. సుశీల తలవూపింది.

"తెల్లారేలోగా, విషయం ఏమిటో కనిపెట్టలేమంటావా—పద. వెళ్ళి కూర్చుందాం" అంటూ భార్యతో చెప్పాడు. ఇద్దరూకలిసి వాళ్ళవద్దకు వెళ్ళారు. ఆనంద్ తను తెచ్చినవన్నీ అక్కకి ఇచ్చాడు.

మరో కాస్సేపు కబుర్లు చెప్పుకుని, యింటికి బయ ల్దేరాథు

* * *

రాత్రిభోజనా లయ్యాక—ఆనంద్ అక్క దగ్గరకు వెళ్లి—"అక్కా—నాకు మనసేం బావుండ లేదు. రేపు వూరెళ్లిపోదా మనుకుంటున్నాను" అన్నాడు. ఆమె కొయ్యబారి పోయింది. ఆమె పథకం భగ్నమయ్యింది అంత పట్టుపట్టి తమ్ముణ్ణి పట్టుపట్టి రప్పిచ్చిన కారణం—నెరవేర కుండానే అతను వెళ్లిపోతున్నాడు ఎలా .... ఏం చెయ్యాలి ...."

"అదేవిట్రా" అందామె ఏవనాలో తెలిక.

"ఏవీలేదు—నా మనస్సు బాగులేదు—నన్ను బాధపెట్టక—మళ్లీ— మళ్లీ వస్తాను" అన్నాడు మళ్లీ రాను—అన్నట్లున్నాయి ఆ ముక్కలు. సుశీ లకి ఏంచెయ్యాలో, ఎలా నచ్చచెప్పాలో, ఎందుకు నచ్చచెప్పాలో తోచలేదు.

"ఒరే! ఆనంద్—అలా కూర్చో—నీతో ఒక సంగతి చెప్పాలి" అంది

ఆనంద్ తలఎత్తి అక్కముఖంవైపు చూసి, తల దించుకుని, సోఫాలో కూర్చున్నాడు ఆమె ప్రారంభించింది

"—ఒరే, ఆనంద్—నాన్నా, అమ్మా—ఎలాగూ లేరు—యిక—నాకు నువ్వూ, నీకు నేనూ ఉన్నాం— నీ ఖర్మం వచ్చినట్లు యిన్నాళ్లూ తిరిగావు నేను కాపరానికి వచ్చిన, అమ్మా నాన్నా పోయిన—యీ ఆరేళ్లలో ఒక్క రోజైనా—నాతో కలసి మాట్లాడే తీరుబడి నీకు దొరకలేదు సరే! ఆ చదువేదో— చివరికి అయిపోయిందనుకో— కానీ—ఎన్నాళ్లని— నువ్విలా ఉంటావు—అమ్మా, నాన్నా గనక ఉంటే — నిన్నిలా ఉండనిస్తారా—యీపాటికి ఒక ఇంటి వాణ్ణి చెయ్యరూ — వాళ్ళు లేరు గనుక—ఆ బాధ్యత నామీద ఉంది నీ పెళ్లి యీ ఏడాదిలోనే చేసెయ్యాలని నేనూ, వారూ నిశ్చయించుకున్నాము — —నిన్నదాకా అంత ఆనందంగా, కులాసాగా ఉండి, ఉన్నట్టుండి—యిలా మారిపోయావు వెళ్లిపోతా నంటున్నావు—నిన్ను వెళ్లద్దనే హక్కు నాకు లేదు. నీ ఆస్తి నీది, నీ బతుకు, దాని హక్కు కూడా నీదే—కానీ, నీ అక్కగా—నేను బతిమాలుతున్నా" అంటూ ఆమె ఆవేశంతో ఆగింది ఆమె కళ్లవెంట జలజల నీళ్లురాలింది

"అక్కా—నిన్ను బాధించను—నన్ను క్షమించు— నన్ను వెళ్లనీ" అనేసి, లేచి చకచకా—తన రూము వైపు వెళ్లిపోయాడు తలుపువార నిలబడి, అక్కా, తమ్ముళ్ల సంభాషణ విన్న శేఖర్—నిరసంగా, నిస్పృహగా నిట్టూర్చి—రూములోకి వెళ్లాడు

* * *

మర్నాడు కాఫీ లయిన వెంటనే ఆనంద్ లేచి "నే నలా బజారువెళ్లి యిప్పుడే వస్తాను" అన్నాడు

"ఆనంద్— కారు తాళాలు టేబులుమీ నున్నాయి. కారు తీసుకెళ్లు" అన్నాడు శేఖర్ నయపడుతూ

ఆనంద్ వెళ్లిన పావుగంటకి ఉష వచ్చింది. ఆమెను చూడగానే — సుశీలకు పంచప్రాణాలు లేచి వచ్చినట్టయింది. "రా—ఉషా— నీ విషయమే అనుకుంటున్నాం" అంటూ కప్పులో కాఫీ పోసి, ఆమెకు అందించింది "ఔనౌను" అన్నాడు శేఖర్ లయగా

కాఫీ లయ్యాక—ముగ్గురూ మేడమీదికి వెళ్లి— కబుర్లు చెప్పుకోడం ఆరంభించారు. కాస్సేపు అయ్యాక—సుశీల అసలు విషయంలోకి వచ్చింది.

ఉష భారంగా నిట్టూర్చింది

"చెప్పనా" అంది

"ఆ చెప్పమనేగా" అన్నారు దంపతులు.

"చెప్తాను—కానీ—మీకు తెలియదని అనుకోను—" అంటూ ఆమె ప్రారంభించింది.

"—ఆ—అన్నట్టు—ముందు కొన్ని ప్రశ్నలు అడుగుతాను" అంది.

"ఇంకా అక్కడే నుంచున్నావేం మొద్దులాగ! కదుల్తావా లేదా?" శామ ఎదుట నుంచున్న బిచ్చగాణ్ణి వల్లభరావు కసిరాడు.

"ఎందుకండీ అంతకోపం! మీరు ఇదివరకే మొదటి లక్ష సంపాదించి రెండో లక్షకోసం తంటాలుపడుతుంటే, నేనుఇప్పుడు ఆ మొదటి లక్ష కూడ బెట్టాలని ప్రయత్నిస్తున్నా అంతేగా తేడా. "బిచ్చగాడు" మర్యాద ఉట్టిపడేలా సమాధానం చెప్పాడు.

విశ్వేశ్వరయ్య, (హైద్రాబాదు)

"అడుగు ఏమిటవి?" అంది సుశీల. "మీ తమ్ముడు బెజవాడలో కొన్నాళ్ళ చదివాడు కదూ"

"ఔను—చాలాకాలం ఆ ఊళ్లోనే ఉన్నాడు"

"ఔను—యూనివర్శిటీ — అతన్ని ఒక సంవత్సరం డిబార్ చేసింది కదూ"

"ఆ — ఔననుకుంటాను" అంది సుశీల ఆలోచిస్తూ

"ఔను—యూనివర్శిటీ — డిబార్ చెయ్య డానికి కారణం నేనే!"

"ఆ!!" అన్నారు దంపతులు ఆశ్చర్యంతో

"నేను కారణం—అవడానికి కారణం కూడా మీ తమ్ముడే!" అంది ఉష అంటూ కారణం వివరించింది

"ఆ!" అన్నారు దంపతులు ఏవనాలో తెలీక.

"అవును అనాటి పోలికలు మీ తమ్ముడిలో అసలు లేవు. అందుకే వెంటనే, గుర్తుపట్టలేక పోయాను" అందామె.

"అంటే—నీలో కూడా పోలికలు లేవన్నమాట— అందుకే మావాడూ గుర్తుపట్టలేదు" అంది సుశీల

"అయి ఉండవచ్చు."

మరో కాస్సేపు మాట్లాడుకున్నాక—"భోజనా లయ్యాక—మా నాన్నగారు మిమ్మల్ని రమ్మన్నారు" అని చెప్పింది

"ఏం? ఈ సంగతి చెప్పావా?" అంది సుశీల.

"లేదు ఎవ్వరితోనూ చెప్పలేదు. చెప్పను కూడా" అంటూ ఉష శలవుతీసుకుని వెళ్లి పోయింది.

"బావుంది మిస్టరీ" అంది సుశీల నిట్టూరుస్తూ

"మనబ్బాయి చేష్టలు—కేశవీధులూ పారాయి— ప్— అనుకున్నట్టుగా ఒక్కటి అవటంలేదు" అన్నాడు శేఖర్ కుర్చీలో నీరసంగా వెనక్కు వాలుతూ.

* * *

భోజనా లయ్యాక, సుశీలా, శేఖర్లు బయ ల్దేరి ఉష యింటికి వెళ్లారు. ఉష తండ్రి గుమ్మంలోనే ఎదురువచ్చి "అరెరె! మీరిలా వచ్చారా—వస్తారొస్తారని చెప్పినా అది వినకుండా మీకోసం వెళ్లింది—ఆనందేదీ" అన్నాడు.

"ఆ—మా యింటి కెళ్లిందా" అంది సుశీల.

"అవును — వచ్చేస్తుందిలెండి — కూర్చోండి" అన్నాడు ఆయన.

సుశీల భర్తవైపు చూసి, "ఇప్పుడే వస్తాం— ఉషవస్తే—కూర్చుని ఉండమనండి" అని చెప్పి వెనక్కు బయలుదేరి వచ్చారు. కారు దిగి, లోపలకు వెళ్లే సరికల్లా ఎవరూ కనిపించలేదు. మేడ ఎక్కి వెళ్లే సరికి (పెరటి వైపున) ఆనంద్ రూములోంచి అతని గొంతు వినపడుతోంది. భార్యాభర్తలు మెల్లిగా పక్కగదిలోకి వెళ్లి నిలబడ్డారు

"అవును" అంది ఆనంద్ గొంతు

". అవును అనాడు నేను రౌడీనే, దానికి ఫలితం అనుభవించాను-కాలేజీలో చదివే రోజుల్లో —అల్లరిమూకలు మేపుతూ—వాళ్లచేత అల్లరి చేయిస్తూ, కనపడిన ఆడవాళ్లనంతా ఏడిపిస్తూ— ఆనందిస్తూ - గడిపాను—నిన్నూ బాధపెట్టిన మాట నిజమే! దానికి నువ్వు అందరిలాగ వూరోకోలేదు. ప్రిన్సిపాలుతో రిపోర్టు ఇచ్చావు. కోపంతో ఆనాడు నువ్వెక్కిన రిక్షా బోల్తా కొట్టించాను- దాని ఫలితమే — నుదుట పాపిట దగ్గరున్న మాయని మచ్చ ఆనాడు సైకిలుమీంచి నేను పడి—తెచ్చుకున్న—మచ్చ యిదిగో యీ చేతిమీద శాశ్వతంగానే ఉంది నిన్నలా చేసినందుకు ఫలితం డిబార్ అయ్యాను సరి—అవన్నీ తెలానాడు అనవ సరం గౌరవంగా బతుకుతున్నా మా అక్క బావలకి—నీకూ — నాలాంటి వాడు వద్దు. నేనీ రాత్రి మెయిల్లో వెళుతున్నాను" అంటూ ఆనంద్ ఆగాడు. ఆయాసంతో రొప్పసాగాడు.

ఉష తేలిగ్గా నవ్వింది.

"అనవసరంగా ఎందుకంత నోరు శోష పెడ తారు? నేను మిమ్మల్ని ఏమీ అనలేదు. గతాన్ని గుర్తు తెచ్చిందే మీరు—మీ రాక ....

హృదయాంతరంగంలో

విషయం గ్రహించిన శేఖర్-దంపతులు చప్పుడు కాకుండా, మేడ దిగి కారు చేరుకుని, వెళ్లి పోయారు.

వెనువెంటనే ఉషకూడా వెళ్లింది. ఆనంద్ జుట్టు బాధగా రేపుకుని, కుర్చీలో కూలబడ్డాడు.

గడియారం ఠంగున ఒంటిగంట కొట్టింది. శేఖర్, సుశీలా వచ్చారు. సమస్యా పరిష్కారం అయి పోయింది. సుశీలలో నూతన ఉత్సాహం వచ్చింది. తన ఎత్తు ఫలించింది. అంతా సవ్యంగానే జరిగింది

* * *

"అక్కా—యీ రాత్రి మెయిల్లో నేను వెళుతున్నాను" అన్నాడు ఆనంద్.

అక్క మళ్లీ వెనకటి స్థితిలోకి వచ్చింది

"వాళ్లేరావూర్కే—అడిగేవాడు లేకపోతే—సరి కాళ్లు విరగ్గొడ్తా—వెధవ కూతలు కూస్తే" అంది.

ఆనంద్ హడలిపోయాడు.

"అవును. రాకరాక వచ్చావు. అప్పుడే వెళ్తానంటే—ఉండేందుకుగాను, కాళ్లు విరకొట్టబుద్ధేస్తుంది" అన్నాడు శేఖర్ నవ్వుతూ.

అక్కా, బావలహాస్యం-ఆనంద్‌కి నచ్చలేదు."

"విన్నో విషయం అడగాలిరా—అంది వస్తుకుంటేగానీ కదలడానికి వీల్లేదు" అందామె.

"ఏవిటది ?"

"అదే-నీ పెళ్లి విషయం-అది తేలితే కాని, వెళ్లడానికి వీల్లేదు."

ఆనంద్ బాధగా నవ్వాడు.

"హ్హా—పెళ్లి—అలాటి అదృష్టం నాలాటి వాడికి, నన్ను కట్టుకునే అదృష్టం మరొక అమాయకురాలికి—వద్దు" అన్నాడు.

"ఏడిశావ్. నీకెందుకు—నేను వో సంబంధం చూశాను—నువ్వు ఒప్పుకోవాలి."

"బావుంది" అన్నా డతను.

"అదే-బావుంటుందనే గదా, చెప్పేది, మన ఉష లేదూ—ఆ అమ్మాయిని రా—వాళ్ల నాన్న—ఆపిల్ల ఒప్పుకున్నారు" అందామె.

ఆనంద్ ఉలిక్కిపడ్డాడు.

"అవునోయ్ ! నిజం" అన్నాడు శేఖర్.

"నువ్వు నిజంగా అడిగావా—అడిగితే నవ్వులపాలై ఉందువు" అన్నాడు నిస్పృహగా

"ఛీ—నిజంగా అడిగాను—అన్నీ చెప్పింది. నీ కభ్యంతరం లేకపోతే-తనకు యిష్టమే అని చెప్పింది." అంది సుశీల తమ్ముని భుజంమీద చేయి వేస్తూ.

"అవునోయ్ !" అన్నాడు శేఖర్ లయగా.

"నిజంగానా !" అన్నాడు ఆనంద్ ఆశ్చర్యంగా.

"అవునురా—ఆపిల్ల హృదయం ఎంత మంచి దనుకుంటున్నావు-ఎంతటి హాలాహల్నాన్నయినామింగి చిరునవ్వు నవ్వుతుంది."

"అవును" అన్నాడు శేఖర్.

"అవును. హృదయాంతరంగాల్లో ఉండేవి గ్రహించడం కష్టం అనుకున్నాడు ఆనంద్.

"మాట్లాడవేం" అన్నారు దంపతులు.

ఏం మాట్లాడగలడు ?

ఛోటు చేరుతుంది. కాబట్టి భూమి గుండ్రంగా ఉంటుందని ముకుందయ్య నమ్ముతాడు. కాబట్టే మోహనరంగం ఎటు తిరిగినా తన కాళ్ళ వద్దకు రాగలడన్న నమ్మిక మేర్పడింది. దీనికి కారణం— సప్త సముద్రాల కవతల నో జీవిగడ్డ! ఆ గడ్డ మీద ఓ మర్రిమాను. ఆ మ్రాని తొఱ్ఱలో పంజరం. ఆ పంజరంలో నో చిలుక. ఆ చిలుక ప్రాణంలో మాయల ఫకీరు ఆయువుపట్టులా కాకపోయినా తన ఇనప్పెట్టెలో భద్రంగా ఉంది విలునామా! ఇంతదూరం ఆలోచించిన ముకుందయ్య, 'సరేనండీ! పంతులుగారూ! తెలివిగా చదువుకొంటానంటే వద్దనడ మెందుకు? అలాగే చదివిద్దాం!' అని అంటూ 'ఏమంటావ్ చెల్లెమ్మా!' అని చెల్లెమ్మ వైపు తిరిగాడు. సత్తెకాలపు మనిషి నాగరత్నమ్మ మాత్రం ఏమంటుంది? 'సరే!' నని తలూపింది. హెడ్మాష్టరు సంతోషంతో వెళ్ళిపోయాడు.....

మోహనరంగం తిరుపతి ఆర్ట్సు కాలేజీలో ఇంటర్మీడియేటు తరగతిలో చేరిపోయాడు. కొడుకును వంటరిగా వదలి ఉండలేక నాగరత్నమ్మ కూడ తిరుపతిలోనే కాపురం పెట్టింది. కలిసివచ్చే కాలానికి ఏ కాలు పెట్టినా ఒక్కటే నన్నది జన వాక్యం. దీనిని సార్థకపరుస్తూ మోహనరంగం జీవితం విచిత్రంగా మారిపోయింది. ఆ సంవత్సరాంతమున కూడ యధావిధంగా శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయంవారు అంతర్ కళాశాలల పోటీలు జరుపుతున్నారు. ఆ పోటీల కేంద్రం తిరుపతిగా నిర్ణయించారు. నాటిక ప్రదర్శన, వ్యాసరచన, పద్య రచన, వక్తృత్వము ఆ పోటీలోని ప్రధానాంశములు. కడపటి పోటీలో పాల్గొనుటకు ఒక్కొక్క కళాశాలనుండి ఒక్కొక్క అంశముల ఒక్కొక్క అభ్యర్థికి మాత్రమే అర్హతను బట్టి 'టిక్కెట్టు' లభిస్తుంది. పద్యరచనలో అలాంటి టిక్కెట్లను సంపాదించారు ఒక కాలేజీనుండి మోహనరంగం, మరొక కళాశాలనుండి రేఖ! ఇంకను అనుబంధ కళాశాలలనుండి ఎందరో వచ్చారు.

ఆనాడు విశ్వవిద్యాలయం భవనంపైన 'డ్రమెటిక్ హాల్' నిండుగా ఉంది నాటికలను చూచి ఆనందించి, నచ్చిన వక్తృత్వాన్ని మెచ్చుకొని, కాళ్ళు నిలబడక నీళ్ళు కారిపోయే వాళ్ళను మరీ హడలగొడుతూ, ప్రేక్షకవర్గం కేరింతలు కొడుతూంది. అంతలో కార్యనిర్వాహకుడు సభావేదిక మీద నిలబడి 'ఈనాటి పోటీలలో కడపటి అంశం పద్యరచనా పఠనం — 'కాలిపోతున్న ఇంటిని చూస్తున్న గేస్తుని హృదయావేదన' అన్న శీర్షికపై' అని ప్రకటించాడు. ఒక్కొక్కరుగ తమ రచనలను చదివి వినిపిస్తున్నారు. రేఖ రంగస్థలంపై నిలబడింది వీణ తీగలాంటి సన్నని కంఠంతో కమ్మగా ఆలాపించింది పద్యాలను ప్రేక్షకవర్గములో కరతాళధ్వనులు మిన్నుముట్టాయి. సగర్వంగా దిగివచ్చి తన స్థానంలో కూర్చుంది. ఆమీదట మోహనరంగం వంతు వచ్చింది. సభావేదికమీద నిలబడి, హాలంతా ఒక్కసారి కలయచూచి, కాలిపోతున్న ఇంటి యజమాని తానై కమ్మని కంఠానికి విషాదంతో మెరుగులు

నచ్చిన భాగం

27-వ పేజీ తరువాయి

దిద్ది అశ్రుతర్పణం చేశాడు. ఆ కన్నీటి కెరటాలలో తేలిపోయింది ప్రేక్షకవర్గం. అందులో పూర్తిగా మునిగిపోయింది రేఖ!' 'పద్య మంటే పదాలను ఏరి ఒక చట్రములో బిగించే అల్లిక కాదు. అదొక భావోద్విగ్నత! దానికి పూర్వజన్మ సుకృతముండాలి!' అనిపించుకొన్నాడు ఆనాటి సభాసదులలో! — అంతే! ప్రథమ బహుమానము మోహనరంగానిది, ద్వితీయ బహుమానము రేఖకు దక్కాయి. ఆనాడే బహుమతి విజేత లిద్దరూ ఒకరికొకరు పరిచయ మయ్యారు.

ఆ పరిచయాన్ని పురస్కరించుకొని ఎన్నో సార్లు రేఖ మోహనరంగాన్ని తన ఇంటికి తేనీటి

అతడు (సినిమా హాలులో):
"నీకు బొమ్మలు బాగా కనిపిస్తున్నాయా?"
ఆమె: "ఆ... కనిపిస్తున్నాయి."
అతడు: "నీ కెవరైనా అడ్డం ఉన్నారా?"
ఆమె: "లేరు."
అతడు: "నీ కుర్చీలో నల్లులు లేవుగా."
ఆమె: "లేవు."
అతడు: "నువ్విక్కడ కూర్చుని, ఆ కుర్చీ నా కిస్తా వేమిటి?"

ఆర్. నాగేశ్వరరావు (కాకినాడ)

విందు కాహ్వానించింది కానీ ఓమారుమూల పల్లెలో నివసిస్తూండిన మోహనరంగానికి ఆమెతో మాట్లాడవలె నంటేనే 'ఏదో' గా ఉండేది. అందుచేత ఎప్పటికప్పుడు 'ఈ ప్రొద్దు' 'రేపు' అని తప్పుక తిరుగుతున్నాడు

ఆరోజు ఆదివారం. కాలేజీకి సెలవు. ఇంట్లో ఏమీ తోచకుండా కూర్చున్న మోహనరంగానికి అలా వెళ్ళిరావా లనిపించింది. అలా—అంటే ఎలా? అన్న ప్రశ్న కూడ వెంటనే ఉదయించింది ఆమెను వెంటనే రేఖ ఆహ్వానము జ్ఞప్తికి వచ్చింది. మోహనరంగం బయలుదేరాడు.

"రేఖా దేవిగారూ!.....రేఖాదేవిగారూ!!" రేఖ ఇంటిముందు నిలబడి పిలిచాడు.

"ఎవరూ?. ....లోపలరా! నాయనా!!" వృద్ధ కంఠం ఆహ్వానం పలికింది.

మోహనరంగం జంకుతూ లోపల అడుగు పెట్టాడు. బాగా మాగినగుమ్మడిపండులా ఉన్న వృద్ధుడు తలపైకెత్తి ఆతనికోసం ఎదురుచూస్తున్నాడు. అసలే అందంగాఉన్న ఆతని వదనారవిందము మూడుపట్టెనామాల వెనుక మరీతేజోవంతంగావెలిగిపోతూంది. ఆయనకూర్చున్నది పులిచర్మంమీద! ఆయనముందున్నది వ్యాసపీఠంమీద గ్రంథరాజము!! ఆయన చూపుల్లో వ్యక్తమవుతున్నది 'ఎవరునాయనా! నువ్వు?' అన్నమాటి ప్రశ్న!

"నాపేరు మోహనరంగమండి! రేఖాదేవి ....."

"ఓ! మోహనరంగమా! రా. నాయనా! రా!!.... ఎన్నాళ్ళ కెన్నాళ్ళకు దయగలిగిందయ్యా మామీద!" అంటూ లేవడానికి ఆయాసపడుతూండిన ఆవృద్ధుని ప్రయాసను విరమింపచేస్తూ మోహనరంగం ఆతని ప్రక్కనవచ్చి కూర్చున్నాడు.

"ప్రతిదినమూ నీమాటే మాట్లాడుతుంటామయ్యా! నువ్వు చాలాబాగా పద్యాలు వ్రాస్తావటనే!......ఆఁ! వ్రాయడమేగాదు. చాలా కమ్మగా కూడ చదువుతావటనే!.....హ్హాహ్హా ఈ ముసలాడికి ఆపిచ్చికాస్త ఎక్కువుందిలే నాయనా! అందుకని 'ఆ అబ్బాయిని ఓమారు ఇంటికిపిలువుక రారాదా అమ్మా! అంటే 'ఏంచెయ్యమంటావు నాన్నా! నేనేమో పిలుస్తూనే ఉన్నాను. కానీ ఆయన తప్పుక తిరుగుతున్నారు' అంటుంది మాఅమ్మాయి. పోనీ ఇన్నాళ్ళకైనా ఈ ఇంటికి దారికనబడింది."

ఈ ప్రశంసతో ఉబ్బి తబ్బిబ్బులైన మోహనరంగానికి నోటమాటరా పెగల్లేదు. కానీ ఆవృద్ధుడు రేఖ తండ్రిగారని గ్రహించగలిగాడు ఆయన ఆదరభావానికీ, కలుపుగోలుతనానికి లోలోపల కృతజ్ఞత తెలుపుకొన్నాడు. జంకుతో కొంకర్లు పడుతూండిన మనసు కాస్త కుదటపడింది

"రేఖాదేవిగారు లోపలున్నట్లుంది." మోహనరంగం అడిగాడు.

"లేదునాయనా! ఇవ్వాళ ఆదివారంగదూ! అందుకని కార్లో తిరుమలకెళ్ళింది అది! ..... గంట పదికావస్తూందికదూ! ఈవేళకు వస్తూనే ఉంటుంది ఏదీ! ఈలోపుగ నాలుగు పద్యాలు చదువు నాయనా! వింటాను." అంటూ ముందున్న "చిక్కుపలక"ను ముందుకునెట్టాడు. మారు పలక్కుండా మోహనరంగం పద్యపఠనానికి ఆరంభించాడు. రేఖ తండ్రి—దశరథరామయ్య భావభూయిష్ఠమైన కవిత్వం అర్థంగంభీరంగా సాగుతూ రస జగత్తును సృష్టిస్తే అందులోముఖ్య పాత్రత్వాన్ని సంపాదించాడు!

దాదాపు మూడువేల అడుగులఎత్తునుండి కారు శరవేగంతో ముందుకుదూకుతూ వంకర టింకర బాటమీద వయ్యారం చేస్తూంటే 'స్టీరింగ్'ముందు కూర్చున్న రేఖ హృదయం ఆనందంతో వయ్యాటలాడుతూంది. సగందారి గడిచిపోయింది. ఒక్కసారిగ అంతఎత్తునుండి క్రిందపడడంతో కడుపులో ఏదో కలియ బెట్టనిపించి, అరకప్పు కాఫీ త్రాగుదామనుకొంది కారును బాటప్రక్కన ఆపుచేసింది. పదిగంటల సమయం. నిర్మలాకాశంలో మరింత నిర్మలంగా ప్రకాశిస్తున్న సూర్యకాంతిలో అగాధమైన లోయల ప్రక్కన్నే మలిచిన బంగారు పూత పూసినట్లు తళతళ మెరిసిపోయింది. కప్పులో కాఫీ పోసి కనుకొలుక నీటుల నీడలుచూస్తున్నట్లుండి

తెలుగు పత్రికలన్నిటిలో 'ఆంధ్ర సచిత్ర వారపత్రిక' సర్క్యులేషన్ అధికమైనది

నచ్చిన భాగం

పోయింది రేఖ! ఆమె హృదయములో పుట్టిన ఓ వేడి నిట్టూర్పు వేడికాఫీమీదగా మరింత వేడిని పుంజుకొని అనంతవాయువులో లీనమైపోయింది!

కాలిదోవలో ఓ చెట్టుకింద ఉసూరు మంటూ, కూర్చుంటుంది ఓ ముసలావిడ!

'పాపం! దారినడిచిన ఆయాసంకాబోలు! కార్లో వచ్చిన నాకే కాఫీకావలసివస్తే......ఆమెగతి!'......

దాంతో ఆమెకారుదిగింది. 'ఎందుకులేతల్లి! ఆ దేవుణ్ణే తలచుకుంటూ చిన్నంగాదిగేస్తాను' అని ఆవిడ వద్దంటున్నా వినిపించుకోకుండా లాక్కొచ్చి కార్లో కూర్చోబెట్టింది. కారుబయలుదేరింది.

'ఏ ఇంటికోడలవుతుందో కానీ మాలక్ష్మి! ఎంతమంచి మనసు!! అని ఆవృద్ధురాలు మనస్సులోనే అభినందించుకొంటుంటే, మొట్టమొదటి సారిగ ఇల్లువిడిచి, బాహ్య ప్రపంచంలో అడుగుబెట్టి శవాన్నిచూచి ఆశ్చర్యపడిన బుద్ధుడిలా, రేఖ—'ఇలాంటి జీవులీ ప్రపంచంలో ఎందరున్నారో' అనిఆలోచిస్తూంటే కారువీళ్ల ఆలోచనలతో సంబంధంలేకుండా పరుగెత్తి రేఖ ఇంటిముందర ఆగింది.

'ఇక నే వెళ్లొస్తానమ్మా!' అంటూ ఆ ముసలావిడ సెలవు తీసుకోబోయింది. కానీ రేఖ వదలలేదు. కాస్త కాఫీ త్రాగి పోవచ్చునని లోనికి ఈడ్చుకుని పోయింది. ఇద్దరూ హాల్లో అడుగు పెట్టి ఏదో వింతను చూచినట్లు విస్తుపోయారు. చలనరహితంగా ఒక్క క్షణం నిలబడిపోయారు.

వీళ్ల ఆగమనంతో అవసరం లేనట్లుగ మోహన రంగం పద్యాలు చదువుతున్నాడు.

'నమస్తే మిస్టర్! మోహన్! .... ఈవేళ చాలా సుదినం!' అన్న రేఖ పిలుపుతో ఈ లోకంలో పడ్డ మోహనరంగం, నమస్కరిస్తున్న రేఖనుకూడ గమనించకుండ 'ఎప్పుడొచ్చావమ్మా కొండ దిగి?' అని ఆతురతతో ఆ నూతనాగంతకురాలి ప్రక్క చేరి పరామర్శిస్తూంటే రేఖ ఆశ్చర్యపడిపోయింది.

"ఏమండీ! ఈవిడ మీ తల్లిగారా!"

"అవునండి! ఈవేళ వేకువజామున్నే బయలుదేరి కొండకెళ్లింది. 'బస్సులో వెళ్లిరామ్మా!' అంటే దేవుడి దగ్గరకు కాలినడకతోనే పోవాలని పట్టుబట్టింది అయినా ఇంత తొందరగ వస్తుందనుకోలేదు!"

"మన కార్లో 'లిఫ్టు' ఇచ్చా లెండి!" అంటూ ధీమాగా బదులు చెప్పింది రేఖ!

"ఓ అలాగా! .... అయితే చాలా 'థాంక్సండీ'" అన్నాడు మోహన్!

ఆ 'థాంక్సు' ను చిరునవ్వుతో స్వీకరించిన రేఖ 'దానికేం లెద్దురూ!' అంటూంటే దశరథ రామయ్య 'కాఫీ చల్లారిపోయె! రండోయ్!! .... రారండోయ్!' అని బాలానందగీతాన్ని ఆలాపించి మరలా ఒకసారి అమాంతంగా బాలుడై కూర్చున్నాడు. అది చూచి అందరూ విరగబడి నవ్వుకుంటూ 'కాఫీ' టేబిలువద్ద చేరారు. అక్కడ సరసంగా సాగిన సంభాషణలతో రెండు కుటుంబాలు పరిచయాన్ని పుంజుకొని, కాలగతిలో జరిగిన

రాకపోకలతో, దశరథరామయ్యగారి ఉదారభావాలతో ఆత్మీయత పుంజుకొన్నాయి.

ఆపిదట దశరథరామయ్య అల్లుణ్ణి మరో ఆరు సంవత్సరాలపాటు మనుగడువులు కుడిచే వరకు విడిచిపెట్టలేదు. ఈ ఆరు సంవత్సరాల్లో ఏ విషయానికి కానీ ముకుందయ్య అవసరం లేక పోయేసరికి ఒకవిధంగా మోహనరంగం స్వగ్రామాన్ని మరచిపోయాడనే చెప్పాలి. కానీ ఇప్పుడు భార్యాభర్త లిద్దరూ 'ఎం. బి. బి. యస్' పట్టభద్రులైన డాక్టర్లు. జీవితాన్నంతా మానవ సేవకే వినియోగించాలని ఉద్రుక్తులైన యువకులు. వాళ్ల ఆశయాలు ఆచరణలోనికి రావాలంటే అన్నిటికంటే ముఖ్యం—ధనం ! దానికోసం తల్లితో ఆలోచించాడు. 'చూడు నాయనా ! మీ నాయన పోయేటప్పటికి పదివేల రూపాయల రొఖ్ఖం, ఇరవై ఎకరాల భూమి నికరంగా నిలచి ఉన్నాయి. దాన్ని మీ మామ నిలబెట్టడమే కాకుండా బాగా పెంచాడు. ఏదో నీకు తోచింది ఆతని కంత యిచ్చి మిగత తెచ్చుకోరాదూ !'' అని సలహా యిచ్చింది. అందుకోసమే ఇన్నాళ్ల తరువాత మోహనరంగం ఊళ్ళో అడుగు పెట్టాడు. రేఖ తాను పుట్టి పెరిగిన పల్లెసీమను చూడాలంటే వెంట బెట్టుక వచ్చాడు.

* * *

ప్రొద్దుగూట్లో మునిగింది. అరచేతి గీతలు కూడా అప్పుడప్పుడే మాసిపోతున్నాయి. మోహనరంగం 'రాళ్లబావి' దగ్గర గడ్డమీద కూర్చున్నాడు. ఎనిమిదేళ్ళ అజ్ఞాతవాసం చేసిన అతన్ని చూసి 'ఇన్నాళ్లకు మేము జ్ఞాపకం వచ్చామా !' అంటూ తెల్లగా పండిన చెఱకు పూలు పిచ్చిగా నవ్వుతున్నాయి. ఒత్తుగా పూసిన గున్నమామిళ్ళ మంద పవనంతో త్రాగుబోతులా తూలుతూ వెగటుగా మత్తు వాసనలను వెదజల్లుతున్నాయి. ఆ గడ్డమీద కాసేపు నిశ్చలంగా కూర్చొని ఏమి పంచాయిషి చెప్పుకున్నాడో మరి ! సస్యలక్ష్మి చల్లని చూపులతో సంతోషం ప్రకటించింది. మోహనరంగం ఇంటికి బయలుదేరాడు.

ఊరి మధ్య ఆలయం వద్ద ఒక్క క్షణం నిలబడ్డాడు. గుడి ముందర పచ్చని పందిరి పెండ్లినాటి వేడుకను మరపిస్తూంది. 'పాలించరా ! పాండురంగా !! .... రంగా !!!' అన్న భజనకీర్తన మూడవ కాలంలో నడుస్తూంది. వారం రోజులుగ అరచి అరచి గాత్రసౌలభ్యాన్ని కోల్పోయిన భక్తాగ్రేసరులు కేవలం శిరఃకంపనతో ఆనందిస్తున్నారు. తంబురశ్రుతిలో, పిడి చెక్కల లయతో బట్ట నెత్తిమీద 'పిలక' నృత్యం చేస్తుంటే ఓ భక్త శిఖామణి ఒళ్ళు మరచి ఎగురుతున్నాడు !—ఇంతకూ ఏమిటయ్యా ఆవేశ విశేషం అంటే ?—అష్టగ్రహకూటమి అరిష్టాలను పారద్రోలడానికి భక్తులు చేస్తున్న భజన అది !

ఓ చిరునవ్వుతో మోహనరంగం ముందుకు పోగాడు !

''నాయనా ! రంగయ్యా !!''

ఇంటి వరండాలో నడుస్తూన్న మోహనరంగం ఆ పిలుపుతో చటుక్కున ఆగిపోయాడు.

కుర్చీలో కూర్చొని పొగచుట్ట తోడుగా ఆలోచనాస్రవంతిలో తేలిపోతున్న ముకుందయ్య లేచి దగ్గరకు వచ్చాడు.

''రంగడూ ! .... నువ్వు వచ్చిన సంగతి నాకు తెలిసింది. సంతోషం ! కానీ నువ్వు పసివాడివి నాయనా ! 'కుటుంబము' అన్న పదానికి అర్థం తెలియకముందే ఈ ఇంటిని వదలిపెట్టి పోయావు. అందువల్ల మొట్టమొదట నీకు తెలియని కొన్ని సంగతులు విశదీకరించి చెప్పడం నా ధర్మం!''

కొడిగట్టిన చుట్టను చిటికెన వ్రేలితో విదల్చి తన ధర్మనిర్వహణకు ఆలోచనను పుంజుకొన్నట్లుగా మరోసారి చుట్టను పీల్చాడు ముకుందయ్య. ఆ ఉపోద్ఘాతంతో స్తబ్దుడై ఇతివృత్తాన్నిగురించి ఆలోచించసాగాడు మోహనరంగం. ముకుందయ్య మళ్లీ ఆరంభించాడు.

''ఇరవై ఎకరాలపొలం, పదివేల రూపాయల రొక్కం మీ నాయన పోయేటప్పటికి ఉండిందని అందరూ అంటారు. అందరూ ఏమిటి ?—నేను

"నీవు తనకు తగినవాడవు కావని అనకపోయావ్! ఆ మాటే అని వుంటే నీ రొట్టె విరిగి నేతిలో పడేది."

"నేనూ అందామనే అనుకుంటున్నా ; కాని ఇంతలో ఆమే ఆ మాట కాస్తా అనేసింది."

పి. బ్రహ్మానందరావు (రాజమండ్రి)

కూడా అలాగే అనుకొంటూండేవాణ్ణి. కానీ ఆమాట ఇంగువకట్టిన గుడ్డలాంటిదని తీరా దిగిన తరువాత గానీ తెలిసి రాలేదు. అబ్బ! ఆయన పోయేటప్పటికి ఈ సంసారానికి ఎన్ని చిక్కులు చుట్టుకొన్నాయో ! వాటిని విడదీయడానికి నేనెంత బాధపడ్డానో !! .... ఆ ఏడుకొండలవాడికి, నాకూ మినహా మరెవ్వరికి తెలియవు. చెప్పినా గ్రహించలేరు. అందుకే నాయనా ! అన్నీ తెలిసి సర్వజ్ఞుడనిపించుకొన్న మీ నాన్న అన్ని బాధ్యతలను నాపైన త్రోశారు. ఇంతకూ నేను చెప్పేదేమిటంటే ! ... 'నీది' అంటూ ఇక్కడ ఒక్కరాగిపైసా లేదు. ముకుందయ్య చెప్పుకుపోతున్నాడు.

''.... అలాగని, అంతా నా దయా దాక్షిణ్యాల మీద ఆధారపడి ఉంటుందని నేను అలా చెప్పడం తిన్న యింటికి వాసా లెంచిన ట్లవుతుంది. పైగా నీవేదో అసుపత్రి కట్టించుకోవా లన్నావట ! కాస్త పుణ్యమైనా దక్కుతుంది. కాబట్టి ఓ అయిదెకరాల భూమి లేదంటే అయిదు వేల రూపాయలు రొక్కం ఇస్తాను. తీసుకొని మారు మాట్లాడకుండా వెళ్లిపో !''

కడపటి మాటలు కాస్త కటువుగానే వినిపించాయి ఇంతకుముందు మోహనరంగం ఎక్కడో పడ్డ పిడుగుయొక్క స్వరూప స్వభావాదులను ఊహించుకొన్నాడు కానీ, ఇప్పుడు నెత్తిన పడ్డ పిడుగుపాటును అనుభవించాడు. నోట మాట రాలేదు.

దీనికి ఋజువు కావాలంటే చూసుకో !'' అంటూ ముకుందయ్య జేబులో ఉన్న కాగితాన్ని తీసి దీమాగా మోహనరంగం చేతి కందించాడు. అతను దాన్ని చూసి ఆతర్వాత బరువుగా అడుగులు వేసుకుంటూ లోనికేగాడు.

''పిల్లకుంక ! అంతా వీడిష్టమై పోయిం దను కున్నాడు. కుందనంపు బొమ్మలాంటి నా బిడ్డను కాదని దారిన పోయే దానరిదాని మెడలో తాళి కట్టితే, నే నిక్కడ వీడి సొత్తును కాచుకూచుంటా ననుకొన్నాడు. హుఁ !''

ఈ భావనతో నేమో ముకుందయ్య చూపులు కాస్త పూర్వానికి మళ్లి మెడ కొంచెం నిటారుగ నిలబడింది.

మినుకు మినుకు మనే దీపకాంతి తోడుగా ఓ మారుమూల గదిలో కూర్చొని గోళ్ళు గిల్లుకొంటూండిన రేఖ భర్త ఆగమనంతో ఆనందపు వెల్లువలా లేచి వచ్చి గట్టు దాకిన ప్రవాహంలా ఆగిపోయింది. ఆతని తీరు చూచి దిగాలు పడి పోయింది.

''ఎందుకండి ?' 'అదోలా' ఉన్నారు !'' రేఖ ప్రశ్నించింది.

ఆ పరిస్థితినుండి తేరుకొని సమాధానం చెప్పుదామనేలోపుగా రామలక్ష్మమ్మ వచ్చి 'ఏం నాయనా ! జాముర్రేత్రికి పైగా అయిపోయింది. ఈవరదాకా భోంచేయకపోతే ఎలాగయ్యా ? .... మీ పట్నాల్లో మాదిర 'చాకలి తిండి' వేళ కావాలనుకున్నారా !' అని బలవంతంచేసి భోజనాల గదికి లాక్కొని పోయింది. చెరి కాస్త ఎంగిలి పడి వచ్చి పడుకొన్నారు.

''రేఖా ! మానాన్న ఇలా చేసిపోతాడని కలలో కూడ అనుకోలేదు'' — ఓ అయిదు నిముషాల నిశ్శబ్దం భరించలేక మోహనరంగం మనసులోని బాధ బయటపడింది.

''ఏంచేశారండీ !'' ఆతురతతో అడిగింది రేఖ.

''ఈ పాయకట్టులో ఆతనికి మించిన వ్యవహార దక్షత కలవాడు కానీ, తెలివిమంతుడు కానీ లేడని ఈనాటికీ ఈ నోటా ఆ నోటా వింటూనే ఉన్నాను. అలాంటి వ్యక్తి తన కొడుకును తన చేజేతుల ఒక బానిసగా చేసిపోతాడని కలలో కూడ అనుకోలేదు.''

''అసలు విషయం చెప్పకుండా ఇలా బాధ పడితే ఎలాగండీ ?''

''ఆయన ఒక వీలునామా వ్రాసిపెట్టి పోయాడు.''

''ఆఁ ! వీలునామా వ్రాశారా ? .... ఏమని వ్రాశారండి ?''

''తన ఆస్తినంతా మా మామగారి పేరిట వ్రాశారు. ఆ సదరు మామగారు తనకు నచ్చిందేదో నాకిచ్చి నన్నొక ఇంటివాణ్ణి చేయాలట !''

''ఆఁ ! ఆలాగా !!''—రేఖ ఆశ్చర్యపడింది

''అవును రేఖా ! ఇప్పుడా మామగా రేమంటున్నారో తెలుసా ? తనకు నచ్చింది ఓ అయిదు వేల రూపాయల రొక్కం లేదా అయిదు ఎకరాల

భూమి ఉంటున్నాడు. దాన్ని తీసుకొని మారు మాట్లాడకుండా వెళ్ళిపోవాలట !''

రేఖ పూర్తిగా ఆశ్చర్యములో పడి కొట్టుక పోతుంటే మోహనరంగం ఆమె వెంట పడ్డాడు. వాళ్ళల్లో మాటలే కరువైపోయాయి. ఇద్దరూ ఆలోచిస్తున్నారు. ఊరంతా మాటు మణిగింది. కృష్ణాలయంవద్ద భజన మాత్రం లీలగా వినిపిస్తూంది. ఎడతెగని ఆలోచనలతో అలసిపోయి రేఖ, మోహనరంగం ఎప్పుడో నిద్రాదేవి ఒడిలో వాలిపోయారు ....

తాత ముత్తాతల కాలంనుండి బలహీనుల కష్టసుఖాలకు అండగా ఉండిన ఊరి మధ్య రావి చెట్టు క్రింద 'రచ్చబండ' అది ! కోర్టులో జరిగే తీర్పుకైనా పై కోర్టు కెళ్లితే మార్పు జరుగ వచ్చునేమో కాని ఆ 'రచ్చబండ' వద్ద 'న్యాయము' అనిపించుకొంటే దానికి అన్యాయం జరుగడానికి వీలులేదు. అథవా ఎవరైనా అందుకు ప్రయత్నిస్తే ఆ మరుసటి రోజునుండి వాళ్ల ఇళ్లల్లో చాకలి, మంగలి పనులు చేయరు. ఊళ్లో ఒక పిట్ట ఆ ఇంటి కడప త్రొక్కదు. అలాంటివారు సర్వసంగ పరిత్యాగులై ఏకాకులై పోవలసిందే ! .... అక్కడే ఆ మరుసటి దినం ఊళ్లో నెరసిన తలలన్నీ మాటు మణిగిన వేళ తీరిగ్గా కూర్చుని తర్జన భర్జనలు చేస్తున్నారు. ఒకనాడు తండ్రి రాజశేఖరంతో రచ్చమీద కూర్చుని న్యాయ పరిశీలన చేస్తే నేడు కొడుకు న్యాయంకోసం నిలబడి ఉన్నాడు !

''నాయనా ! మోహనరంగం ! సంసారం గుట్టు మాకు మాత్రం ఏం తెలుస్తుంది చెప్పు? .... మాకు తెలిసింది, మేము చూచిందల్లా వాడు ముకుందయ్య రెక్కలు విరిచి కష్టపడడం మాత్రమే ! .... నీకేం నాయనా ! అంతో ఇంతో చదువుకొన్నావు. నీఅంత చదువుకొన్న పెళ్లానితో పాటు ఆస్తిని కూడ కొట్టేశావు. ఇదో ఈ పల్లె కొంపల్లో పడి ఉండేవాళ్లం. నీకు చెప్పాల్సిం దేముంది నాయనా ! ఏదో .... వాడు ఇచ్చింది తీసుకొనిపో ! పెద్దవాణ్ణి నేను చెబుతున్నాను. ఓర్చిన గొడ్డు తేటనీరు తాగుతుంది ....'' అన్నా డొక వృద్ధుడు.

''అదేంది మామా ! అట్లంటావే ! ముకుందయ్య యీడనే అబ్బగంటు తెచ్చిస్తా ఉండేది. పై గుడ్డతోనే గదండీ వాడా యింట్లో అడుగు బెట్టింది. ఇంకా మాట్లాడితే వాడిచ్చింది, యీడు తీసుకోవల్సిందే కానీ .... నువ్వు చెప్పేది బలే బాగుందే !'' అని గడగడ మాట్లాడి గలగల నవ్వాడు ఒక ''అవునోటా'' యన !

''పిల్లకాయల్ని చదివిస్తే వచ్చే తంటే ఇది !... ఎద్దుగొడ్డు అవుగొడ్డు మేపరానుంటే !'' ఏదో ఒక బిడ్డను చదివించి దెబ్బతిన్నవాడిలా మాట్లాడు ఒక 'గొడ్డుబోతా' యన !

''అయ్యా మీరు నూరు చెప్పండి. 'ఇప్పుడిప్పి 'మలగులాలు' పడినా ఉపయోగంలేదు. ఈ రెండు రోజులు—అంటే అష్టగ్రహ కూటమి అలా దాటిపోనీయండి. గట్టో, పొట్టో తేలి పోతుంది ....' అని ఇంకనూ ఏదో చెప్పడానికి నోరు తెరచి అలానే ఉండిపోయాడు వేదాల

నచ్చిన భాగం

నీలకంఠయ్య! అందరూ అతనితోపాటు నోరు తెరచారు. కాస్త జాగ్రత్త పడడంతో సరిపోయింది కానీ లేకుంటే చీకట్లో ముసురుతూండిన దోమలు వాళ్ళ నోళ్లల్లో ఇల్లు గట్టుకొనేవి

రేఖ అక్కడికి మెల్లగా వెళ్లింది !

''ఎందుకండి దీని కింత గొడవ పెట్టుకున్నారు. ఎవరి అదృష్టం వారివెంట నీడలో ఉంటుంది. మామగారి అభిప్రాయం ప్రకారం జరుగాలని బాబాయి పట్టుదల. పోనీయండి ! తన కుమారుడి బాగోగులపట్ల ఆయన అభిప్రాయం

ఒక గాయకురాలు మొదటిసారిగా కచేరీ చేసింది. పాట అవగానే పెద్ద కోలాహలం, కరతాళధ్వనులు వినిపించాయి. ఆవిడ తిరిగి అదేపాట పాడింది. ఇలా అయిదారుసార్లు 'వన్స్‌మోర్'లు జరిగాయి. చివరకు ఆవిడ అలిసిపోయి అంది : "చాలా సంతోషంగా ఉందికాని ఇక మళ్లీ పాడలేను దయచేసి 'వన్స్‌మోర్' అనకండి," అని.

"వీల్లేదు! పాడు; సరిగ్గా పాడేదాకా వదిలిపెట్టం!" అని ప్రేక్షకులలో ఎవరో అరిచారు.

శ్రీకాంత్ (గుంటూరు)

అదే అయినప్పుడు అలాగే జరిగిపోనీయండి !'' రేఖ మృదువుగా అన్నది.

''నా నెత్తిన పాలు పోశావు తల్లీ ! ఈ మాత్రం తెలివితేటలు పిడికుంటే కొంప నడివీధిలో పడేదేనా ? ....'' సంతోషంతో పొంగిపోయాడు ముకుందయ్య.

''బాబాయ్ ! జరిగిందేదో జరిగిపోయింది. పాలు అన్నం తిన్న పదిమంది పెద్దలముందు న్యాయ పరిష్కారం జరగడం ఉభయులకు మంచిదే ! పోనీయండి ! మీ కూతురుగా నే నడుగుతున్నాను. బాగా ఆలోచించండి. మీరిచ్చే పైకం ఏ సత్కార్యం కోసం వినియోగ పడుతుంది !''

''రామాయణ మంతా విని రాముడు సీత కేమవుతా డంటే నేనేం చెప్పను తల్లీ ! ఏదో గుంభనగా బ్రతికిన సంసారపుగుట్టు ఇంత మందిలో బయటపెట్టడం నాకేమాత్రమూ నచ్చలేదు. నా బాధలన్నీ ఆ ఏడుకొండల వానికి తెలియవలసిందే !'' అంటూ అరమోడ్పు కన్నులతో అరచేతులను సంధించాడు ముకుందయ్య.

''అయితే మీ అభిప్రాయ మేమిటి బాబాయ్ ?''

''చెప్పాను గదమ్మా అప్పుడే !''

''ఇది రచ్చబండ బాబాయ్ ! — మన ఇల్లు కాదు ! ఇక్కడ తమఅభిప్రాయాన్ని అందరూ వినవలసి ఉంది !''

''అదేనమ్మా ! రొక్కమైతే అయిదువేలు, భూమిరూపేణా అయితే అయిదెకరాలు !''

''అంటే బాబాయ్ ! మామగారి ఆస్తిలో అయిదువేలు రొక్కం మేము తీసుకొంటే, ఇరవై ఎకరాల భూమి, అయిదువేల రూపాయలు మీరు తీసుకొంటారు. అయిదెకరాలభూమిని మేము తీసుకొంటే, పదివేల రూపాయల రొక్కం, పదిహేను ఎకరాలభూమి మీరు తీసుకుంటారు ! అంతేగదు బాబాయ్ !''

''అదేమిటమ్మా ! లెక్కలురాని పిల్లోణ్ణి అడిగినట్లుందే !''

''అదిగాదు బాబాయ్ ! మామగారి ఆస్తి వివరాలు సరిగ్గా తెలియవు గాబట్టి అడుగుతున్నా ననుకోండి. ఐదెకరాల భూమిలో బ్రతకడం చాలాకష్టం ! మరొక్కసారి ఆలోచించండి బాబాయ్ ! మీ బిడ్డలుగా నిలబడి అడుగుతున్నాం !''

''అయ్యయ్యో ! ఇందులో నాదేమి లేదు తల్లీ ! అంతా స్వర్గంలో ఉన్న నా బావ ఆజ్ఞను మాత్రమే నేను శిరసావహిస్తున్నాను !''

''సరి బాబాయ్ ! అంతా స్వర్గంలో ఉన్న మామగారి ఇష్టప్రకారమే జరుగనివ్వండి !''

''ఏ అమ్మ కన్నబిడ్డవో తల్లీ ! మంచి సమయములో కడుపున పుట్టిన బిడ్డకంటె ఎక్కువగా ఆదుకొంటున్నావు.''

సంతోషసాగరంలో పూల తెప్పపై తేలిపోతూ మాట్లాడుతున్నాడు ముకుందయ్య. రచ్చబండదగ్గర పెద్దలు ఊపిరిబిగపట్టి వింటున్నారు.

''బాబాయ్ ! అయిదెకరాల పొలం మేం తీసుకొంటే, మిగత పదిహేను ఎకరాల పొలం, పదివేల రూపాయల రొక్కం మీరు తీసుకొంటారు. అంతేగదు బాబాయ్ !''

''అంతేనమ్మా ! అంతే !!''—ముకుందయ్య స్వరంలో సంతృప్తి తొణికిసలాడుతూంది.

''ఇది మీకు ఇష్టమే గద బాబాయ్ !''

''అని వేరే చెప్పాలా తల్లీ !''

''సరి ! మీకు ఇష్టమైన భాగాన్ని మీకు నచ్చిన భాగం అనవచ్చు గద బాబాయ్ !''

''అనుకోవడంలో తప్పేముందమ్మా !''

''అయితే ఒక్కసారి వీలునామాను చూడండి. మీకు నచ్చిన భాగాన్ని తన కుమారుని కివ్వమని మామగారి ఆజ్ఞ !''

''అవును బాబాయ్ ! తెలివిమంతుడు, వ్యవహార దక్షుడు అయిన మామగారు మానవుని స్వార్థతకు మంచి విరుగుడు మందుగా ఈ వీలునామాను వ్రాసిపోయారు.''

''అష్టగ్రహకూటానికి కాదయ్యా ! ఆడ కూతురు ముకుందయ్యకు పెట్టింది చిక్కంగా మూడు పదునామాలు !'' అన్నాడు వేదాల నీలకంఠయ్య. ★

మా పెదనాన్న అందరికన్నా ముందు మాట్లాడాడు.

"ఇక్కడ ఏదీ అయిస్‌లాండ్‌ను పోలి లేదు!"

"పోనీ, యాన్ మాయన్ ద్వీపమంటావా?" అన్నాను.

"అదీ కాదబ్బాయ్. ఇది ఉత్తరాది అగ్నిపర్వతం కాదు. గ్రానైట్‌చరియలు, మంచుశిఖరాలూలేవు."

"అయినా—"

"చుట్టూ చూడవోయ్ ఆక్సెల్! చూడు!"

మాపైన అయిదువందల అడుగుల ఎత్తున అగ్నిపర్వతం ముఖద్వారం ఉన్నది. పావుగంటకి ఒకసారి ఇందులోనుంచి పెద్ద శబ్దంతో అగ్ని జ్వాలలు బయటకు రావటం చూశాము. ఈ అగ్ని జ్వాలలలో రాయి, బూడిద లావా కలిసిఉండేవి. పర్వతం అదరటం నాకు స్పష్టంగా తెలిసినది. ఒక పెద్ద తిమింగలము ఊపిరితీస్తూ, మంటలు వెలి గ్రక్కుతున్నదా అనిపించినది. పర్వతం ఎత్తు పదమూడు పద్నాలుగు వందల అడుగులదాకా ఉంటుంది. లావా ప్రవాహాలే ఎనిమిది తొమ్మిది వందల అడుగులు ఉన్నాయి. పర్వతం క్రిందిభాగాలలో వృక్ష సమృద్ధి పచ్చగా కనిపిస్తున్నది; ఆలివ్, అత్తి, పళ్ళ గుత్తులతో ద్రాక్ష తీగలు, ఇవన్నీ గుర్తుపట్టగలిగాను.

ధ్రువ ప్రదేశం లక్షణాలేవీ లేవని ఒప్పుకొనవలసి వచ్చినది.

ఈ ఆకుపచ్చని పరిసరాల అవతల సముద్రం—లేదా ఒక సరస్సు—నీలంగా కనిపిస్తున్నది. ఇదొక ద్వీపం అయితే అంత పెద్దదికాదు. కొన్ని చదరపు మైళ్ల వైశాల్యంకన్నా ఉండదు. తూర్పున సముద్ర తీరంమీదనే చిన్న ఊరు ఒకటి తెల్లగా కనిపిస్తూన్నది. నౌకాశ్రయంలో కంటికి క్రొత్తగాఉన్న నావలు కొన్ని నిలిచి ఉన్నాయి. అలల వత్తిడికి నెమ్మదిగా ఊగుతున్నాయి. ఇంకా అవతల చిన్న చిన్న ద్వీపాల గుంపులు, నీలం నీటిమీద పైకి పొడుచుకుని కనిపిస్తున్నాయి. పడమరదిక్కుగా దిగంత రేఖమీద తీరం మసకగా కనిపిస్తున్నది. ఇక్కడ కొన్ని నీలికొండలు చూసేందుకు సున్నగా ఉన్నాయి. వీటిలో ఒకటి చాలా ఎత్తయినది; దాని శిఖరంమీద తెల్లని తురాయివంటి మబ్బు ఒకటి. ఉత్తరంవైపు సముద్రం తీక్ష్ణమయిన సూర్య రశ్మిలో మెరిసిపోతున్నది. ఎప్పుడయినా ఒక నావ తెరచాప స్తంభం, గాలికి ఉబ్బిన తెరచాపలు మైదానం వలె, చదునుగాఉన్న ఈ నీటిమీద కనిపించేవి.

పాతాళప్రదేశాలలోని చీకటికి అలవాటుపడిన మా కళ్ళకు ఈ దృశ్యం మనోహరంగా కనిపించినది.

"ఎక్కడున్నాం? ఎక్కడున్నాం?" అని అడిగాను నీరసంగా.

హాన్ బద్ధకంగా కళ్ళు మూశాడు. ఎక్కడయితే అతని కేమి? మా పెదనాన్న ఆశ్చర్యంతో మాటలాడ లేకపోయాడు.

"సరే, ఏపర్వతమయితేనేం, ఇక్కడ బాగా వేడిగా ఉంది. ఈ అగ్నిపర్వతం పేలేట్లుంది. కిందకుపోదాం రండి. అప్పుడేమయినా తెలుస్తుంది. అదీకాక, ఆకలితో మాడిపోతున్నాను. నోరు ఎండిపోయింది" అన్నాడు మా పెదనాన్న.

భూగర్భంలోనికి సాహసయాత్ర

24-వ పేజీ తరువాయి

ప్రొఫెసర్‌గారికి దృశ్యాల అవలోకనం అంటే అంత ఇష్టంలేదు. నేనైతే మరొక గంటా రెండు గంటలు ఈ చక్కని దృశ్యం చూస్తూ, ఆకలి, అలసట మర్చిపోయి ఉండేవాడిని. కాని, నా సహచరులను అనుసరించాలికదా !

పెద్ద సర్పాలవలె, మెల్లిగా పారుతున్న లావా ప్రవాహాలకు దూరంగా ఉంటూ, కొండదిగి వెళ్లాము. కుతూహలం ఎక్కువయిపోయి ఊరికే వాగటం మొదలుపెట్టాను.

"ఆసియాలో ఉన్నాం" అని అరిచాను. "భారత దేశం తీరంమీద, లేక మలయాలో లేక పసిఫిక్ మహాసముద్రం మధ్యలో భూగోళం అవతలవైపుకి వచ్చాం."

"దిక్సూచి సంగతేమిటి?" అన్నాడు మా పెదనాన్న.

వైద్యుడు : "మీ జబ్బువల్ల వైద్యశాస్త్రానికే ప్రయోజనం కలుగుతుంది."

రోగి : "అయ్యో బాబోయ్! ఏదో పది రూపాయలతో కుదిరి పోతుందనుకున్నానే."

కె. కృష్ణారావు (కాకినాడ)

"అవును. దిక్సూచిసంగతి!" అన్నాను నేను చిక్కులోపడి.

"దిక్సూచి ప్రకారం ఉత్తరం దిక్కుగా ప్రయాణంచేసి ఉండాలి."

"తప్పు చూపిస్తుందా?"

"వీల్లేదు. తప్పెలా చూపిస్తుంది?"

"ఇది ఉత్తరధ్రువమే గనక అయితే తప్పు అయి ఉండదు."

"అబ్బే. ఇది ధ్రువంకాదు; కాని......"

నిజానికి మేము పూర్తిగా అయోమయస్థితిలో పడిపోయాము. ఏమిటో చెప్పలేను.

కాని, ఆకుపచ్చని చెట్లమధ్యకు వెళుతున్నాము. నాకు మంచి ఆకలి, దాహము వేస్తున్నాయి. రెండు గంటల కాలినడక తర్వాత మా ఎదుట కనిపిస్తున్న ఆలివ్‌చెట్లు, దానిమ్మచెట్లు, ద్రాక్షతీగలు ఎవరు కావలసినా తినుకొనవచ్చునా అన్నట్లు ఉన్నాయి. అంతేకాక, అప్పుడు మేము బెట్టుచేసే పరిస్థితిలో లేము. చల్లని ఆ ఫలాలు తింటూ ఉంటే ఎంత హాయిగా ఉన్నది! అక్కడకు దగ్గరే చల్లని ఊట ఒకటి కనిపించినది. దానిలో మా ముఖాలు, కాళ్ళు, చేతులు కడుక్కుని ఆనందించాము.

ఈవిధంగా విశ్రాంతి తీసుకుంటూఉండగా, ఆలివ్ చెట్లమధ్యనుంచి ఒక చిన్న అబ్బాయి వచ్చాడు.

"ఆహా! ఈ సుందరమయిన దేశం నివాసి!" అని అరిచాను.

పాపం, చిరిగిన గుడ్డలలోఉన్న అతను ఒక బీద బాలుడని తెలుస్తూనేఉన్నది. మమ్మల్నిచూసి భయపడినట్లున్నాడు. నిజానికి మా దుస్తులు, చింపిరిజుట్టూ ఎవరికయినా అనుమానం కలిగించేట్లు ఉన్నాయి. ఇక్కడివారికి దొంగలభయం ఉంటే మా స్వరూపాలు అనుమానం కలిగించేట్లుగానే ఉంటాయి.

ఆ అబ్బాయి పారిపోవటానికి సిద్ధంగా ఉన్నాడు. కాని, హాన్స్ గబుక్కున లేచి పట్టుకున్నాడు. తప్పించుకొనటానికి ప్రయత్నిస్తున్నవాడిని మా వద్దకు తీసుకువచ్చాడు.

మా పెదనాన్న ఆ పిల్లవాడిని పలకరించాడు. జర్మన్‌లో "ఈ కొండపేరేమి టబ్బాయ్?" అని అడిగాడు.

పిల్లవాడు సమాధానం ఇవ్వలేదు.

"సరే," అన్నాడు మా పెదనాన్న. "మనం జర్మనీలో లేమని నిర్ధారణ చేశాను."

ఇంగ్లీషులో అదే ప్రశ్న వేశాడు.

లాభంలేకపోయినది. నాకు ఏమీ అర్థం కాలేదు.

"మూగవాడా ఏమిటి?" అని అరిచాడు ప్రొఫెసర్‌గారు. ఎన్నోభాషలు వచ్చుకాబట్టి ఫ్రెంచిలో అడిగి చూశాడు.

మౌనం.

"ఇటాలియన్ మాట్లాడి చూస్తాను" అని మా పెదనాన్న ఆభాషలో "ఎక్కడున్నాం?" అన్నాడు.

"అవును! ఎక్కడున్నాం?" అని నేనూ అడిగాను.

పిల్లవాడు ఏమీ అనలేదు.

"ఇదుగో! మాట్లాడుతావా?" అని అరిచాడు మా పెదనాన్న కోపంగా. పిల్లవాడి చెవులు పట్టుకుని ఊపుతూ, "ఈ పర్వతం పేరేమిటి?" అని ఇటాలియన్‌లో అడిగాడు.

"స్ట్రాంబోలి" అని జవాబు ఇచ్చి, ఆ పిల్లవాడు హాన్స్ చేతులలోనుంచి తప్పించుకుని పారిపోయాడు.

మేము ఆయన మాట లెక్క చెయ్యలేదు! స్ట్రాంబోలి! ఈ పేరు నేను ఎదురు చూడనేలేదు! మధ్యధరా సముద్రంమధ్య ఉన్నామన్నమాట! ఈ ప్రాంతాలలోనే 'ఏయోలస్' వాయువులను, తుఫానులను గొలుసులతో బంధించాడని గ్రీక్ పురాణగాథలు చెప్తాయి. తూర్పునఉన్న నీలికొండలే 'కాలాబ్రియా' పర్వతాలు! దక్షిణం వైపున అగ్నిపర్వతంపేరు 'ఎట్నా' భయంకరమయిన 'ఎట్నా'!

"స్ట్రాంబోలి! స్ట్రాంబోలి!" అని నాలో నేనే అనుకున్నాను.

మా పెదనాన్న నన్ను అనుకరించాడు. మేమిద్దరం యుగళగీతం పాడుతున్నామని ఎవరైనా అనుకొనవచ్చు!

ఎటువంటి యాత్ర చేశాము! ఏమి అద్భుత యాత్ర! ఒక అగ్నిపర్వతంలోనికి ప్రవేశించి, దానికి మూడువేల ఆరువందల మైళ్లదూరంలో ఉన్న మరొక అగ్నిపర్వతం ముఖద్వారంలోనుంచి బయటకు వచ్చాము. ఒకటి అయిస్‌లాండ్ ఎడారిప్రదే

శంలోని పర్వతం. మరొకటి సన్న శ్యామలమయిన ద్వీపం మధ్యన ఉన్నది! అఖండమయిన మంచుకల ప్రదేశం వదలి పచ్చనిప్రదేశానికి వచ్చాము. పొగ మంచులు వెనుక వదలి, సిసిలీదేశం నీలి ఆకాశాల క్రిందకు చేరుకున్నాము.

పళ్ళూ, చల్లని నీరూ కలిపి రుచికరమయిన భోజనం అయినాయి. ఇంకొకసారి ఈ భోజనంచేసి స్ట్రోంబోలీ వైపు నడిచి వెళ్ళాము. ఈ ద్వీపంమీదకు ఎలా వచ్చామో చెప్పటం మంచిదికాదని నిశ్చయించాము. ఇక్కడ ఇటాలియన్‌లు కొందరు మూఢ నమ్మకాలుకలవారు. మేము ఏ పాతాళలోకంలో నుంచో వచ్చిన భూతాలని వీరు అనుకోనవచ్చు. నౌకా భంగంలో కొట్టుకువచ్చినవారమని చెప్పదలచాము. కీర్తితక్కువ అయినా శ్రేయస్సు ఎక్కువ.

దారిలో మా పెదనాన్న గొణిగాడు. "కాని దిక్సూచి మాట! దిక్సూచి ఉత్తరం సూచించిందే! ఇదెలా సాధ్యం!"

నాకు విసుగు పుట్టినది. "నన్నడిగితే దాన్ని గురించి ఆలోచించక. అదే తేలిక!" అన్నాను.

"ఎంతమాట! సెయింట్‌జాన్స్ కాలేజి ప్రొఫెసర్‌కి ఈ విషయం అర్థంకాక పోవడమా!"

అప్పుడు మా పెదనాన్న నడుంచుట్టూ ధరించిన బెల్టు, ముక్కుమీద జోడు తప్ప వేరే దుస్తులు ఎవ్వీ ధరించిలేడు. అయినా ఈ మాటలతో తిరిగి ఖనిజశాస్త్రజ్ఞుడి పోలికలు వచ్చివేశాయి.

గంటలో సాన్ 'విన్ చెంజియో' నౌకాశ్రయం చేరుకున్నాము. హాన్స్ తన వారవేతనం అడిగి పుచ్చుకున్నాడు—వేతనంతోబాటు వాత్సల్యపూరితమయిన కరచాలనం అతనికి లభించినది.

ఆ క్షణంలో అతనికి మాలో కలిగిన భావసంచలనము కలిగి ఉండకపోవచ్చు. కాని అంతకు మునుపు చెయ్యని పని ఒకటి చేశాడు. వేళ్ల మొనలతో మా చేతులు నొక్కి చిరునవ్వు నవ్వాడు.

45

దేనిని చూసినా ఆశ్చర్యపడనివారుకూడా నమ్మలేని ఈ కథ ఇలా ముగిసింది. కాని మనుష్యుల అపనమ్మకం నాకు అలవాటయిపోయినది.

పడవలు మునిగి కొట్టుకు వచ్చినవారంటే స్ట్రోంబోలీజాలరివాళ్లు ఎప్పుడూ సానుభూతి చూపుతారు. మాపట్ల అదేసానుభూతి చూపారు. నలభై ఎనిమిది గంటలుఆగి, ఒక చిన్న నావలో మెస్సినాకు వెళ్లాము. (ఈ రకం పడవను 'స్పెరోనారె' అంటారు) మెస్సినాలో కొన్ని రోజులు విశ్రాంతి తీసుకుని, బాగా కోలుకున్నాము.

శుక్రవారం, సెప్టెంబర్ 4 వ 'వోల్‌టుర్‌న్' అనే ఫ్రెంచి నౌక ఎక్కి మూడురోజుల తర్వాత మార్సెలెస్‌లో దిగాము. నమ్మల్ని ఇప్పుడు కలవరపెట్టేది ఒకటే—మా దిక్సూచి ప్రవర్తన. దానికి కారణం ఏమిటో నాకు అర్థం కాలేదు. సెప్టెంబర్ తొమ్మిదవ తారీకు సాయంత్రం హాంబర్గ్ చేరుకున్నాము.

మార్టా దిగ్భ్రమ, గ్రౌబెన్ సంతోషం వర్ణించేందుకు ప్రయత్నించను.

"ఇప్పుడు 'హీరో' అయిపోయావ్: ఇంక నన్ను వదిలి వెళ్లక్కర్లేదు, ఆక్సెల్," అన్నది నన్ను పెళ్లి చేసుకొనపోయే ఈ అమ్మాయి.

భూగర్భంలోనికి సాహసయాత్ర

హాంబర్గుకు ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారి పునరాగమనం ఎటువంటి సంచలనం కలుగచేసినదో మీరే ఊహించుకొనండి. మార్టా జారవిడచిన మాటవల్ల ఆయన భూగర్భయాత్రమీద బయలుదేరిన విషయం ప్రపంచమంతటా ప్రాకిపోయినది. ఆయన అంతపని చేయగలడని ఎవరూ నమ్మలేదు. ఆయనను మళ్లీ చూసినతర్వాత కూడా ఎవరూ అంతపని చేశాడని నమ్మలేదు.

కాని హాన్స్ రాక, అయిస్‌లాండ్‌నుంచి వచ్చిన సాక్ష్యం, కొంతవరకూ ప్రజాభిప్రాయం మార్చగలిగాయి.

ఇక మా పెదనాన్న ఒక మహాపురుషుడయిపోయాడు. నేను ఆ మహాపురుషుని తమ్ముడు కొడుకునయి ఊరుకున్నా ననుకొనండి — ఇదేమీ సామాన్యమయిన విషయం కాదు! హాంబర్గ్‌నగరం పెద్దలు మాకు ఒకవిందు ఏర్పాటు చేశారు. సెయింట్ జాన్స్ కాలేజిలో ఉపన్యాసంచేసి మా యాత్ర కథ వివరించారు, దిక్సూచి సంగతి మాత్రం చెప్పకుండా. అదేరోజున సాక్నుస్సెమ్ వ్రాతప్రతి నగరానికి కానుకగా ఇచ్చివేశాడు. అనివార్య కారణాలవల్ల సరిగ్గా భూగోళకేంద్రం చేరుకొనలేకపోయాననీ, అందువల్లనే ఆ అయిస్‌లాండ్ పండితుని అడుగుజాడలలో నడిచి వెళ్ళలేకపోయాననీ చెప్పాడు. ఈ నమ్రత ఆయన కీర్తిని మరింత ఇనుమడింపచేసినది.

ఇంత కీర్తి అసూయపుట్టించటం సహజం. ఆయనను తీవ్రంగా విమర్శించారు; స్వయంగా చూసి, నిర్ధారణ చేసికొన్న ఆయన సిద్ధాంతాలు అప్పుడు ప్రబలంగాఉన్న 'కేంద్రంలో ఉష్ణం' సిద్ధాంతాలకు వ్యతిరేకంగా ఉండటంచేత ఎవరెవరితోనో వాదనలు పెట్టుకొనవలసి వచ్చినది.

నేను మాత్రం ఆయన 'కేంద్రంలో శీతలం' సిద్ధాంతం స్వీకరించలేను, సాక్ష్యం ఎలా ఉన్నా సరే. మధ్య వేడి ఉన్నదని దృఢంగా నమ్ముతాను. అయితే ప్రత్యేకమయిన సందర్భాలలో కొన్ని మార్పులతో మేము చూసిన వింతలకు కారణాలు చెప్పవచ్చునని నా అభిప్రాయం.

వాదవివాదాలు చాలా తీవ్రంగా ఉండగా, మా పెదనాన్న ఉత్సాహానికి ఒక చిన్న అంతరాయం వచ్చినది. ఎంత చెప్పినా వినక, హాన్స్ హాంబర్గు వదిలి వెళ్ళిపోయాడు. సర్వస్వమూ, అతనికి ఋణపడిఉన్న మా వద్దనుంచి అతను ఏమీ తీసుకొనలేదు. అతని మనసు అయిస్‌లాండ్‌మీదకు పోయినది.

"ఫార్‌వెల్" అన్నాడు ఒకరోజు. ఈవిధంగా మా సెలవు తీసుకుని, 'రెయిక్ యావిక్'కి బయలుదేరి వెళ్ళిపోయాడు. సురక్షితంగా చేరుకున్నాడు.

సాహసికుడయిన ఈ వేటగానితో మాకు గాఢమయిన అనుబంధం ఏర్పడినది. ఎవరిప్రాణాలయితే రక్షించాడో వారు అతనిని మరువలేరు. నేను చనిపోయేలోపుగా మరొకసారి అతనిని తప్పకుండా చూస్తాను.

ముగించేముందు, ఈ 'భూగర్భంలోనికి సాహసయాత్ర' అన్ని యెడలలా పెద్ద సంచలనం కలుగచేసినదని నేను చెప్పాలి. ఇతర భాషలలోకి అనువదించి, అచ్చువేశారు. పెద్ద పెద్ద పత్రికలు ముఖ్యమయిన ఘట్టాలు ముద్రించి వ్యాఖ్యానించారు, వాదవివాదాలు జరిపారు. నమ్మినవారూ, నమ్మనివారూ కూడా ఆవేశంతో తమ తమ సిద్ధాంతాలు బలపరచేందుకు ప్రయత్నించారు. బ్రతికిఉండగానే ఈ కీర్తి అనుభవించే యోగం మా పెదనాన్నకు పట్టినది. బార్నమ్ (ఒక పెద్ద సర్కస్ అధిపతి!) ఆయనను ప్రదర్శిస్తానన్నాడు!

కాని ఒక విషయం నన్ను ఎల్లప్పుడూ బాధిస్తూనే ఉండేది. ఈ కీర్తిని పూర్తిగా ఆస్వాదించకుండా చేసేది. మా దిక్సూచి ప్రవర్తన దుర్భేద్యంగా ఉన్నది. శాస్త్రజ్ఞుడికి అర్థంకానిది మనోవేదన కలిగిస్తుంది. సరే, మా పెదనాన్న సంతోషం సంపూర్ణంగా ఉండాలని దేవుని ఉద్దేశ్యం అనితేలిపోయినది.

ఒకరోజు ఏవో ఖనిజాలు సర్దుతూ, ఈ ప్రసిద్ధమయిన దిక్సూచి నాకంటబడినది. కొన్ని నెలలుగా — ఎంత బాధకలిగిస్తున్నదో దానికి తెలియదు!—ఒకమూలపడి ఉన్నది.

నామీద పిడుగు పడినట్లయినది! ఒక్క కేక వేశాను. ప్రొఫెసర్‌గారు పరిగెత్తుకుంటూ వచ్చారు.

"ఏమిటి జరిగింది?" అని అడిగాడు.

"ఈ దిక్సూచి......"

"ఏమయింది?"

"ముల్లు ఉత్తరంవైపు కాక, దక్షిణం దిక్కు చూపిస్తున్నది!"

"ఏమన్నావ్?"

"చూడు ధ్రువాలు మారిపోయాయ్."

"మారిపోయాయా!"

మా పెదనాన్న చూశాడు, నిర్ధారణ చేసుకున్నాడు, ఇల్లు అదిరిపోయేట్లు ఒక్కసారి పైకి ఎగిరి గంతు వేశాడు.

మా ఇద్దరికీ అంతా అర్థమయిపోయినది!

"అంటే, సాక్నుస్సెమ్ అంత రీవం చేరుకున్న తర్వాత ఈ దిక్కుమాలిన ముల్లు ఉత్తరం చూపేందుకు బదులు దక్షిణం చూపించిందన్నమాట!" అని అరిచాడు.

"అలాగే ఉంది"

"అయితే మనం పొరపాటుపడలేదన్నమాట. కాని, ఇది ఎందువల్ల జరిగినట్లు?"

"తేలిగ్గా చెప్పవచ్చు."

"చెప్పబ్బాయ్, విందాం"

"లిడెన్‌బ్రోక్ సముద్రం తుపానులో ఒక 'అగ్నిగోళం' వచ్చిందే, అది మన తెప్పమీద ఇనుమునంతా అయస్కాంతశక్తితో నింపింది—అంతే!"

"ఓ హెూ !" అని కేకవేశాడు ప్రొఫెసర్‌గారు నిరగబడి నవ్వుతూ. "మంచిదెబ్బ తగిలింది — విద్యుచ్ఛక్తి దెబ్బ!"

ఆరోజునుంచి మా పెదనాన్న అందరి పండితులలోనూ అధిక........అయ్యాడు. నేను మానవులందరిలోనూ అధిక....నయ్యాను. ఎందుకంటే మా ఫిర్‌లాండ్ అమ్మాయి కేనిగ్‌స్ట్రాస్ ఇంటికోడలు, గృహిణి అయినది. ఆఅమ్మాయి మామగారే భౌతిక, భూగోళ, ఖనిజశాస్త్ర సంఘాలు అన్నిటిలోనూ సభ్యులూ, సుప్రసిద్ధులూ అయిన ప్రొఫెసర్ లిడెన్‌బ్రోక్‌గారని వేరే చెప్పనక్కరలేదు.

(అయిపోయింది)

వాలి. అంతగాని వారిని అనవసరంగా బాధ పెట్టకూడదు.

ప్రతి చిన్నవిషయాన్ని ప్రమాదమైన విషయంగా తీసుకుని బాధపడే పిల్లలది సున్నితమైన మనస్సు. వీరు దేన్నీ ఓర్చుకోనేరరు. తల్లి వారి అనుగుణంగా మెల్లగా చెప్పాలి. మనస్సుని గాయపర్చకుండా చేసిన తప్పుని చూపెట్టాలి. అంతే కానీ అవసరపడి వార్ని నొప్పించకూడదు.

పిల్లలు ఎక్కువ ఆంక్షలుపెట్టితే మా పక్కింటి అబ్బాయిలా తయారవుతారు. ఆ అబ్బాయి తండ్రి తన చిన్నతనంలో తన తండ్రి మాటని తను కాదనలేదుట. అందుకని తన కొడుకు తనమాట జవదాటకూడదు అని ప్రతి చిన్నవిషయానికి కోప్పడేవాడు. క్రొత్తలో విన్నా, పెద్దవాడవనూ అవనూ నిర్లక్ష్యం పెరిగి ఎదురుచెప్పి తన ఇష్టమొచ్చినట్లు చేయసాగాడు. ఆతండ్రికి మాత్రం కొడుకుమీద ప్రేమ లేదా ? ఉంది కాని పిల్లవాడ్ని అర్థం చేసుకోనేరక పాడుచేసుకున్నాడు.

పిల్లల మనస్సులు

16-వ పేజీ తరువాయి

మా శీల చిన్నప్పటినుంచీ కొంచెం పిలగా ఉంటుంది. అందుకని వాళ్ల అమ్మ అన్నీ తనే చేసిపెట్టేది. కొంచెంకూడా స్వతంత్రం ఇవ్వక పోవడంతో ఆ పిల్ల అన్నింటికీ తల్లిమీదే ఆధారపడింది. ఆఖరికి అత్తవారింటికి వెళ్లితే అందరు ఆడపడుచులు "మా వదినకి వాళ్ల అమ్మే చేయాలి. ఆఖరికి చీరకట్టడం కూడా" అని నవ్వుతారుట. ఆపిల్ల ఏవీ స్వంతంగా ఇప్పటికీ చెయ్యనేరదని అందరూ హేళనచేస్తున్నారు.

అతిప్రేమ, అతి కఠినత్వం పిల్లలకి పనికి రాదు. తల్లితండ్రులు తమ పిల్లల్నందర్నీ సమానంగా చూడాలి. పిల్లల మనస్తత్వాలకి అనుగుణంగా నడుచుకోవాలి. మరీ విచ్చలవిడిగాకాక స్వతంత్రంగా బ్రతకనిచ్చి వారిని వారిగానే పెరగనివ్వాలి. అంతేనే గాని తల్లిదండ్రుల అభిప్రాయాల్ని పిల్లల నెత్తిమీద ఇష్టంలేకపోయినా రుద్దకూడదు. నలుగురు పిల్లలతో కలిసి తిరగనియ్యాలి. ఆడుకోనియ్యాలి.

మగవాళ్లు ప్రొద్దున ఆఫీసు కెళ్తే సాయంత్రము వస్తారు. తల్లే ఎక్కువకాలం పిల్లలతో గడుపుతుంది. కనుక పిల్లల భావిజీవితం బాగుండాలంటే తల్లి తగినంత శ్రద్ధ వహించాలి. అన్నింటి కంటే తల్లిప్రేమ ముఖ్యమైనది. తల్లి తనకు రక్ష. తన్ని ప్రేమిస్తుందని ఆ పిల్లలకి తెలిసినపుడే పిల్లలు ఆనందంగా పెరుగుతారు. తల్లి తమని నిర్లక్ష్యంచేస్తోందని అనిపిస్తే లేతహృదయాలు నొచ్చుకుంటాయి. ఆ హృదయాల్లో నాటుకుపోయిన అభిప్రాయాల్ని చెరపటం కష్టం. అతి గారాబంతోటి పిల్లల్ని పాడుచేయకుండా ప్రేమతో సాకుతూవచ్చినపుడే పిల్లలు ఆరోగ్యంగా ఆనందంగా పెరుగుతారు. నేటి బాలలే భావిపౌరులు. అలాంటప్పుడు వారివిషయంలో తగుజాగ్రత్త వహించాలి. వారి లేత మనస్సులని గాయపర్చకుండా పెంచడం తల్లి కర్తవ్యం. ★

కానీ తను అధ్యాపకుడు—దర్జా, ఠీవి చూపాలి. లోపల ఎంత బాధపడుతున్నా పైకి పొక్కనీక దాచుకోవాలి. "నీకు ఆ అమ్మాయి నచ్చింది సరే! ఆ అమ్మాయి నీముఖం చూచి ఏమంటుంది?"

"అదేమిట్రా! మొన్న ఎగ్జిబిషన్‌లో రెండు వారాలు కన్పించింది. గర్ల్స్ పాలిటెక్నిక్ మెట్ల దగ్గర ప్రతిరోజూ కూర్చునేది... నేను చూచీచూడనట్లు నిల్చుంటే బయలుదేరేది తన చెలికత్తెతో—అదే—అజంతా సుందరి. వెనకాలే ఎంతదూరం వెళ్ళానని! ఒకరోజు అజంతాసుందరి నన్ను చూపిస్తూ ఏదో అనింది—ఆ అమ్మాయి—లిల్లీ అని పేరుపెట్టుకున్నాను.. నవ్వి, సిగ్గుపడి అటుతిరిగిపోయింది! ఇదంతా నాటకమట్రా!" మల్లిబాబు హృదయం పగిలిపోతూవుంది.

రావు అన్నాడు, "సరే, రేపు ఆమె బస్సుదిగేటప్పుడు అదేరోడ్డులోరా ! మోటారుసైకిలు వేగంగా తీసుకొచ్చి మీదికి రానిచ్చబోతాను—రక్షించు."

మరుసటి రోజు బస్సులోంచి దిగింది మామూలుగా.. వల్లటి చెలికత్తె వెళ్ళిపోయింది ముందుగానే. ఉన్నట్లుండి. ఓ మోటారుసైకిలు దబదబలాడుతూ పైకి రాసాగింది. మల్లిబాబుగుండె గుబగుబలాడింది. లిల్లిమాత్రం ఏం తొణకలేదు. చేతులో పుస్తకాలు సర్దుకుంటూ రోడ్డుకు ఒక ప్రక్కవే నిలబడిపోయింది. మోటారుసైకిలు శరవేగంతో ఆమెప్రక్కగా వెళ్ళిపోయింది. తలెత్తి చూచేసరికి మల్లిబాబు 'హై.ము.కా.' వారిపెంటకుప్పమీద తల్లకిందులుగా ఒక్కమెట్టు తక్కువగా పడివున్నాడు. లేవబోయి, మళ్ళీ పడ్డాడు.

ఇంతలో గజేంద్రమోక్షంలో విష్ణువులాగా, చెడిపోయిన లారీకి మెకానిక్‌లాగా, పాఠంచెప్పలేని లెక్చరర్‌కు బెల్లులాగా వచ్చేసింది లిల్లి. ఆమెముఖంలో దరహాసచంద్రికల్ని, కరుణాకిరణాల్ని కళ్లతో పట్టుకుని, లేచి, నిల్చున్నాడు. జుత్తు రేగిపోయింది. టై పక్కకు తిరిగిపోయింది. మల్లె పూలలాంటి షర్టు మట్టిపాలైపోయి, కలువలాంటి పంట్నాం

లిల్లీ - మల్లీ

17-వ పేజీ తరువాయి

మాసిపోయింది. కొత్తగా పాలిష్‌వేసిన బూట్లు పేడ పారాణిపూసుకున్నాయి.

"సారీ! మీరు జాగ్రత్తగా నడవాలిక్కడ" అంది లిల్లి ట్యూన్‌చేసిన ఫోర్కు సొనోమీటర్‌మీద ఉంచితే వైరుమీది రైడర్ ఎలా నృత్యం చేస్తుందో తెలుసు మల్లిబాబుకు. మనస్సు ట్యూన్‌కాగా హృదయంకూడా అలాగే చేసింది.

"మీ పుస్తకాలు...." తీసి ఇచ్చింది లిల్లి మల్లిగ్రంథరాజాన్ని.

"డాంకెన్‌జీ" అన్నాడు జర్మన్‌లో పడిపోయి.

"అంటే....పుస్తకం పేరా?"

"నైన్...ఎస్ ఇస్ట్....థాంక్స్ అని..." పుస్తకం చూసిందామె....

"ఎర్రని బార్డర్‌తో తెల్లగా వుంది అటామిక్ స్పెక్ట్రా."

"మీరు స్టూడెంట్సా?"

"కాదు......ఫిజిక్స్ లెక్చెరర్ని......" పుస్తకం వేపు చూచాడు. మరోక్షణంలో వెన్నెల కరిగిపోయింది. మందగమనజితరాజమరాళిలాగు మల్లిబాబు హృదయస్పందనంతోబాటు, లిల్లి మలుపుతిరిగి వెళ్ళిపోయింది. వేయివాట్ల బల్బు ఒక్కసారిగా ఆరిపోయినట్లనిపించింది. మల్లి రూంకి పోయి కూర్చున్నాడు. 'అటామిక్ స్పెక్ట్రా' పుస్తకాన్ని గుండెలమీద వుంచుకుని క్షణంసేపట్లో లిల్లిచేతుల్లోనుంచి అందులోకి ప్రవహించిన మధురకిరణాలవల్ల ప్రజ్వలిస్తూన్న కాంతిని కృత్రిమ రేడియో ధార్మికతో పోల్చుకుంటూ కండ్లు మూసుకున్నాడు....

గైగర్ ముల్లర్ కౌంటర్‌లో బల్బులు వెలిగినట్లు, ఆక్సిజన్‌లో సల్ఫర్ మండగా నీలంరంగు వచ్చినట్లు మెర్క్యురీ రెసొనెన్స్‌లైన్ (2537 ఆంగ్‌స్ట్రామ్) లాగా, హిమాలయాలమంచు ఆకాశంలో రంగరించిన వర్ణంలాగా అతని కలలు వెన్నెల్లో వెలిగిపోయాయి......హైడ్రోజన్‌కన్నా తేలికయింది మనస్సు....

సుడిగాలిలాగా దూసుకువచ్చాడు రావు...... హిమాలయాల కొననుండి పసిఫిక్‌మహాసముద్రంలోకి పడ్డాడు కలల్లోంచి మల్లిబాబు ఆ తాకిడికి.

"ఇడియట్! మోటారుసైకిలు ప్లాను పాడుచేశావ్!" అన్నాడు మల్లిబాబు తలలో ఇంకా కొంచెం వెన్నెల మిగిలివుండి, జవాబు రాలేదు. నోట్లో అమృతం రుచి ఇంకా వుంది.

"పోయి పోయి పెంటకుప్పలో పడ్డావు—పడేదేదో ఆమె కాళ్ళదగ్గర పడివుంటే పోయేది..."

"ఏం చేసేదిరా, మిలిటరీలాగా వస్తుంటే...."

"మరి మీ బామ్మలాగా, రెండెడ్లబండిలాగా వస్తుందేమిటి.....ఇది మోటార్ సైకిలోయ్.... అయినా అంతగా చెప్పానే....అలా కాళ్ళు తేలేస్తే ఎలాగు...లిల్లి నిన్ను చూచి, నవ్వుకోని పోయివుంటుంది. .....మళ్ళీ మొదలు" మల్లి కళ్ళు మూసుకుని పెంటకుప్పఘట్టాన్ని ఒక్కసారి స్విచ్‌వేశాడు. వెన్నెల్లో ప్రకృతిదేవతలాగా జింక్ సల్ఫైడ్ ప్లేట్ మీద సింటిలేషన్స్‌లాగా వెలిగింది లిల్లి దరహాసం.

ధుమధుమలాడుతూన్న రావుకు ప్రశాంతంగ పెంటకుప్ప ఘట్టాన్ని—మాటకు మాట—వినిపించాడు. మల్లిబాబు—వెంటనే రావుముఖంలో కళ్ళు పెద్దవయిపోయాయి. వాడి ముఖంమీద నీళ్ళు చల్లడానికి లోనికి పరిగెత్తాడు మల్లిబాబు.

రావు పొద్దున్నే మొదలెట్టాడు పరిశోధన.

"ఆమె నడుస్తూంటే హంసలు నడుస్తోట్లుంటుంది"

"ఓ. కె."

"ఆమె జడ నల్లత్రాచు.....చివర నాల్గు పాయలు.....మధురంగా కాటేశాయి అవి......"

"ఇంకా చెప్పు"

"కండ్లు ఏమని వర్ణించను?...."

"పెదవులు ఎలా వున్నాయి?"

లిల్లీ - మల్లి

"పెదవులా? నైట్రొజన్ పెరాక్సైడ్, ఫెర్రిక్ ఎసిటేట్, పులి చంపిన వేడినెత్తురా...."

"ఒరేయ్.... ఆ కవి ఇంకా బతికే వున్నాడ్రా..."

"ఆమె కళ్ళల్లోంచి వచ్చేవి గామారేస్‌కాదు—ఆల్ఫాకాదు...బీటాకాదు....అవి ఆండర్సన్ కనిపెట్టిన కాస్మిక్‌రేస్.....బిలియన్ బిలియన్ల శక్తి ఉంది.... నా హృదయాన్ని తూట్లు చేసేశాయి అవి....."

"ఎత్తు, బరువు వగైరాలు...."

ఎత్తా? నా హృదయం అంత ఎత్తు...... ఏజ్ హై ఏజ్ మై హార్ట్...బరువు ఎంతో?.... ప్రస్తుతం తెలియదు....కాలం వదిలెయ్......"

"వయస్సు?"

"నవనవోదయ యవ్వనారంభదశ ...... కళ్ళు విప్పిన కలువపూవులాంటి వయసు.....షోడశ వర్ష ప్రాయ......" పుస్తకం మూసేశాడు రావు.... కలం ఖల్లమీద ఉంచాడు....

"మరి ఏ స్టాపులో దిగిందన్నావ్......ఊఁ! నారాయణ గూడా.....ఎక్కడి ఎక్కడ.....చిక్కడపల్లి, నారాయణగూడా, బర్కత్‌పూరా, గోల్కొండ చౌరస్తాలల్లో ఎక్కడైనా సరే......

"ఒకరోజు చిక్కడపల్లి స్పెషల్‌లో పోయింది.... మరోరోజు ఏత్తై బీ, లోంచి దిగగా, నా కండ్లు రికార్డు చేశాయి......"

"వైశాల్యం కొంచెం ఎక్కువే.....ఓ కాగితం ఇలా ఇవ్వు......"

మల్లిబాబు అందించాడు. దానిమీద ప్లాను గీచాడు. రావు. ఇది బర్కత్‌పురా బ్రిడ్జి....ఇది చిక్కడపల్లి... ఇది మహిళామండలి....ఇది ఫిఫ్టీ—బీ నిలిచే చోటు.... ఆమె నారాయణగూడా, లేక దీపక్‌మహల్ స్టాపులోనే దిగుతుంది ఎప్పుడూ! అంతేకదూ?"

"మూడు నెలలు పరిశోధనలుచేసి, నిర్ధారణ చేశాను" ఒక సంవత్సరం రిసర్చిచేసి, వదిలేసిన మల్లిబాబు అన్నాడు.

"మరయితే ఆమె వుండేది క్వార్టర్స్‌లోకాదు..... నారాయణగుడాలోకాదు. రెంటికీ మధ్య......"

"ఇక్కడ......" అన్నాడు మల్లిబాబు తన్మయతతో.

"ఎక్కడ.....తటాలున వెనక్కి తిరిగాడు రావు.

"హృదయంలో......" మాటలు మధురంగా వచ్చాయి.

"నోర్మూయ్......ఛస్తుంటే...."

"నిజంరా....మొన్నట్నించి బరువులో రెండు పౌన్లు తగ్గిపోయాను....తేలికయిపోయింది వళ్ళు.... నా హృదయం దొంగిలించుకుపోయింది కదా...... ఒరేయ్ క్రిమినల్‌కేసు నడపలేముట్రా ?"

"ఎందుకు నడుపలేం—షట్—నోర్మూయ్..."

" హే భగవాన్......మైన్‌గాట్...."

"జర్మన్‌లో వాగద్దని ఎన్నిసార్లనాలి!" అరిచాడు రావు......

"ప్రభూ! మదనా! ఓ వీనస్! ఎన్నాళ్ళీ శిక్ష నాకు!" రావు దగ్గర చేరాడు ..... అటూ ఇటూ పచార్లుచేయసాగాడు.

"ఒరేయ్! ఆమెపేరు తెలుసుట్రా నీకు...."

"లిల్లీ ...... నేను పెట్టుకున్నపేరు ...... లిల్లీలాంటి లలితమైన శరీరం.....ఎండలు తక్కువ చేయమని మెటీరియాలజీ డిపార్టుమెంటుకు ఉత్తరం కూడా పంపాను నిన్న."

"అసలుపేరు తెలుసా లేదా?"

"ఊహూ! ఆఫ్టరాల్, వాటీజిన్ నేమ్?" 'ఏ రోజ్ స్మెల్స్...'

"షేక్స్‌పియర్ కాలం పోయిందిరా నాన్నా, పేరులేందే కథ నడవదు.....ఎలాగయినా కనుక్కోవాలి! కనీసం ఎక్కడ చదువుతోందో తెలుసా?"

"ఏమో! ఎనిమిదో నెంబరు బస్సు ఎక్కుతుంది..."

"చేతుల్లో డిసెక్షన్ బాక్సుంటుందా?"

"ఊహూ......నా ఆశలు, ఆయాశలు, భావి జీవితం మాత్రం పిడికెట్లో పెట్టుకుని...."

"షటప్-స్కేలూ,జామెట్రీబాక్సు ఏదయినా..."

"ఏమో ...... కాని వేళ్ళుమాత్రం—ఓ—కీరో బ్రతికుంటే పడి చచ్చేవాడు...... వేళ్ళు సన్నగా, మొనతేరి ఉన్నాయి.... నిగనిగలాడే ఆ వ్రేళ్ళమీద చంద్రుడిలాగు గోళ్ళు ..... పొడుగ్గా, తెల్లగా......సన్న జాజుల్లాగా......"

"మరి పేరు తెలీదు....ఎక్కడ చదివేదీ తెలియదు......ఇల్లు తెలియదు......ఎలా చావాలిరా!"

"బాబూ, నీమీద అన్ని ఆశలూ పెట్టుకున్నాను.... నీ ముక్కుకి నా పంచప్రాణాలు మేకుకు తగిలించి వట్లు తలిగిలించాను .... చచ్చానో.....నీ పాలిటి దెయ్యమై పట్టుకుంటాను."

"నీ మొహం.....ఆలోచించనీ అసలు.....ఎనిమిదో నంబరు బస్సులు చాలాచోట్లకి పోతాయి.....ఒకటి సెక్రటరీయేట్.......పుస్తకాలున్నాయి కాబట్టి అది వీల్లేదు.....తర్వాత హోంసైన్సు కాలేజీ....అది కావచ్చు"

"మరి ఎలా కనుక్కోవటం....."

"రేపు శలవు పెడదాం....ఇద్దరం ఎలాగో అదే బస్సులో ఎక్కుదాం! ముందుగా కూచుందాం. అనుమానం కలుగకుండా డి. పి. ఐ. ఆఫీస్ దగ్గర దిగుదాం........ఎవరన్నా అడిగినా, ఆ యమకూపంలో పనివుందని చెప్పచ్చు......చూద్దాం"

"ఒరేయ్ పోదాం పద...." అన్నాడు మల్లిబాబు.

"హొటల్‌కేనా? పద" ఇద్దరూ నడిచారు బయటికి.

* * *

మరుసటిరోజు మల్లిబాబుకు నాలుగు గంటలకే తెల్లవారింది....నిద్రలేకమునుపే ఒక్కసారి శుక్లాంబరధరం అని శ్లోకం పఠించాడు.....తను అనుకున్నపని పూర్తయితే ఆకుపూజ ఖాయం అనుకున్నాడు ఆంజనేయస్వామికి......బడే చౌడీలో....

అరగంటసేపు ముఖం సానపట్టించాడు ముందు. తాపీగా మరో ముప్పావుగంట క్షవరం చేశాడు. దాదాపు పదినిముషాలు మీసాలు కత్తిరించాడు. నూనె తలకు పట్టించి, దువ్వుకునేముందు రెండుచోట్లు—వాసనకోసం—సెంటు ప్రోక్షించాడు. తొమ్మిదింటికల్లా బట్టలు వేసుకున్నాడు. మడి

గాలిలా వచ్చాడు స్నానాల గదిలోనించి రావు. మూర్తి వేపు చూచాడు

"తీసెయ్ ఈ గుడ్డలు! ఊ! ఒక్క నిముషంలో .. క్విక్"

"ఒరేయ్ .. ఇది నా ఫేవరిట్ డ్రస్‌రా ..."

"షటప్—పెట్టేటి—ఊ అక్కడ నిలబడు"

పదినిముషాల్లో తయారయాడు మల్లిబాబు. వొక్కునొక్కుల జుత్తులోంచి నవపుష్ప పరిమళాలు గాల్లోకి తేలివచ్చాయి ముఖంలో నల్లని మీస కట్టు ప్రకాశించింది. నీలపు ఉలెన్ లాగు మీద షర్టు, నీలాకాశంలో కలిసిపోయింది. పింక్ కలర్ నైలాన్ టై పాముకుబుసంలాగు గాలికి నృత్యం చేసింది. బూటుపాలిష్‌లో ప్రపంచం ప్రతిఫలించింది

"చేతిగుడ్డలో సెంటు వేశావా?"

"ఊ" సగం ఏడుపుతో అన్నాడు తెల్ల డ్రస్ వేపు బాధగా చూస్తూ.

"ఇంక నడువు—దొడ్డకాళ్ళు వేయకు ... ఠీవిగా, వరపూజ పెండ్లికొడుకులాగా నడు .... నిన్ను చూచి, లిల్లి మూర్ఛపోవాలి .వెధవా, కుంక లాగున్నావ్—పద.. "

కుడికాలు బయటవుంచాడు మల్లిబాబు.

"ఎవరన్నా తుమ్మినట్లు ."

"నోర్ముయ్ అపభ్రంశపు మాటలు.. ." ఉరిమాడు రావు

హోటల్లో రావు ప్లేట్లు ఎగరదీశాడు మల్లిబాబుకు ఏమీ సహించక వేడి చారూ, కాస్త మజ్జిగా రుచిచూచాడు టైము తొమ్మిదీ ముప్పావయే వరికి ఎనిమిదో నంబరు క్యూలో వున్నారిద్దరూ.. .

అయిదు నిముషాలయింది కోఠీ బస్సుస్టాపు అన్నీ మనుష్యులతో తేనెటీగ తెట్టులాగ అయిపోయింది. సిరా అంగడిలోకి వెళ్ళివస్తున్నారు కొందరు. కొందరు సిగరెట్లు కాల్చేస్తున్నారు . హఠాత్తుగా అన్నాడు మల్లిబాబు.

"ఒరేయ్ మన పిరియుల్ టిక్కు టిక్కు మంటూందిరా"

"ఏవైపు డైరెక్షన్ ఇస్తూంది?"

"పది గంటల పొజిషన్"

మరోక్షణంలో కణ్వాశ్రమంలో శకుంతలలాగా అజంతా సుందరి రూపంలో ప్రియంవదతో కొందరు బాడీగార్డులతో కోఠీ బస్సుస్టాపు అన్నిటిమీదా, మహోజ్వలకాంతి ప్రసరిస్తూ, యాతాయాత శకటాల్ని అవలీలగా తప్పించుకుంటూ, రాసాగింది లిల్లి మల్లిబాబు హృదయం ఉన్నచోట్లో చిన్న తుఫాన్ మొదలయింది

"మాట ఇరవయి — ముప్ఫయి — ముప్ఫయి అయిదు" అన్నాడు.

"ఏమిట్రా!"

హృదయస్పందనం—" వినీ వినబడకుండా అన్నాడు మల్లిబాబు ఆడవాళ్ళందరూ నిల్చున్నారు స్ట్రాటెజిక్— పొజిషన్స్‌లో. తల తిప్పి, ఓమారు చూచింది కథానాయికి క్షణంలో శతసహస్ర సహస్రాంశలో మల్లిబాబునీ, అతని మిత్రుడినీ గమనించీ, గమనించనట్లు చూచింది జడ కుడిభుజం చుట్టూ ప్రదక్షిణంచేసి గాల్లోకి ఎగిరి, ఒక డజను హృదయాల్ని ఎగరవేసి, వెనక్కు చేరింది విజయోత్సాహంతో.

మల్లిబాబు ఫిజిక్స్ స్టూడెంట్ కాబట్టి ఆ త్రుటికాలంలో జరిగిన అల్ట్రాహైస్పీడ్ ఎలక్ట్రానిక్ రియాక్షన్‌ను పసికట్టాడు ఎలక్ట్రానులు దాదాపు కాంతివేగంతో పోతాయి అవి ఒక అణువులోని న్యూక్లియస్ దాటడానికి 10—23 సెకన్లు పడుతుంది. అంతకన్నా వేగంగా జరిగిందీ సంఘటన. ..

"రిజిస్టర్డ్!" అన్నాడు రావు పెదవులు కదల్చకుండా

"ఇష్ బిన్ నిష్ట్ జిషర్—" అన్నాడు జర్మన్‌లో. వెంటనే తెలుగులో "సరిగా తెలీదు అయినట్లే"

బస్సు వచ్చింది ముందుగా అమ్మాయిల పటాలం ఎక్కింది త్రోసుకుంటూ, తొక్కుకుంటూ ఎక్కారు

"తలవని తలంపుగా నేనొక గొప్ప విషయం కనిపెట్టా" శాస్త్రపరిశోధకుడు తన మిత్రుడికి చెబుతున్నాడు.

"అదేమిటో తెలుసుకోవచ్చా?" మిత్రుడు ఉండపట్టలేక అడిగేశాడు.

"సిరాబుడ్డి దగ్గర ఉంచే ఫౌన్‌టెన్ పెన్‌ని కూడా మామూలు కలంగా వాడుకోవచ్చు. ఫౌన్‌టెన్ పెన్‌లో సిరా పోయవలసిన అవసరమే ఉండదు!" శాస్త్ర పరిశోధకుడు తాపీగా సమాధానం చెప్పాడు.

ఏం. కె. రావు (మద్రాసు)

ఇద్దరూ కొంత ముందుగా కూర్చున్నారు ఇద్దరూ. బస్సు కదిలింది.

"డి పి ఐ ఆఫీస్ రెండు ..." అన్నాడు టిక్కట్లు తీసుకోటానికి రావు

బస్సు సాగిపోయింది. అబిడ్స్, నాంపల్లి, పబ్లిక్ గార్డెన్స్, లక్డీకాపూల్, పైదుగా డి పి ఐ ఆఫీసుకి. మిత్రులిద్దరూ గబగబా దిగారు. పిట్ట ఎగిరిపోయింది. ఇద్దరి ముఖాలూ బొగ్గులాగు అయిపోయాయి. ఇద్దరూ హోం సైన్సు కాలేజీ ఆవరణలోకి పోయే యువతీ లలామలందర్నీ టెస్ట్ చేశారు ఎక్కడా అంతు దొరకలేదు మల్లిబాబు దాదాపు ఏడ్చేశాడు.

"పరకాయప్రవేశం ఏమయినా వచ్చేమో— పైథాగరస్ అనేవాడు . "

"నోర్ముయ్ ..."

ఇద్దరూ అకౌంటెంట్ జనరల్ ఆఫీసు బస్‌స్టాప్ చేరుకున్నారు రుమాలుతో ముఖం తుడుచుకున్నాడు మల్లిబాబు. చెమటతోబాటు ముఖంలో కళ కూడా ఎగిరిపోయింది. ఇద్దరూ రిక్షాలో రూముకి చేరుకున్నారు

"ఎలా ఎగిరిపోయిందిరా థాట్లో ! మధ్యన ఎక్కడా కాలేజీలు లేవే, నాకు తెలిసి—వారెవా ! సోడియం బాబూ నీ డార్లింగ్!" అన్నాడు రావు మంచినీళ్ళు తాగి

"పొటాషియం అనరా! నా డార్లింగ్ అమాత్రం వుండకపోతే ఈ స్టూడెంట్లూ, రోడ్డు సైడు రోమియోలూ, ఇతర రకరకాల కీచకులకూ చిక్కకుండా తప్పిచ్చుకు ఎలా పోగలుగుతూంది! హాట్స్ ఆఫ్ టు యూ లేడీ ఆఫ్ మై హార్ట్!" అన్నాడు మల్లిబాబు.

"మరి ఆ అమ్మాయి మెట్రిక్ ప్యాసయినట్లు తెలుసునా? కాలేజీలోలేక, ఉద్యోగంలేక ప్రతిరోజూ అదే సమయానికి ఎక్కడికి పోతున్నట్లు!"

"మై డియర్ షెర్లాక్‌హోమ్స్, ఒక్కసారి మన ప్లానంతా దులిపి ఆరవేయి! మనం అసలు సంగతి వదిలేశాము. కనీసం మర్చిపోయాము టెంపరరీగా! ఆమె పేరు తెలుసుకోలే దింతవరకూ!" బల్లమీద పుస్తకాలు సర్దుతూ అన్నాడు

"ఒరేయ్! ఆ నీలం అట్ట పుస్తకం ఏమిట్రా!"

"ఇదా! ఇది ఓ జి ఏ రాఫిల్ టిక్కట్ల పుస్తకం. లెక్చరర్లయినందుకు మా ప్రిన్సిపాల్ మా మెడలకు కట్టిన ప్రతిబంధకం! పన్నెండు రూపాయల ఆముదం!" విసుగ్గా విసిరేశాడు దాన్ని మల్లిబాబు. కాగితాలు తీసి ఆలోచించసాగాడు రావు 'కౌంటర్ ఫాయిల్' వుంది అడ్రస్—పేరు ఎగిరి దూకాడు

"మిత్రమా! పద " అన్నాడు

"ఒరేయ్! రూపాయున్నర వదిలింది చాలు! సాయంత్రం సినిమాకు [illegible]చ్చు ఇప్పుడు మాత్రం దయచేసి" అన్నాడు మల్లిబాబు

"ఇడియట్! పదరా అంటే " లాక్కుపోయాడు మల్లిబాబుని రావు .

ఊరంతా తిరిగి పదిమంది దగ్గర లేదనిపించుకుని, ఎలాగో కష్టపడి ఎనిమిది టిక్కట్లు అమ్మగలిగారు ఇద్దరూ కలిసి. ఇక నాలుగు మిగిలాయి. హోటల్లో కూర్చుని ఉపాయం వివరించాడు రావు. ..

"చూడు! ఆ అమ్మాయి ఎక్కిన బస్సులో ఎక్కు! నారాయణగూడాలో దిగి,ఆమెతోపాటు నడు! దార్లో పలకరించు! చిన్నటి పరామర్శ కానిచ్చి, ఎలాగో అమ్ము! అడ్రసూ, పేరూ వస్తాయి అంతే సబ్జాయ్!

"ఒకవేళ కాదంటే, డబ్బు లేదంటే . ."

"నోర్ముయ్యరా ఏబ్రాసి మొగమా! 'మీ ఇష్టం వచ్చినప్పుడే ఇవ్వండి ... రేపు 'అనలేవూ . .పాపం నోరు తెలియని పసివాళ్ళను చంపుకు తింటావే రోజూ. ఆమాత్రం సేల్స్‌మన్‌షిప్ ఏడు!"

సాయంత్రం ఆరుగంటలకి మేఘాలమీద ఆడుకుంటూ, 'నా హృదయంలో నిదురించే చెలీ' అని పాడుకుంటూ వచ్చాడు మల్లిబాబు ఎగిరి లేచి కూర్చున్నాడు రావు. టిక్కెట్ కౌంటర్ ఫాయిల్ చూచాడు. అదిరిపోయాడు . పేరుంది !

"ఒరేయ్! ఎలా చేశావురా! మళ్ళీ చెంటకువ్వ..." లారెన్స్ బలివియర్, గుమ్మడి, రొనాల్డ్ కోల్మన్,

లిల్లీ - మల్లీ

లను దాటిపోతూ, అభినయించాడు మల్లిబాబు. జగ్గయ్యలా గొంతుమార్చి చెప్పసాగాడు

"ఆమె అలా రోడ్డంట వచ్చింది నేను ఇలా నడిచాను ముందామె చూచింది—ఓరకంటకాదోయ్ ఆ కలువ చలువంతా నామీద ప్రసరించింది .. చెప్పాను నేరుగా 'దానికేం' అంది 'ప్రస్తుతం నా దగ్గర లేదం'ది వదుల్తానా! భయపడకు అన్నాను నవ్వింది "

"ఏవిటీ!"

"యూ, మైన్ కిండ్, అంటే మై ఛైల్డ్! నవ్వింది! తర్వాత తనే ఆ మెలలిత హస్తాల్తో రాసి ఇచ్చింది ... ఈ కలంతో హా! ఓ కలమా! కలువతూటిలాంటి ఆ హస్తాలు పట్టుకున్నాయి నిన్ను! పోయిన జన్మలో ఏం పుణ్యం చేశావు! ఆ పుణ్యం వచ్చే పంచాక్షరీ మంత్రోపదేశం శాయవా నీ యజమానికి!"

" ఊ! తర్వాత "

"ఇద్దరం నడిచాం ఆమె పనివుండి ముందే దిగిందట! తెలుసా! హెూం సైన్సే ఆమెది నా పేరు తప్ప అంతా చెప్పాను... గుడ్ ఈవెనింగ్ చెప్పాను .. వచ్చేశాను... వెనక్కి తిరిగి చూద్దునుకదా ఆమెకూడా తిరిగి చూస్తుంది ఓ వండ్రఫుల్!

"ఒరేయ్ పేరు చూచావా పూర్తిగా"

"యస్! లిల్లీ కొంచెం మారి లలిత అయింది! అంతే! కాని నా హార్టులో, ఇన్నర్ కోర్టులో మరో లక్ష కాండిల్స్ వేయించింది! పవర్ షార్టేజి ఏమున్నా కానీ!"

"ఇడియట్! కథ అడ్డం తిరిగింది చూడు"

"ఏమిట్రా బాబూ!" అన్నాడు మల్లిబాబు అర్థంకాక.

"ఈ పేరు చూచావా, లలితా షెపర్డ్! అర్థమయిందా!"

"అవును—నాకూ తెల్సు . ఓరి బాబోయ్! హా హాతవిధీ! ఇందాకా గ్రహించలేదు! నేనేం చేతు నోయ్ ." మల్లిబాబు పడిపోయాడు నీళ్ళు చల్లి కూర్చోబెట్టాడు రావు .హెూటల్నించి కాఫీ తెచ్చి ఇచ్చాడు

"ఇప్పు డెలాగురా! ఇన్ని కలలు కన్నానే, ఇన్ని ఆశలు పెట్టుకున్నానే .మరింక ఇదంతా విషాదాంతమేనా రావు పచార్లుచేయసాగాడు ... మల్లిబాబు తండ్రి అపరయముడు ఆరడుగుల విగ్రహం విస్ఫులింగాల్ని తయారుచేసే వాన్ డి గ్రాఫ్ జెనరేటర్‌లాంటి కళ్ళు—మడీ మైలా, స్నానంపానం, జపం, హెూమం చేసే అపరవైదీకి మరి లిల్లీ ఏమో షెపర్డ్ అనివుంది కాబట్టి—క్రిస్టియన్ మాట్లాడితే మల్లిబాబునాలిక దర్భతో కాల్చి ప్రాయశ్చిత్తం చేయగల డాయన .

"ఏమిరా! ఏం చేయమంటావు!" అన్నాడు రావు

"మరేం చేస్తాను. . రేపు అమెరికాకు పోటానికి దమ్మిడీ ఇవ్వడు ఈ మాట చెపితే చెప్పకపోతే నేను అమెరికాకాదు అండమాన్లకు పోవాల్సిందే "

"మరి అటో ఇటో తేల్చుకోరా!"

"అంతేరా మా నాన్నకు జాబు రాసేద్దాం .. వివరంగా ..." కాగితం పెన్ తీసుకుని కూర్చున్నాడు

మల్లిబాబు రావు పచార్లు చేస్తూ చెప్పడం మొదలు పెట్టాడు .

"మ—రా—రా—శ్రీ దైవ సమానులయిన నాన్న గారికి, మల్లిబాబు నమస్కరించి వ్రాయునది .. ఈ ఉత్తరం చదివి మీరు కోప్పడగల అవకాశం వుందని ముందే విన్నవించుకుంటున్నాను నా వయస్సు ఇప్పుడు ఇరవయినాలుగేండ్లు . మైనర్ తీరింది నెలకు రెండువందల ముప్ఫయి అయిదు రూపాయల ఉద్యోగం, యం యస్ పీ డిగ్రీ వున్నాయి

ఈ వేసవి సెలవల్లో నేను వివాహం చేసుకోదల్చుకున్నాను. అమ్మాయి కుటుంబంకానీ, డబ్బూ దస్కంకాని అనవసర విషయాలు నాకు నాకా అమ్మాయి అంటే ప్రాణం . ఎలాగూ మీరు బాధ పడుతారని తెలుసు . మీ కాబోయే కోడలిపేరు లలితా షెపర్డ్ పేరు సూచిస్తున్నట్లుగా ఆమె క్రిస్టియన్ కావచ్చు మతాలూ, కులాలూ, నక్షత్రాలూ, గోత్రాలూ పవిత్రప్రేమకు అడ్డురాలేవవిమీకుతెలుసు

"చచ్చేవరకూ మీ తాత తెలివితోనే ఉన్నాడు కదూ?" పరామర్శించడానికి వచ్చిన పెద్ద మనిషి అబద్ధయ్యను అడిగాడు. "ఏమోనండీ! రేపు ఉదయం వీలునామా చూసిన తరువాత గాని చెప్పలేం" అబద్ధయ్య రహీ మని సమాధానం చెప్పాడు.

కోణంకి సావిత్రమ్మ, మద్రాసు.

వివరాలు తర్వాత రాస్తాను . అమ్మతో నేను బాగుగా నున్నానని చెప్పండి . నమస్కారాల్తో ఈ ఉత్తరం ముగిస్తున్నాను ... మీ

మల్లిబాబు "

ఆ సాయంత్రం జనరల్ పోస్టాఫీసులో పడేసి వచ్చారు లెటర్ని క్వాలిటీలో కాఫీ త్రాగి ఇద్దరూ .

మూడోరోజు పొద్దుటికి దిగాడు మల్లిబాబు తండ్రి ఆ సమయానికి మల్లిబాబు కాలేజీకి పోవటానికి తయారవుతున్నాడు .. రావు ముందుగా పోయాడు

"ఎప్పుడు నాన్నా రావటం?" అన్నాడు మల్లిబాబు

"ఎన్ని గంటలకురా కాలేజీ" అన్న ఒక చిన్న భూకంపాన్ని మల్లిబాబు చెవులో బాటు యుక్రెయిన్‌లోనూ, గుల్మార్గ్‌లోనూ, ఉస్మానియా యూనివర్శిటీలోనూ సైస్మోగ్రాఫ్‌లు రిక్కార్డ్ చేశాయి

"పదిన్నరకు . .ఏం?"

"త్వరగా పద వర్జ్యం వస్తుంది"

"ఎక్కడికి నాన్నా . "

"బయటికి నడవరా ."

అర్థం కాకపోయినా అనుసరించటం ఆంధ్రులకి పరిపాటి అని బుజావు చేశాడు మల్లిబాబు బర్కత్‌పురాలో ఒక ఇంటికిపోయారు ఇద్దరూ మల్లిబాబుకు అక్కడగాని తెలియలేదు తాము పెండ్లి చూపులకు వచ్చినట్లు

"నాన్నా, నా ఉత్తరం.. "

"ముందు చూడరా . ఉత్తరం తర్వాత ..." అన్నాడాయన మందహాసస్మిత వదనుడై .

అయిష్టంగా కండ్లు పైకెత్తి చూచి, క్షణం పాటు నమ్మలేక, మరోక్షణంలో కళ్ళు మూసుకున్నాడు

"లోపలికి పోమ్మా " అన్నారు ఆయన.

కండ్లు తెరిచి చూచేసరికి ఆమె అంతర్థానమవుతూ కన్పించింది

"నాన్నా! ఇదేమిటి!

"నీ కాబోయే పెండ్లాం! పోర్మానుకుని నడు ఇంటికి"

* * *

ఆ సాయంకాలం హెూటల్‌లో ఫ్రూట్‌సలాడ్ భక్షిస్తూ కూర్చున్నారు మిత్రులిద్దరూ. అడుగు న్నర ఎత్తు లేచాయి ఖాళీ ప్లేట్లు

"అసలు ఇంతకూ ఏం జరిగిందిరా ! మీ నాన్న మనకథని ట్రాజడీనుంచి ఒక్కసారి కామెడీచేసి పారేశాడే! సినిమా రైటర్‌కాదుకదా! ఒక్కదెబ్బతో ఓ హెన్రీ! మపాసాలను తలదన్ని, బ్రెట్ హార్ట్ హార్ట్ ఆపేసేంతపని చేశాడాయన!"

"రావూ! విను ఆ అమ్మాయి క్రిస్టియన్ కాదు ."

"డామిట్! మీ నాన్న మోసపొయ్యాడు! మీ ఆస్తికోసం ."

"ఉండ్రా! తొందరపడి మా మావయ్యావాళ్ళని ఏమీ అనకు ఆయన బలిదేవుడిలాంటివాడు .లిల్లీ ఆయనకు ఇద్దరు పిల్లలుపోగా పుట్టిన ధరణీ తనయ కాని మూడోఏట జబ్బుచేసి, అవతారం చాలించబోతూవుండగా అమెరికన్ హాస్పిటల్లో చేర్పించారు అక్కడవున్న ఒకానొక స్కాటిష్ నర్స్ లిల్లీని ప్రాణంకన్నా కాపాడి, ప్రాణం పోసింది. ఆ కృతజ్ఞతకు గుర్తుగా "లలిత" కాస్తా "లలితా షెపర్డ్" అయింది—నాకోసం!—పూర్ మిస్టర్ రావ్ అర్థం చేసుకోలేక . ..."

"షరి షెపర్డ్ అన్నది ..."

"నా అదృష్టదేవతపేరు ..... మరేంలేదు .... మల్లిబాబు లేచి నిల్చున్నాడు రావు వెంట వచ్చాడు"

"త్వరగా పద . మొదలయి ఉంటుంది సినిమా" అన్నాడు మీసాలు దువ్వి మల్లిబాబు. M. Sc. ★

సినిమా వార్తలు

12-వ పేజీ తరువాయి

జానీవాకర్ (హాంబెడ్) సంగీత దర్శకుడు: జైదేవ్ (హందోనోం), పాటలు: సహీర్ (హం దోనోం), ఛాయాగ్రాహకుడు: వి. బాబాసాహెబ్ (గంగా జమునా) కళాదర్శకుడు: బచ్చూభాయ్‌మిస్త్రీ (సంపూర్ణ రామాయణ)ల బహుమతులు కూడా వున్నాయి.

కొత్త నటీ నటుల్లో శశికపూర్ (చార్ దివారీ), సయిరాబాను (జంగ్లీ) బాలనటి సోనో (కాబూలీవాలా), బాలలచిత్రం ఘోత్ ఔర్ కలియానుకూడా బహుమతులు లభించాయి.

ఇవికాక, సుమారు పదముగ్గురు నిర్మాతలకు యోగ్యతాపత్రాలనుకూడా ఈ సంఘం బహూకరిస్తుందట.

సోఫియాలారెన్ కు ఆస్కార్ బహుమతి

హాలీవుడ్‌లో ప్రతిఏటా ఉత్తమ చిత్రాలకు, కళాకారులకుఇచ్చే ఆస్కార్ బహుమతులు 1961 చిత్రాల్లో ఉత్తమనటిగా ఎన్నికైన సోఫియా లారెన్ (టూ వుమెన్) ఉత్తమనటుడు మాక్సిమిలియన్‌షెల్ (జడ్జిమెంట్ ఎట్ నూరెంబర్గ్) లకు లభించాయి. హాలీవుడ్‌లో ఇచ్చే అగ్రస్థాయి బహుమతులు ఇతర దేశీయులకు పోవటం గత 22 ఏళ్ళ తర్వాత ఇదే.

విదేశిచిత్రం ఉత్తమ హాలీవుడ్ చిత్రంగా ఎన్నికైన 'వెస్ట్ సైడ్‌స్టోరీ''కి వివిధశాఖలలోను, సాంకేతిక విషయాల్లోను ఉత్తమ బహుమతులు 11 ఆస్కార్‌లు లభించాయి. ''త్రూ ఎ గ్లాస్ డార్క్లీ (స్వీడిష్) లకు లభించాయి.

కొలంబియా చిత్రం ''ది గన్స్ ఆఫ్ నావరోనె''కు స్పెషల్ ఎఫెక్ట్సులకుగానూ, కార్టూన్ చిత్రం 'ది ఇర్‌సాట్స్'కీ ఆస్కార్ బహుమతులు లభించాయి.

ఆల్ట్రాస్కోప్ వార్తాచిత్రం

'దేవుళ్ళకోన' (వేలీ అఫ్ గాడ్స్) అనే పేరుతో భారసమాచార చిత్రాలశాఖ 'కులూ' లోయ ఇతివృత్తంగా నిర్మించే ఈస్ట్‌మన్, అల్ట్రాస్కోప్ చిత్రనిర్మాణం యస్. యస్. థాపా దర్శకత్వంలో పూర్తయింది.

కులూలోయలోని ప్రజల ఆచార వ్యవహారాలు, పూజాపునస్కారాల చిత్రణం ఇందులో ముఖ్యాంశములు.

నటీనట శిక్షణా కేంద్రం

నటనయందు అభిలాషగల యువతీయువకులకు శిక్షణనిచ్చి చలనచిత్రరంగంలో ప్రవేశపెట్టేందుకు గాను, ''ఇంటర్నేషనల్ ఫిల్మ్ క్లబ్ ఆధ్వర్యంలో మద్రాసులో శిక్షణా శాఖలను నెలకొల్పుతున్నారు. రంగంలోని పలువురు ప్రముఖుల ఉపన్యాసాలు ఈ తరగతులలో ఏర్పాటు చేస్తారట.

ఏ ముడుపూ చెల్లించనవసరంలేకుండానే శిక్షణావకాశాలుగల ఈ తరగతులలో జేరే అభిలాషగల యువతీయువకులు ఆనరరీ సెక్రటరీ, ఇంటర్నేషనల్ ఫిల్మ్ క్లబ్, 7 నాగేశ్వరరావువీధి, మద్రాసు—17 కు వ్రాసి తెలుసుకోవచ్చు



శ్రీమతి ఇ. వి. సరోజకు అన్నపూర్ణావారి బహుమతిని శ్రీమతి సావిత్రి అందజేశారు.

సీటిల్ ప్రదర్శనోత్సవాలకి "గంగా జమునా"

సిటిజన్ ఫిలింస్ వర్ణచిత్రం ''గంగా జమునా'' వచ్చే జూన్‌లో సీటిల్‌లో (అమెరికా) ప్రదర్శిస్తారట.

బెంగాలీచిత్రంలో వహీదా


ఒకప్పుడు 'జయసింహ'లో నాయికా, ఇప్పుడు హిందీ చిత్ర సి(వి)తార వహీదారెహమాన్ త్వరలో సత్యజిత్‌రే నిర్మించే వంగచిత్రం 'అభిజన్' లో నటించబోతోంది.

—52 వ పేజీ చూడండి



నిర్మాతలు యిచ్చిన బహుమతిని అందుకుంటున్న అదుర్తి.

తెలుగు పత్రికలన్నిటిలోనూ ఆంధ్రసచిత్ర వారపత్రిక సర్క్యులేషన్ అత్యధికమైనది!





'మంచి మనసులు'లో జానకి, నాగేశ్వరం రావు.



నవీన చిత్రవారి 'సవతికొడుకు'లో రేలంగి.

తెలుగు సినిమా

దక్షయజ్ఞం

వరలక్ష్మీ ఫిలిమ్స్ పేరిట కడారు నాగభూషణం దర్శకత్వంలో తయారౌతున్న భారీ పౌరాణిక చిత్రం "దక్షయజ్ఞం" నిర్మాణం పూర్తయి, త్వరలో విడుదల కాబోతోంది.

విష్ణువు, కృష్ణుడు, రావణుడులాంటి పౌరాణికపాత్రలలో ప్రజామోదంపొందిన ప్రముఖ నటుడు యన్. టి. రామారావు ప్రప్రథమంగా శివునిభూమిక నిర్వహించవూనుకోటం ముఖ్య విశేషాల్లో ఒకటి. పార్వతిగా దేవిక, దక్షుడుగా రంగారావు, ఆయనపత్నిగా కన్నాంబ, చంద్రుడుగా రామకృష్ణ ప్రముఖభూమికలు ధరిస్తున్న ఈ చిత్రంకు సంగీతం: సాలూరు హనుమంతరావు. ఛాయ: లక్ష్మణ్ గోరే.

మహామంత్రి తిమ్మరుసు

విద్యానగరసామ్రాజ్యచక్రాన్ని తన చిటికనవేలు మీద త్రిప్పిన మహామేధావి, రాజనీతి దురంధరుడు 'మహామంత్రి తిమ్మరుసు' జీవితచిత్రణం కమలాకర కామేశ్వరరావు దర్శకత్వంలో చకచకా సాగుతోంది. రామారావు గుమ్మడి, ధూళిపాళ సీతారామశాస్త్రి, (భీష్మలోదుర్యోధనుడు ఫేం) రేలంగి, దేవిక, రాజశ్రీ పాల్గొంటున్నారు.

లవకుశ

తెలుగులో మొట్టమొదటగా నిర్మిస్తున్న వర్ణ పౌరాణిక చిత్రం "లవకుశ" చురుకుగా సాగుతోంది. సీతారాములుగా రామారావు, అంజలీదేవి, వశిష్ఠుడుగా ధూళిపాళ, కాంతారావు ఇంకా ప్రముఖ తారాగణం పాల్గొంటున్న ఈచిత్రానికి నిర్మాత: ఎ. శంకరరెడ్డి, దర్శకులు: సి. యస్. రావు, సి. పుల్లయ్య.

క్రొత్తపత్రిక 'వెండితెర'

ముచ్చటైన మూడు రంగుల ముఖచిత్రంతో పలువురు సినీప్రముఖుల శుభాశీస్సులతో, చక్కని రంగుల ఫిల్మ్‌లెట్లతో శ్రీ కొలను బ్రహ్మానందరావు సంపాదకత్వంలో వెలువడిన 'వెండితెర' సచిత్ర సినీ మాస పత్రిక మా కార్యాలయం చేరింది. ★

హరివంశం

13 వ పేజీ తరువాయి

అన్నియు చూతుననగా నీ యీ యారాటమేమే ? అన్నది ఆచార్యాణి

వదినె ! నీకు తెలియదు అన్నగారికిని తెలియదు నేను నోరు జారినాను వారు పౌండ్రకుడిచ్చిన బంగారుమృగమును ఏ అల్పుని వానికో దానముచేసిరి నేను ఆ రాజభటుల వద్ద నోరు జారితిని వదినె ! ఆ పౌండ్రకుని నీవు ఎరుగుదువుగదా !

ఆచార్యాణి ఇప్పుడు నిజముగా భయపడినది

ఓసీ ! ఈ విషయమును మీ అన్నగారితో నేల చెప్పలేదే ! అన్నది

వారు నన్ను మాట్లాడనిచ్చినారా ? నేను వారియెదుట మాట్లాడగలిగినానా ! ఆయన తెచ్చిన ఈ యవమానముతోడనే కృంగిపోతిని ! వదినె ! నేను రాజగృహములకు పోయివచ్చెదను పౌండ్రకునితో సుదక్షిణతో చెప్పుకొందును వారు వారిని రక్షింపరందువా ! ఇంతకును ఈయువతి న్నగా నడచెడువా డయినచో కొంప కిట్టి అనర్థములు వచ్చునా !

ఆమెదుఃఖము ఆగలేదు ఆగుబ్బుగా దుఃఖించినది ఆచార్యాణి ఆమె నోదార్చుటకు చాలలేదు ఆమె విచిత్రమైనభర్తతో కాపురముచేయుటయే జీవితముగా సాగి ఇప్పు డిట్టి సంకటములో పడినది భర్తయందలి ప్రేమముచేత నామె ఇప్పు డేమి చేసినను చేయుగలదు ఆచార్యాణి ఆమె నోదార్చినది అనునయించినది

అట్లయితే పోవుదువుగాని ! దారుకుని రానిమ్ము! నీవును హేమాక్షియు పోవుదురుగాని అన్నది

అంతలో దారుకుడు వచ్చెను హేమాక్షియు వచ్చెను హేమాక్షి నగరములో నన్నియు విన్నది వలె నున్నది తల్లిని చూచి ఆచార్యాణిని చూచి చిక్కముఖము పెట్టెను కుమార్తెనుచూచి తల్లి మరియు నాగుబ్బుగా దుఃఖించెను ఆచార్యాణి హేమాక్షిని దగ్గరకు తీసికొని ఓసీ ! నీవు ధైర్యముకలదాన వనుకొన్నాను మీ అమ్మకువలెనే గుండెదిటవు లేనిదానవేమే ? ఎట్లు మగనితో కాపురము చేతువు ? అనెను అంత దుఃఖములోనను తల్లియు కుమార్తెయు నవ్విరి

ఆచార్యాణి దారుకుని పిలిచి దారుకా ! రథము సిద్ధముగా నున్నదా ? అనెను

చిత్తము

మహానందునిభార్య ఆచార్యాణిపాదములకు నమస్కరించి బయలుదేరెను

హేమాక్షినిగూడ తీసికొని పొమ్ము

వదినె ! వద్దు నేను ఒక్కర్తుకనే వెళ్ళి వచ్చెదను

వాకిటిదాక ఆచార్యాణియు హేమాక్షియు వచ్చిరి మహానందునిభార్య దారుకుడు పూన్చిన రథము నధిరోహించెను

దారుకుడు పగ్గములను పట్టగా రథమునకు పూన్చిన ఐదు గుర్రములను, ఐదు ప్రాణముల వలె ముందునకు సాగినవి. ★

విడీ విడని చిక్కులు

8 వ పేజీ తరువాయి

'ఎందుకోయ్ కొన్నావ్ ?'' అన్నారు ఆ మాటల వెనుక వ్యంగ్యంగాని, నవ్వుగాని లేదు కాని ఆయన పెదాలమీద జీవితార్థాన్నే గ్రహించిన లాంటి దరహాసం వెలిసింది

సూర్యం ఆయనకు సమాధానం ఇవ్వలేదు ఆయన వెళ్లిపోయాక, 'పాపం' అనుకుని జేబులో మంచి సిగరెట్ పెట్టె తీసుకున్నాడు సిగరెట్ ముట్టించుకుని అగ్గిపుల్ల గిరవాటేస్తూ "ఈయ వంత మంచివాళ్లు హెడ్ గుమాస్తాగా పనికిరారు'' అనుకున్నాడు ఆ అభిప్రాయం తాత్కాలికమే అయినా రెండుసార్లు మననంచేసుకున్నాడు

సూర్యం హెడ్‌గుమాస్తాలగురించి బోలెడు కథలు విన్నాడు చదివాడుకూడా అతగాడికి ఋబ్రమీసా లుంటాయనుకున్నాడు ఎఱ్ఱని గచ్చపిక్కలంతేసి కళ్ల నురుముతా డనుకున్నాడు పళ్లు పటపటలాడించడం బల్లమీద గుద్దులు గుద్దడం నిత్యకృత్యా లనుకున్నాడు. గుమాస్తాల చేత అరవచాకిరీ చేయించుకునే యముడను కున్నాడు అంతేకాదు ఉద్యోగం పురుషలక్షణం గనుక తాను ఉద్యోగం చెయ్యాలని ఎంత ఉబలాటపడ్డాడో హెడ్‌గుమాస్తాల గురించి విని కూడా అంత హడిలిపోయాడు సూర్యం

సూర్యం మీసం ఇంకా మెలితిరగలేదు, గెడ్డం రాటుదేరి రేజర్ కెదురుతిరగడంలేదు అతను భుజాలు నిలబెట్టి ఠీవిగా నడుస్తోన్న యువకుడు

శంకరంగారికి గూని లేదని అందరికీ తెలుసును ఐతేనేం ఆయన నడుస్తున్నప్పుడు ఒక సీసంబస్తాబరువు మోస్తున్నట్లు భుజాలు క్రుంగిపోతాయి

ఆ కంపెనీలో సూర్యం సరికొత్త జూనియర్ శంకరంగారికంటే ఆ కంపెనీలో సీనియర్ ఎవరేనా ఉంటే అది ఆ కంపెనీ స్థాపించిన గుర్నాథం గారే

ఉద్యోగంలో ప్రవేశించి ఆఫీసులో చేరిన తొలి రోజునాడే సూర్యానికి ఏదో వెలితిగా తోచింది అవసరమైతే విప్లవాత్మకంగా హెడ్‌గుమాస్తాల నెదుర్కొందామనుకున్న సూర్యాన్ని శంకరం గారు తొలిపరిచయంలోనే నిరుత్సాహపరిచేరు అందులో ఆయన తప్పేమీ లేకపోయినా సూర్యానికి ఆక్షణంలో కించిత్ నిరాశ కలిగింది

ఉద్యోగంలో అడుగుపెడుతూనే హెడ్ గుమాస్తాల నిరంకుశత్వం నిర్మూలించాలని బద్ధ కంకణుడైన సూర్యం ఆయన పిలుస్తున్నా రనగానే వెళ్లాడు

హెడ్‌గుమాస్తాకి నిటారుగా నించొని తెలుగు మాష్టారిని ఏడిపించటానికి క్లాసులో పద్యానికి అర్థం అడిగినంత సుళువుగా సమాధానం చెప్పాలని సూర్యం అభిలాష

కాని ఈ కోరికకాస్తా శంకరంగారు తల ఎత్తి ఆప్యాయంగా చూసేసరికి నీళ్లుగారి పోయింది "మీ ఇష్టం కాదనము'' అన్నట్లు

కేశ శృంగారమునకు తగిన హేర్ ఆయిల్



ప్రతీ రోజూ శిరస్సునకు నూనె పూసి ఇనికేటట్లు మర్దన చేయుటవల్ల భారతీయ పురుషుల కేశములు ఒత్తుగా పెరుగుటయు మరియు నలుపుగాను వుంటాయి.

నూనె ధారాళంగా మొదలంట చేరుచుండుటవల్ల శిరోజములు ఒత్తుగా పెరుగుతాయి. అందుచేతనే పుట్టైయందుగల సహజసారమును హెచ్చించే నిమిత్తం వాడే నూనెను ఎన్నుకొనుటకు మానవునికి చాలా ముఖ్యాంశం

టాటావారి హేర్ ఆయిల్స్ మీ శిరోజములకు పోషక సారముల నిచ్చి, వాటిని ఒత్తుగా పెరుగుటకును, ఆరోగ్యముగా నుండుటకును సహాయ పడును ఇవి కేశములకు ప్రకాశమునిచ్చి నున్నగా అణచివుంచుతాయి.

టాటావారి కోకొనట్ మరియు కేస్టర్ హేర్ ఆయిల్స్ మనోహరమైన పరిమళంగలవి. మూడు సైజులలో లభించుచున్నవి.

టాటావారి హేర్ ఆయిల్స్



THOV-11-TEL

విడీ విడని చిక్కులు

వినయం ఉట్టిపడేలాగ నిలబడిపోయాడు సూర్యం

శంకరంగారన్నారు "మొదట్లో కొంచెం భయంగానూ, సీరియస్‌గానూ తోచినా రాను రాను 'రొటీను' ఐపోతుందిలే వెళ్లు ధైర్యంగా ఉండు"

సూర్యం 'అలాగే' నన్నట్లు బుద్ధిగా తల ఊపేడు అంత బుద్ధిగా తనజీవితంలో ఎవరి మాటా విన్నట్లు జ్ఞాపకంలేదు సూర్యానికి

ఆవిధంగా ప్రారంభమైంది ఆ ఇద్దరి అనుబంధం

మరో సందర్భంలో శంకరంగారు సూర్యానికి చెప్పారు "నీ ఈ వర్తమానం యేమిటి ? మున్ముందు నువ్వు చెయ్యబోయే యుద్ధానికి ఆయత్తం మాత్రమే అప్పు డిక సమరంలో దిగక తప్పదు సంసారంతోను, సంప్రదాయాల తోను సతమతమవక తప్పదు ఇప్పు డెంత పుంజు కుని పెరిగితే అప్పు డంత నిలదొక్కుకుని సమా జాన్ని ఎదుర్కొంటావు" అని

ఈ మాటలు చప్పగా తోచాయి సూర్యానికి అసలీ శంకరంగారిమీద నా కెందుకు గౌరవం కలి గిందీ అని రెండు సిగరెట్లు పీల్చి మరీ ఆలో చించాడు అర్థమయిందికాదు

'అసలు తనకర్మ గాకపోతే తనకి సమాజంతో పోరాడాల్సిన అవసరం యేవిటీ ?' అనుకుని భుజాలు దులుపుకుని ఇంటిమొహంపట్టాడు

త్రోవలో శంకరంగారు ఈ హెడ్‌గుమాస్తాకి బదులు బడిపంతులై ఉంటే యెలా ఉండేదీ అనే ఆలోచన కలిగింది అది తొలుత ఆవగింజంత మేరే ఆక్రమించుకున్నా రానురాను శంకరంగారి ఆలోచనల కతని మనస్సులో జాగా పెరిగింది

2

సూర్యం చకచకా మెట్లు ఎక్కుతూవుంటే వ్వున ఇంట్లోనుంచి వస్తూవున్న రాజ్యలక్ష్మి వురాయిలా బెదిరి 'రక్కున' ఆగిపోయి, వెను రిగి తడబడుతూ ఇంట్లోకి పరిగెత్తింది హార్యంకూడా ఉలిక్కిపడ్డాడు ఆపిల్ల అలా యడం తనకెంతో బాగుందికాని ఎందుకు ంత బెదిరిపోయిందో అర్థమయిందికాదు

అంత దురుసుగా ఇంట్లోకి పోడం తనదే రపాటేమో ననుకున్నాడు ఇంకా నయం ! నాపిల్లను ఢీకొనలేదు 'ఢీకొంటే ?' చూసినవా ళ్లేమనుకుంటారు? రాజ్యలక్ష్మి ఏమనుకుంటుంది? వరేనా చూస్తే ఏమనుకుంటారు అన్న ఆలోచన గానే సూర్యం విసుక్కున్నాడు

తనాపిల్లను ఢీకొంటే అందుకు తనా బాధ్యుడు? ర్దాగా ఉండి తన ఇంట్లోకి దారిగనక తను ర్దాగా వెళ్తున్నాడు అట్నుంచి ఆపిల్ల వస్తు ప్రది అనుకున్నాడు కాని,

"బాగుండదు ! ఆపిల్లను ఢీకొనివుంటే ఆపిల్ల మే నా మనుకోవచ్చును" అని మందలించింది నను

మళ్లీ వినురుగా ఇంట్లోకి నడవదాటి వెళ్లి పోతూ "అనుకోని నాకేం" అనుకున్నాడు సూర్యం కాని బలవంతంమీదతప్ప అతని మనస్సు ఆ మాటల నంగీకరించలేదు

"ఏమిరా ! సూర్యం, ఉదయం మవ్వెళ్తు న్నప్పుడు తమలపాకులు చిలకలుచుట్టి ఉంచేను గదా ? వేసుకోకుండా వెళ్లిపోయావేమీ ?" తనకోసమే నిరీక్షిస్తున్నదేమో నరసమ్మగారు మనుమడ్ని గుమ్మంలోనే నిలదీసి అడిగింది

"లేదు బామ్మా! ఆఫీసు వేళైపోయింది మర్చి పోయాను కాబోలు" అంటూ లోపలికి పోయి అక్కడే గోడ వానుకుని నిలబడే బూట్లు విప్పుకో సాగాడు

నరసమ్మగారు విస్తుపోయింది "అయ్యో ! నీ మతిమరుపు బంగారంగానూ . అప్పుడే అంత పరాకయితే ఆ రానున్న ఆడకూతురు నీతో ఎలా వేగుతుందిరా, అబ్బీ !" అన్నది నవ్వులు నవ్వుతూ దగ్గరికి వచ్చి మరింత నొచ్చుకున్నట్లు మొహం పెట్టి, "ముసిల్ది అంత కష్టపడి పెట్టిందే నన్నమాటేనా ఆలోచించవుకాదురా ?" అనడిగింది "అసలు నేనేమనుకున్నా నీకు ఖాతరు లేదు ఔనా?' అని నిలదీసింది

మళ్లీ అనుకోవడంప్రసక్తి రావడంతో సూర్యం కొంచెం విస్మయం ప్రకటించి "అను కోవడం ఎందుకూ ?" అన్నాడు ఆశ్చర్యత్నం గానే

"ఓరి ! భడవఖానా ! అనుకోకపోతే ఆవట్టుకుని ఆఫీస్‌కి వస్తానంటూ అయినా గాపోయినా నీకు మీ తాతపోలికలు ఎక్కడికి పోతాయిలే ఆయనా ఇంతే కాల్చుకుతినేవారు " అన్న దామె ఎన్నడో గతించిన భర్త స్మృతిని మనుమ డిలో చూసుకుంటూ

నరసమ్మగారు రెండడుగులు వంటయింటికేసి వేసి, ఇటు తిరిగి "త్వరగా పోయి కాళ్లు కడుక్కొని రా ! బజ్జీలు తిందువుగాని" అని హుకుం వేసింది


"బామ్మోయ్ ! బజ్జీలే ! ఇలా ఇచ్చేద్దూ కాళ్లతో తినరుకదా ఇదిగో చూడు చేతులకేం శుభ్రంగా ఉన్నాయి చూడు" ఎగిరి గంతేశాడు సూర్యం

మనుమడి పెంకెతనానికి మురిసిపోతూ నర సమ్మగారు మునుగు సవరించుకుని "ఏమో బాబూ ! రేపొ వచ్చే ఒప్పులకుప్ప వీడితో ఎలా వేగుతుందోగాని, ఈ ఆకతాయితో నేను వేగలే నమ్మా" అంది

ఆమె బజ్జీలు పళ్లెంనిండా పెట్టుకుని వచ్చే సరికి సూర్యం ఆదరా బాదరా మొహం తుడుచు కుని తువ్వాలు అవతల పారేసి, అవందుకుని తినసాగాడు

నరసమ్మగారు దేవుడిగదికేసి తిరిగింది అసలు సంధ్యవేళయ్యింది దీపంవొత్తి వెలిగిద్దామని

అంతలో వీధిగుమ్మంలోనించి రాజ్యలక్ష్మి దీపంలా వచ్చింది సూర్యం బజ్జీలు 'అడుదుం బుడుదుం' తింటున్నతీరు చూసి నవ్వాపుకోలేక ఫక్కున నవ్వేసింది వెంటనే సిగ్గుపడి వెనక్కి రెండడుగులువేసి తలదించుకు ఉండిపోయింది.



దీని రహస్యం? ఏమిటి! నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంకులో డబ్బు దాచుకున్నాడు గోవింద్ మొదట 5 రూపాయలతోనే ఆ బ్యాంకులో సేవింగ్స్ ఖాతా ప్రారంభించుకున్నాడు అతని డబ్బు సురక్షితంగా వుండడమేగాక పాలీనా నూటికి 3 రూపాయలు వడ్డీకూడా లభించింది ప్రతి నెలా ఎంత మిగుల్చుకొనగలిగితే అంతా ఆ బ్యాంకిలో గోవింద్ దాచుకొనేవాడు కాగా కొద్దికాలంలోనే అది పెద్ద మొత్తమైంది. అతడు తెలివైనవాడు భవిష్యత్తుకు, తన కుటుంబానికి, ముస్ముందు సౌఖ్యం అనుభవించడానికిగాను అతడు దాచుకొనడం ప్రారంభించాడు.

మీ కుటుంబంకోరకె డబ్బు దాయాలని మీ రెప్పుడైనా ఆలోచించారా?

నేషనల్ అండ్ గ్రిండ్లేస్ బ్యాంక్ లిడ్.,

యునైటెడ్ కింగ్‌డమ్‌లో ఇన్‌కార్పొరేట్ చేయబడింది — మెంబర్ల బాధ్యత పరిమితం

బ్రాంచీలు. మద్రాసు; 3, నార్త్ బీచ్ రోడ్డు, 378, నేతాజి సుభాస్ చంద్రబోస్ రోడ్డు, (లాయిడ్స్ బ్రాంచి); 6, ఆర్మీనియన్ స్ట్రీట్, 158, మౌంట్ రోడ్డు.

NGB/78-TEL

విడీ విడని చిక్కులు

రాజ్యలక్ష్మి మువ్వలపింజావాల చప్పుడు విన్నదా అన్నట్లు వరసమ్మగారు వెనుతిరిగి "అరె! రాజ్యం! ఏమి గావాలే? ... అయ్యో .. అదంతా ఏగ్గి? ఇలా రావే నాయమ్మ మాలక్ష్మి ...." అన్నది ఆప్యాయంగా.

"అమ్మమ్మా! మరే ... పిన్నమ్మ ...మో ... ం అగ్గిపుల్ల లిమ్మంది ...."

తనమాటలు సూర్యం వినటం ఇష్టంలేక ఒక్క మువ్వలమ్మ మాత్రమే వినాలి అన్నట్లు చెప్పి చేలని బోటనవేలు రాస్తూ నుంచుంది రాజ్యలక్ష్మి

సూర్యం చటుక్కున ప్లేటు క్రిందబెట్టి "నే విస్తాలే బామ్మా!" అన్నాడు కాని వెంటనే నాలిక్కరుచుకుని జేబులో వెయ్యి జేబులోనే ఉంచేసుకున్నాడు.

"ఓరిని! నీ అగ్గిపుల్ల తెక్కడివిరా" అని బోలెడు ఆశ్చర్యపడి సూర్యం బామ్మ రాజ్యలక్ష్మి కేసి తిరిగి "నువ్వుండే పిల్లా నే విస్తాను .. వాడిమాటలు పట్టించుకోకు .... వాడి కెందుకు అగ్గిపుల్ల చుట్టలు కాలుస్తాడా? బీడీలు తాగు తాడా?" అని వంటింట్లోకి నడిచింది

బామ్మ దేవుడి గొట్టుమీది అగ్గిపెట్టె తీసుకుని వచ్చేసరికల్లా సూర్యం డాబామెట్లెక్కి జారుకున్నాడు లేపోతే బామ్మ తప్పకుండా జేబులు తనిఖీచేస్తుంది

డాబా ఎక్కిపోయి తల వొంచి క్రిందకు చూసి "క్లైన్ క్లియర్! పిచ్చి బామ్మా! నీ మనుమడు చుట్టలు కాల్చడు ఛాఛా! బీడీ లంటకంటే కాల్చడు ఖరీదు ఐన సిగరెట్స్‌లు మాత్రం పీలుస్తాడు" అని ఉషారుగా సిగరెట్ ముట్టించుకున్నాడు

పశ్చిమాద్రి వెనుకకు సూర్యుడు క్రుంగి పోతూఉంటే ఆకాశం ఊసరవెల్లిలా రంగులు మారుస్తున్నది రానురాను, మేఘాలు వేషాలు తీసిన వేశ్యల్లాగ తిరిగి తెల్లగానూ, నల్లగానూ ఐపోతున్నాయి సూర్యం పరిశీలనగా చూసి మోఘాలవార ఒకటే అరా నక్షత్రాలను గమనించాడు సిగరెట్ పొగ వొదిలి పాలోచనగా చుట్టూరా పరికించాడు పొల్ల డాబామీదనించి పడమర కేసి తల వొంచి చూస్తే రోడ్డు అగుపించదు ముందున్నది పెంకుటిల్లు అదే బామ్మ పూజా మందిరంకూడాను తూర్పుకేసి వెడితే పెరడు. గనుక అటుకేసి డాబా గోడదగ్గరి కెలితే నూతిదగ్గర సుభద్రమ్మ ఉండొచ్చును బామ్మ ఉండొచ్చును లేదా లలిత, రమణి ఎవ రేనా ఆడవాళ్ళు ఉండితీరుతారు

నూతిదగ్గరికే రాజ్యలక్ష్మి వస్తుందేమో చూద్దాం? అనిపించింది కూడా కాని "అటు పోవడానికి ఈ అగ్నిహోత్ర మున్నంతవరకూ వీల్లేదుగా. అని ఆలోచనలు ఆకాశంకేసి మార్చు కున్నాడు సూర్యం 'సమాజా న్నెదుర్కోవాలిట ఉహ్! తంకరంగా రెంత అమాయకులు' అను కున్నాడు తనెంతో పెద్దాడిలాగ.

3

సూర్యాని కింకా వర్తమానమే పూర్తిగా అను భూతికి రావటంలేదు అందుకనే భవిష్యత్ గురించి నిశ్చింతగా ఉండగలుగుతున్నాడు కాని ఇటీవల అతనిలోను రోజుకిరోజూ ఏదో వెలితి, ఆవేదనా కొంచెం కొంచెం జాగా చేసుకుంటున్నాయి

సూర్యానికి జ్ఞానం వచ్చేకా గడిచిపోయిన గత పదొనిమిది సంవత్సరాలకుముల్లో ఆ ఉదయం కూడా జరిగింది

బామ్మ పొత్తుపంచె కట్టుకుని అద్దంలాంటి వట్టింట పద్మాలపీట వాల్చింది ఆ పీట తాత య్యది ఒక్క సూర్యానికే అది వేసుకొనే వార సత్వం ఉన్నదంటుంది వరసమ్మగారు

ఆమె వెండికంచంలో బహుజాగర్తగా బడ్డనచేసింది కాని సూర్యానికెందుకనో అన్నం కెలుకుతూ తినాలనిపించింది హితవుగా తిన బుద్ధేశిందికాదు

"అదేమిట్రా సూర్యం! .... అన్నం నయిం చడంలేదూ నీ కిష్టమనే గదురా వంకాయ పులుసుపచ్చడి చేస్తిని పోనీ అదేనా రెండు పిడచలు తినూ"

"వద్దులేవే .. నే కై పోయింది" అన్నాడు పెరుగు పోసేసుకుంటూ

వరసమ్మగారు క్షణంలో నొచ్చుకుని స్పష్టంగా బాధపడిపోయింది ఆమె వాత్సల్యంతప్ప మరొకటి ఎరుగని సూర్యానికి మనస్సు చివుక్కు మన్నది

ఆమెను తృప్తిపరచడానికా అన్నట్లు మరింత పులుసుపచ్చడి జుర్రుకుని లేచేడు

వరసమ్మగారికి వేరే నా అన్నవాళ్ళు ఎవ్వరూ లేరు ఉన్నా ఆమె పట్టించుకొనడం మానేసి రెండు పుష్కరాలు అయింది అంచేత కొడుకయినా, కూతురైనా, మనుమడైనా, మగ దిక్కయినా సూర్యమే

సూర్యానికి ఆమె పుటకన్నతే ఇవ్వలేదుకాని తల్లి వరసమ్మగారే

సూర్యం దుస్తులు వేసుకుని ఆఫీసుకి వెళ్ళి పోయాకా, ఆమె ఒత్తులు చేసుకుందామని డబ్బిని వసారాలో పెట్టి, ఎంగిళ్ళూ, గిన్నెలూ ఎత్తడాని కుపక్రమించింది

"వెర్రి నాగమ్మ!. ఈ చేతులతో పెంచేను ఇక వీణ్ణి ఇంటివాణ్ణి చేస్తినా రామా, కృష్ణా అంటూ కన్ను మూయొచ్చును" అను కున్నది

తల్లి ఏడవయేటనే గతించింది సూర్యానికి సూర్యంకంటే పెద్దది ఒక ఆడపిల్ల ఉండేది ఆపిల్ల ఎనిమిదేళ్ళదయ్యాక సూర్యం పుట్టాడు

సూర్యం పుట్టినతరువాత, అతని తండ్రి చంద్రమౌళి జీవితం వింతపోకడలు పోయి, విచిత్రగతులు తొక్కింది వాళ్ళకుటుంబం అనేకమైన కీర్తిభ్రష్టతలకు లోనై ఒడుదుడు కులపాలైంది అదంతా వేరే ఓ గాథ

సూర్యం తల్లి పార్వతమ్మ మహా దొడ్డ ఇల్లాలు అంటారు ఆమె గతించి పదహారు పద్దెనిమిదేళ్ళయినా, అత్తగారైన వరసమ్మగారు

కై తం పార్వతమ్మను తల్చుకుని ఇప్పటికీ కంట తడిపెట్టడం కద్దు

కాని అనుకోకుండా ఓనాడు సూర్యంతండ్రి చంద్రమౌళి మాయమైపోయాడు అది జరిగిన సంవత్సరం తిరగకముసుపే మరో సంఘటన అంతకంటే పరువుతక్కువది జరిగింది అదే సూర్యం అక్కయ్య, నిండుజవ్వని ఐద పిల్ల తల్లా రేసరికల్లా ఇంట లేకపోడం

ఈ బెంగతోనూ, పక్షవాతంతోనూ పిడాది తీసుకుని పార్వతమ్మ, సూర్యాన్ని అత్తగారిచేత ఉంచి కన్నుమూసింది

ఒత్తులపెట్టె తెరచి పతి మీద చెయ్యి ఉంచి గతం తలపోతలలో మునిగిపోయింది నరసమ్మగారు ఆవిడకు పాతసంఘటనలు కొన్ని కళ్లకుగట్టేయి అంతలో రాజ్యలక్ష్మి వచ్చి 'అమ్మమ్మగారూ' అని పిలవగా ఆమె ఉలిక్కిపడ్డది

విడీ విడని చిక్కులు

"మువ్వేనా అమ్మా ! రా ! రా! మీ పిన్ని వంటయిందా ?" అని ప్రశ్నవేసింది ఆ పిల్లను దగ్గరిగా తీసుకుని తలనిమిరి

"ఇప్పుడే అయిందండీ !" లేచి నిలబడి, ఓణీ వయిట లంగాలో దోపుకొని తిరిగి ఒదిగి కూచుంటూ చెప్పింది రాజ్యలక్ష్మి

"ఉహూ అయితే నీకున్న పన్ను తెమిలి నట్లేనన్నమాట " నరసమ్మగారు కళ్ల జోడు పెట్టె తెరుస్తూ అడిగింది

"చిన్నాయన ఆఫీసుకి వెళ్లిపోయారుగా. వరం జ్యోతత్తయ్య ఒస్తేనూ పిన్ని మాట్లాడుతోంది "

"అయితే మీ పొరుగువాటా సుభద్రమ్మ మళ్లీ పిల్లోనుగుందిటగా "

"అదేమో నమ్మవ్వా "

"పాపం ! సుభద్రది గంపెడు సంసారం ... పిల్లలూ, దానికితోడు ఆ మొగుడో రాక్షసుడు ..." సానుభూతి ప్రకటించింది నరసమ్మగారు.

"అవునండీ ! నిన్నరాత్రికూడా వెంకట్రత్నం మావయ్య సుభద్రత్తయ్యని కొట్టి నానాతిట్లూ తిట్టారు " చెబుతున్నప్పు డాపిల్ల మొహం కోపంతో కందిపోయింది

నర్సమ్మగారు కుతూహలంగా కాస్త ముందుకి వంగి "ఎందు కేమిటో ?" నడిగింది

"మరి నాకు సరిగ్గా తెలియదనుకోండి ... కాని నేను ఆ నూతిగట్టుదగ్గర్నేగా గిన్నెలు తోముతున్నానూ సుభద్రత్తయ్యగారికి అమె యింటి నుంచి దమ్మిడీ ఎత్తు పాయిదా రావటం లేదని ..."

"ఔరి, వీడి అఘాయిత్యం కూలా ?" చాలా బాధపడింది నరసమ్మగారు "పిడి ఇంటికి వచ్చి పదిహేనేళ్ళ వీడికి మనివి, పదిమందిని కని .

అప్పమ్మశాకిరీ చేసింది వాలక ఇంకా పుట్టింటిది వించి పారే, చీరే తెమ్మంటాడూ ! " అన్నది

"అది సరేగాని, అమ్మమ్మగారూ . " రాజ్యలక్ష్మి ఓణీ కొంగు చేత్తో పుచ్చుగుని అడుగుదామనుకున్న విషయం సంకోచంతో అడగటం మానేసింది

'ఏమిటే వాతల్లీ ! ఈమధ్య నీకు మరీ సిగ్గు ఎక్కువైపోయింది ? అడిగేనా వదు .... ఏడేనా అడుగు ...." నవ్విందామె

"మరి .... మరి .. రేపు నాకు .... నాకు 'ఇద' వుతే అటు పుట్టిల్లా ఇటూ ...." ఆ పిల్ల బాధ నరసమ్మగారి కర్థమయింది

"ఓసినీ ! ఇదంటే పెళ్లేనా ? నీ మొగుడి ఇల్లు, నీ ఇల్లు గాదుటే పిచ్చిపిల్లా అదీగాక మీ చిన్నాయన ఉన్నంతకాలం నీకు అదే పుట్టిల్లా ..' ఆమె సానుభూతిగా ఆపిల్లతల నిమిరింది

"మరి, సుభద్రత్తయ్యతో వెంకట్రట్నం మావయ్యా నీ యిల్లూ, నా యిల్లూ అంటాడేం ?"

ఆడదాని ఉనికినీ వ్యక్తిత్వాన్నీ ఈ ఆర్థిక వ్యవస్థలో స్త్రీజాతి హక్కునీ, నిర్దేశించమని, నిర్వచించమనీ అడుగుతున్నట్లు ధ్వనించాయి ఆ అమ్మాయి మాటలు నరసమ్మగారికి ఆమె ఏం సమాధానం చెబుతుంది ? ఆర్ద్రభావంతో ఆమె కళ్లు చెమ్మగిల్లేయి ఒక నిట్టూర్పు వెలువడిందంతే

"నీకు విశ్లేషంలాంటి మొగుడు వస్తాడే వెళ్లు ఆ వంటయింట్లో ఎడంచేతికేసి జాడీలోని మజ్జిగ నింత చిలకరించి, నిమ్మనీళ్లు పట్రా ! నా నాలిక పిడచకట్టుకపోతోంది ఇదో ఇక పురాణం వినడానికి అమ్మలక్కలుకూడా వచ్చేస్తారు "

ఆమెచెప్పిన వెంటనే రాజ్యలక్ష్మి లేవలేదు "అయితే అమ్మమ్మగారూ ఇవాళ మీరు కణ్వుడి ఆశ్రమంలో శకుంతలకథ చెబుతారని పిన్ని సుభద్రమ్మత్తయ్యకి చెప్పింది అది విని మగేమో మన కొనవాటాలో లేదూ నిర్మలా ? ఆ 'నిర్మలక్కయ్య' వస్తానంది పిలవనా ?" అనడిగింది

పురాణశ్రవణంలోకి నిర్మల రావడానికి నరసమ్మగారి అనుమతి అవసరమా ? అన్నది ప్రశ్నకాదు అందుకు సమాధానం నరసమ్మగారి మొహం రంగులుమారి జేవురించినందున గ్రహించవచ్చును ఆమె విసుక్కుంది "దానికి పురాణా లెందుకే బడివంతులమ్మకి అందులోనూ ఆ కిరస్తానం వాలకానికి " అన్నది

"ఆమెకి భర్త చిన్నప్పుడే పోయారుటొబోలు" లేచి నిలబడుతూ అన్నది రాజ్యలక్ష్మి

"మొగుడు పోతేమాత్రం వెధవ్వేషాలు వేయకున్నారుటే "

నరసమ్మగారి కోపాగ్ని కందనంతదూరం వంటయింటి తలుపువారకి వెళ్ళిపోయింది రాజ్యలక్ష్మి

* * *

నరసమ్మగారు ఆలోగిలిలోఉన్న ఐదు చిన్నచిన్న వాటాలకు ఒక్క యింటిగలావిడ మాత్రంమేకాదు, పెద్దదిక్కుకూడాను ఆమె పురాణం శ్రావ్యంగా చెబుతుంది మంచిమాట లావిడసొత్తుగనుక నలుగురాడవాళ్లు ఆమె వసారాలో నిత్యమూ చేరుతారు

మూణ్ణెల్లైంది కాబోలు నిర్మల ఆలోగిలిలో అడుగుపెట్టి వీధిలోకివెళ్లే నడవదారిలోవున్న ఒక్కగది నిర్మలకు ఇచ్చేటందుకు నరసమ్మగారు ససేమిరా అన్నారు మొదట

అదివరకు ఆగదిలో ఒక విద్యార్థి ఉండేవాడు మొదట ఎందుకనో అతగాడు పరీక్షలు రాయకుండానే ఇల్లు ఖాళీచేసి వెళ్లిపోయాడు ఆసంగతి నిర్మల కెలా తెలిసిందో నరసమ్మగారి కాళ్లావేళ్లా పడి బతిమాలుకుంది

ఆపిల్లకి ఇరవై ఏళ్ల పైగానే ఉంటాయి బడిపంతులమ్మ ఉద్యోగం సంప్రదాయంగల కుటుంబమేనని చెప్పుకున్నా నరసమ్మగారు మొదట జాలిపడ్డదేకాదు

"వైధవ్యం దేవుడిచ్చిందే కావొచ్చును కాని ఒంటరిగా ఇలా ఉద్యోగంచేస్తూ ఊరుకాని వూరెందుకొచ్చావ్" అని ఆమె నిలదీసింది నిర్మల నుదుట బొట్టులేదు మెడను నగలేదు ఆపిల్ల దించిన తల పైకెత్తలేదు 'గది' ఇవ్వక తప్పలేదు నరసమ్మగారికి

ఆ నిర్మలే ఇవాళ శకుంతలకథ వినవస్తానంది నరసమ్మకోపం పోయి, ఆశ్చర్యం మిగిలింది రాజ్యలక్ష్మి 'చల్లతీర్థం' తెచ్చేలోగా సుభద్రమ్మ చంటిదాన్ని చంకను వేసుకుని, ఎడదాన్ని వెంట వేసుకుని వచ్చింది "నమస్కారం! పిన్నిగారూ" అంటూ

"రావే! రా! నీగురించే అనుకుంటున్నాము ఆదేవిటే? రోజుకి రోజూ అలా ఐపోతున్నావూ ? పుల్లలాగా మళ్లీ ఏమేనా ? " అర్థోక్తిలో ఊరుకుని భావాన్ని వ్యక్తపరిచింది నరసమ్మగారు సుభద్రమ్మ బాధతోనూ సిగ్గుతోనూ కుంచించుకుపోయింది ఆవిడ కది ఆరోకాన్పు అవుతుంది మరి

"ఛా! అంత బాధెందుకే, దైవమిచ్చిన వరం మనమెవరం ?" అన్నది నరసమ్మగారే మళ్లా

(సశేషం)

పార్లమెంటులోపలా, పార్లమెంటు బయటా జనాభిప్రాయం ఎట్లా ఉందో తెలుసుకోటం, తెలుసుకుని తమ పార్టీలోని వివిధ ముఠాలను కూడగట్టుకుని, వారి అండతో పని సాగించ కుంటూ పోతూఉండటం కాబినెట్ విధి ఆరు గురు ఉత్తమ వివేకులతో ఏర్పడే కాబినెట్ ఇంత పని సాధించటం అసాధ్యం అధికారంలో ఉండే ఏ పార్టీలో అయినా ఇద్దరు ముగ్గురే పార్టీ అంతటినీ పాలించేవాళ్ళు ఉంటారు అందు వల్ల ప్రభుత్వంలో, మంత్రివర్గంలో వారి బాధ్యత అధికమై ఉంటుంది వీరుకాక పార్టీ లోని వివిధ ముఠాలకు ప్రాతినిధ్యం వహించే వాళ్ళు ఉంటారు వాళ్ళను వదిలిపెడితే పార్టీలో ఐకమత్యం దెబ్బతింటుంది ముఖ్యంగా ఈ రకం జాబితాలో వర్ధమానుడైన వాణ్ణి వదలిపెడితే కష్టాన్ని కొనితెచ్చుకున్నట్లవుతుంది కాబట్టి ఆయాశాఖల మంత్రులు లేకుండా కాబినెట్‌ను ఏర్పాటుచేయాలనే వాదం అంత పసి అయింది

న్యూఢిల్లీ లేఖ

6-వ పేజీ తరువాయి

కాదు సమిష్టి నిర్ణయాలకు అడ్డం వస్తుంది

అమరీ చెప్పినన్ని కుదింపులు లేకుండానే ఎక్కువమంది సభ్యులు లేని కాబినెట్‌లు సృష్టించు కోవచ్చు అప్పుడు అమరీ చెప్పిన ఆరుగురు అధి మంత్రులకే కాబినెట్‌ను పరిమితం చెయ్యక ఒకమాదిరిగా పెంచి, ఆయన చెప్పిన అన్ని పనులూ సాధించుకోవచ్చు

అట్లీ కూడా ఈ విషయాన్ని గురించి 1937 లో కొంత చర్చచేశారు ఎక్కువ మంది మంత్రులకు కేబినెట్ హోదా ఇవ్వ డాన్ని ఆయన విమర్శించారు ఎక్కువమంది మంత్రులు కాబినెట్‌లో ఉంటే విధానాలు నిర్ణయించటం, నిర్ణయాలుచేయడం మొదలైన కార్యాలున్నూ, వాటిని అమలు జరిపేందుకు అయిన ప్రయత్నాలున్నూ కలగాపులగము అయి పోయి, ఏది ఏమిటో వివేచించడానికి వీలులేని పరిస్థితి ఏర్పడుతుందన్నారు విధానాలు నిర్ణ యించే మంత్రులకు, వాటిని అమలుజరిపే మంత్రులకు విధులలోనూ, బాధ్యతలలోనూ కూడా తేడా ఉండటం అవసరమన్నారు "విశాల మైన విధానాలను ఏర్పరించి నడిపించేవారికి శాఖలతో సంబంధంలేని పదవులు ఇవ్వాలి అంటే అట్టివారే కాబినెట్‌లో ఉండాలి వీరియందు విధులు ప్రధానంగాని, శాఖలు కాదు మంత్రి వర్గం అంతకీ, ప్రధానమంత్రి అగ్రస్థానంలో ఉంటూ, ఆయనకు సలహా ఇచ్చేందుకూ, విధాన నిర్ణయంలో సహాయం చేసేందుకూ సమర్థులైనవారు మాత్రమే కాబినెట్‌లో ఉండాలి అట్టి వారికే కాబినెట్‌హోదా ఇవ్వాలి అని అట్లీ వ్రాశారు ★

మనమూ—మన దేహస్థితి

15–వ పేజీ తరువాయి

రసాయనిక స్వరూపమూ మారి, ప్రాణశక్తిని ధరించే శక్తి, దాని ఆదేశానుసారం, పునరుత్పత్తిచేసే శక్తి పోయివుండవచ్చు తనను ధరించే శక్తి జీవకణానికి లేదుగనక ప్రాణశక్తి దానిని విడిచిపెట్టి పోతున్నదా? లేక, మనకు తెలియని కారణముల చేత ప్రాణశక్తి తనంతటతానే లేచిపోతే, నిస్తేజమై, జీవకణం నశిస్తుందా? జీవకణదేహారోగ్యం కొంతవరకు దానిని చుట్టివుండే ద్రవపదార్థములలోవుండే ఆహారపదార్థములమీద ఆధారపడివుంటుంది దాని రసాయనిక స్వరూపంలో మార్పులు లేకుండా చేయడం శాస్త్రజ్ఞులకుసాధ్యమయిన పని ఎంత మంచిగా ఆహారాదులను సమకూర్చినా కొంత కాలానికి జీవకణం శిధిలమై, జీర్ణమై, ప్రాణశక్తిని ధరించే శక్తిని కోలుపోతున్నది ఈ జీవకణజీర్ణములో శైధిల్యము సంభవించకుండాచేసే మార్గం కనిపెస్తే అనంతంగా జీవులు జీవించగలవా? అప్పుడూ మనకు ఇదీ అని తెలియని ప్రాణశక్తి ఇష్టాయిష్టములమీదనే జీవితం ఆధారపడుతూవుంటుందా? ఈ ప్రశ్నలకు సమాధానం తెలుసుకున్నవాడుగాని, మనం మృత్యువును జయించలేము కాని, కొన్ని వస్తువులు రసాయనికంగా చేరి, డెసాగ్జి పెంటోజ్ న్యూక్లియో ప్రోటీన్ అనే ప్రోటీన్‌విశేషంగా మారంగానే అందులో ప్రాణశక్తి దూకుతున్నదని భావించడానికి చాలా ఆధారములున్నవి అట్టిజీవి, వృద్ధ్యభివృద్ధులు, దాని ఆవరణలమీద చాలా ఆధారపడివున్నదంటానికీ చాలా సాక్ష్యమున్నది లోహం తీగ తగిలించంగానే, అందులో ప్రవేశించడమా, ప్రవేశించకపోవడమా అని విద్యుచ్ఛక్తి ఆలోచించదు తన ప్రసారానికి అనుగుణమయిన వస్తువు స్పర్శ లభించగానే అందులోనించి ప్రవహించడం విద్యుచ్ఛక్తి నైసర్గికగుణం "ప్రాణశక్తి ఒకరకమయిన విద్యుచ్ఛక్తి" అన్నాడు ఒక శాస్త్రజ్ఞుడు శరీరంలో జరిగే ప్రతి కార్యక్రమానికీ ఫలితంగా విద్యుచ్ఛక్తి ఏర్పడుతున్నది అది ఎల్లా ఏర్పడుతున్నదో తెలుసుకోడం చాలా అవసరం అసలు జీవకణంమీదవుండే, పొరలోవున్న రంధ్రములద్వారా కొన్ని ముఖ్య వస్తువులు పోలేవు విద్యుచ్ఛక్తిప్రభావం వల్లగాని కొన్ని కణములు లోపలకు పోలేవు ఆ విద్యుచ్ఛక్తి ఎల్లాపుడుతున్నది?

అసంఖ్యాక జీవకణముల సాముదాయిక ఆరోగ్యమే శరీరారోగ్యము జీవకణములను ఆరోగ్యంగా వుంచే కిటుకు తెలుసుకున్ననాడు, వైద్య శాస్త్రంయొక్క మహదాశయము సిద్ధిస్తుంది అందుకోసమై, అందులో జరిగే సర్వకార్యక్రమమునూ, వివరంగా తెలుసుకోవాలి (సశేషం)

ముందు జాగ్రత్త

వామనమూర్తి గారికి ఆ హోటల్ బాగా నచ్చింది. కాని కొన్ని సదుపాయాలకు వాళ్లు వసూలుచేస్తున్న డబ్బు చాలా ఎక్కువనిపించి, ఆయన హోటల్ మేనేజరుతో మాట్లాడుదామని వెళ్ళారు. ఇంతలో జేబులోఉన్న ఉత్తరాలు పోస్టుచెయ్యాల్సిన సంగతి గుర్తుకొచ్చి "మీ దగ్గర పోస్టు బిళ్ళలు ఉన్నాయా?" అని ఆయన మేనేజర్ ను అడిగారు

"ఉన్నాయండి. ఎన్ని కావాలి?" మేనేజరు ప్రక్క ఉన్న గుమాస్తా అడిగాడు.

"ఎన్నంటావా! మీరు ఎంత వసూలుచేస్తారో తెలిస్తేగాని చెప్పలేను "వామనమూర్తిగారు ముందు జాగ్రత్తపడ్డారు.

కె బి నారాయణ (విజయనగరం)

* * *

అమెరికా సుప్రసిద్ధ కవి లాంగ్ ఫెలో వ్రాసిన " ది సాంగ్ ఆఫ్ హయవాతా " గీతికావ్యం ఆధారంగా శ్రీ పి. గణపతిశాస్త్రి గారు వ్రాసిన బాలసాహితి నవల.

సైనిక రహస్యం

"స్విట్జర్ లాండ్ ను ధ్వంసం చేయడానికి ఎన్ని అణుబాంబులు కావలసి ఉంటాయి?" అని ఒకానొక అమెరికన్ సైనికాధికారిని ఒకరు అడిగారట.

"అది చాలా చిన్నదేశం కదా! మహా అయితే ఐదు బాంబులు కావలసివస్తా ఏమో" సైనికాధికారి చెప్పాడు

"ఫ్రాన్స్ మీద దెబ్బ తియ్యటానికి ఎన్ని కావాలంటారు "

"ఆఁ అదా. అది కాస్త పెద్ద దేశంకదా సుమారు రెండుడజన్ల బాంబులు అవసరం కావచ్చు. కాదంటే 50 అవసరం కావచ్చు, లేదా 100 అవసరం కావచ్చు "

"ఇంతకూ రష్యాను నాశనం చెయ్యడానికి ఎన్ని బాంబులు కావలసి వస్తాయంటారు "

"1162 బాంబులు కావాలి" సైనికాధికారిసమాధానం కోసం వెతుక్కోలేదు.

పి. ముకుందరావు (గుంటూరు)


పాఠకులకు విజ్ఞప్తి

'కాబోయే కథకులకు పనికొచ్చే చిట్కాలు'

పుస్తకం కోసం చాలా మంది వ్రాస్తున్నారు. కాపీలు కొద్దిగా మాత్రం ఉండటం చేత 28-4-'62 తర్వాత మాకు అందేటట్లు వ్రాసినవారికి కాపీలు పంపలేము. పాఠకులు ఈ గడువు తేదీ గమనించ ప్రార్థన.

సంపాదకుడు

Edited, Printed and Published by S Radhakrishna at the Andhra Patrika Press 6 & 7 Thambuchetty Street Madras-1. Chief Editor . S. Sambhu Prasad,



తిరుపతిలో పుష్కరిణీ

Regd No 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.

